P.-D. 19

Issued — 4-3-1955



ANDHRA LEGISLATIVE ASSEMBLY DEBATES

OFFICIAL REPORT

MONDAY, 1st NOVEMBER, 1954

VOLUME X—No. 1

CONTENTS

		PAGES
I	Swearing in of a Member ..	1
II	Announcement re Leader of the House .	1
III.	Questions and Answers .. .	1—34
IV.	Expunging of certain remarks .	34
V.	Condolence Motion re Death of Sri Rafi Ahmed Kidwai	34—38
VI.	Message from the Governor . ..	38
VII.	Adjournment Motion re Alleged Police firing on the workers of Sugar Factory, Etikoppaka . .	38—41
VIII.	Discussion on the Governor's Address.	
	Motion of Thanks .. .	41—126
	Paper laid on the Table of the House . ..	127—128
	Appendix	129—144

PRINTED FOR ANDHRA GOVERNMENT PRESS
BY GORDON PRESS, GUNTUR-2.

1954

PRICE, 6 *annas*

THE ANDHRA LEGISLATIVE ASSEMBLY.

MONDAY, 1st November 1954

The House met in the Assembly Chamber, Kurnool, at eleven of the clock, Mr. Speaker (The Hon. Sri N. Venkatramaiya) in the Chair

I. SWEARING IN OF A MEMBER

Sri Meduri Nageswara Rao was sworn in.

II. ANNOUNCEMENT RE: LEADER OF THE HOUSE

The Hon. Sri T. Prakasam —Mr. Speaker, before I answer this question, I am declaring that the Deputy Chief Minister Sri N. Sanjeeva Reddi shall be the Leader of this House under the Constitution throughout the proceedings that will be carried on by you. I make this declaration to enable you as the Speaker, and also the Leader of the Opposition and his other members, to take note of this and be under no mistake that I am continuing as Leader and that they could put questions to me or expect answers from me. Even with regard to this question, I am expecting Sri N. Sanjeeva Reddi to act for me and give the answers in this or in all connected matters so far as these proceedings are concerned.

III. QUESTIONS AND ANSWERS

STARRED QUESTIONS

APPLICATIONS TO THE PUBLIC SERVICE COMMISSION.

* 1. Q. Sri K. Krishna Rao: Will the Hon. the Chief Minister be pleased to state—

(a) whether it is a fact that applicants for Public Service are required to state in their applications to the Public Service Commission, the names of the students' organization with which they were connected in their student days, and to give a resume of their activities in their student days, and if so, why; and

[1st November 1954

(b) Whether the Government instructed the Public Service Commision to summarily reject applications from persons who in student days were members of any particular students' organization or organizations and if so, the names of such students organizations?

The Hon. Sri N. Sanjeeva Reddi.—

(a) and (b).—By students' organizations is apparently meant those organizations which are of a political character and whose activities are extra-curricular. If so, the answer is in the negative.

Candidates are however asked in the applications for appoinment to the State and Subordinate Services to specify the positions of authority held, if any, in (1) school (2) college (3) Boy Scout and (4) U. T C. (N. C. C.) against which they are expcctcd to say the positions held by them such as captain of a team, Secretary of a mess, Secretary of the literary association etc. This is with a view to estimate their all-round capacity and abilities.

Sri. K. Krishna Rao :—Students' organizations లో political activities ప్రధానంగా ఉండేటటువంటివి ఏవి? కేవలము political activities లేకుండా ఉండేటటువంటివి ఏవి? అని Service Commission వాళ్లుగాని, గవర్నమెంటుగాని specify చేశారా?

The Hon. Sri N. Sanjeeva Reddi:—దీనికి సమాధానము ప్రశ్నకు ఇచ్చిన జవాబులో రెండవ భాగములో ఉన్నది. Schools లో గాని, colleges లోగాని, Boy Scouts లో గాని, U. T. C. వగైరా వాటిలో Secretary గా గాని, Captain గా గాని ఉన్నారా అనియు, వారియొక్క విద్యా విషయమే కాకుండా, curricular activities లో కూడ వారి ప్రజ్ఞా విశేషాలు తెలుసుకోడానికి ఈ విధంగా అడుగబడుచున్నారు.

Sri K. Krishana Rao:—మొట్టమొదట జవాబు చెప్పుతూ "whose activities are extra-curricular" అని చెప్పారు. ఈ

1st November 1954]

extra-curricular గా political గా ఉండేటటువంటి students' organizations ఏమో అవి Public Service Commission వారికి చెప్పారా?

The Hon. Sri N. Sanjeeva Reddi:—"If so, the answer is in the negative" అని చెప్పాను. మీరు వినలేదేమో. మరల చదవమంటే చదువుతాను.

Sri K. Krishna Rao :—Extra-curricular activities లేకుండా, కేవలము మొదటి para కు సంబంధించినటువంటి students' organizations ఏవైనా ఉన్నాయని వారికి తెలుసునా ?

The Hon. Sri N. Sanjeeva Reddi —దీన్ని గురించి జవాబు రెండవ భాగంలో చెప్పాను. Boy scout organizations, U. T. C. organizations, వగైరా చాలా ఉన్నాయి. ఇవి Colleges కు సంబంధించినవి, politics తో సంబంధం లేనివి.

Sri K. Krishna Rao:—U. T. C., N C. C. ఇవన్నీ political organizations అన్న మాట.

The Hon. Sri N. Sanjeeva Reddi:—అన్నమాట అని మీరే చెప్పుతున్నారు.

Sri T. Nagi Reddi:—ఈ విధంగా Students' Organizations గురించి ఒక జాబితా ఇవ్వాలనేటటువంటిది ఎప్పుడు జారీచేశారు ? ఇది మొదటినుంచి Public Service Commission Rules లో ఉన్నదా, లేక కొత్తగా వచ్చిందా ?

The Hon. Sri N. Sanjeeva Reddi:—కొత్తది కాదు; పూర్వమునుంచీ ఉన్నది.

Sri G. Latchanna:—ఈ services కు వెళ్ళినవారినిగురించి, వారి student life లో వారి activities గురించి తెలుసుకోడానికి ఈ ప్రశ్న ఉన్నట్లుగా మంత్రిగారు సెలవిస్తున్నారు. ఇప్పుడు మంత్రులుగా ఉన్నవారు

తమ student life లో ఏ organizations కు సంబంధించినటువంటి వారని తెలుసుకొనే పద్ధతికూడ ఉంటుందా ?

No answer.

ACCIDENTS ON VIJAYAWADA—JAGGAYAPETA ROAD

* 2 Q. Sri V. Rama Rao —Will the Hon. the Deputy Chief Minister be pleased to state—

(a) the number of accidents that took place on Vijayawada—Jaggayapeta road from 1st August to 31stDecember 1953; and

(b) the number of human lives lost in all these accidents ?

The Hon. Sri N. Sanjeeva Reddi—(a) Seven accidents took place on the route Vijayawada to Jaggayapeta during the period 1-8-53 to 31-12-53.

(b) Three lives were lost in these accidents.

ఏడు ప్రమాదాలు జరిగినాయి. అందులో ముగ్గురు చనిపోవడం జరిగింది.

Sri Pillalamarri Venkateswarlu:—ఈ విజయవాడ - జగ్గయ్యపేట రోడ్డుయొక్క పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని కనీసము అక్కడ తారు రోడ్డయినా వేస్తేనేగాని ఈ accidents ఆపడానికి సాధ్యంకాదు. కనుక మంత్రిగారు దీనిని గుర్తించి వెంటనే ఆ రోడ్డు బాగుచేయడానికి చర్య తీసుకొంటారా ?

The Hon. Sri N. Sanjeeva Reddi:—రోడ్డు బాగులేక పోవడానికి, accidents జరగడానికి ఏమి సంబంధం ఉన్నది? Vehicles ఒకదాని కొకటి ఢీ కొనడంవల్ల accidents జరిగాయి. ఒక విషయంలో conductor బయటికి తలపెట్టుకొని ఉండినందువల్ల, మరొక లారీ వచ్చి dash చేసింది. కనుక ఈ accidents ఆ vehicles నడిపే వారియొక్కగాని అందులోవున్న వారియొక్కగాని negligence వల్ల జరిగినవేగాని, రోడ్డు బాగుగాలేనందువల్లగాదు. వారి negligence వల్ల accidents జరిగి ముగ్గురు చనిపోవడం సంభవించింది.

1st November 1954]

Sri Pillalamarri Venkateswarlu.—ఏమి accidents జరిగాయని, అందులో ముగ్గురు చనిపోయారని చెప్పారు. అసలు ఈ accidents ఎక్కువగా జరగడానికి కారణము అక్కడ రోడ్డు చాలా అధ్వాన్నస్థితిలో ఉండటమే. ఆ రోడ్డు బాగులేనిదానివల్ల, tyres burst కావడం జరుగుతున్నది. బ్రిడ్జిలు కూడ చాలా hopeless గా ఉండటముచేత గూడ accidents జరుగుతున్నాయి. రోడ్డునిండ పోతూ ఉండేటప్పుడు ఇవి ఏవిధంగా జరిగేవి చూస్తూనే ఉన్నాము.

The Hon Sri N Sanjeeva Reddi.—రోడ్డు బాగాలేదని అంచేనేనుకూడా అంగీకరిస్తాను. రోడ్డు బాగుచేయవచ్చు. కాని దానికి దీనికి ముడిపెట్టడం సరికాదు.

Sri K Rajagopala Rao—ఆర్యా, Heavy traffic వల్ల ఆ రోడ్డులో చాలా accidents జరుగుతున్నాయి. ఈ లెక్కప్రకారమే నెలకు average ని $1\frac{1}{2}$ accidents వరకు జరుగుతున్నట్లు తెలుస్తున్నది. కనుక ఆ రోడ్డును వెడల్పుచేసి accidents ను ఆపడానికి ప్రయత్నం చేస్తారా ?

The Hon. Sri N. Sanjeeva Reddi.—Traffic చాలా ఎక్కువగాఉన్న మాట నిజమే. దాన్ని ఏ రకంగా control చేయాలనే విషయము ప్రభుత్వము ఆలోచిస్తున్నది. రోడ్డునుకూడ వీలైనంత త్వరలో బాగుచేయడానికి కృషిచేస్తుంది.

Sri P. V. R. Gajapathi Raju:—Could the accidents have been possible because Prohibition laws have not been effectively enforced ?

The Hon. Sri N. Sanjeeva Reddi:—దానికి, దీనికి సంబంధం లేదేమో అనుకొంటాను. అంతకంటె ఎక్కువ చెప్పితే బాగుండదు.

Sri S. Vemiah:—ఈ accidents లో చనిపోయినవారి పేరులు ఏమిటండీ ? వారికి ఏదైనా compensation యిచ్చారా ?

The Hon. Sri N. Sanjeeva Reddi — పెర్లు నాకు తెలియవు. కాని చనిపోయినవారివిషయం కేసులుపెట్టడం, కొన్ని accidents క్రింద treat చేయడం, కొన్ని drivers మీద కేసులుపెట్టడం, accident కాదని prove అయినతోట compensation యివ్వడం జరిగింది.

* 3. Q. Sri Vavilala Gopalakrishnaiah.—ఆ కమిటీ పనిని ప్రారంభించి చేస్తున్నందువల్ల ప్రశ్న వేయడం లేదు.

Mr. Speaker:—This question is not put.

DISTRICT WELFARE OFFICERS.

* 4 Q. Sri T Lakshminarayana Reddi.—Will the Hon. the Minister for Planning and Public Health be pleased to state why the District Welfare Officers' posts were abolished and again retained ?

The Hon. Sri D. Sanjivayya—The posts of District Welfare Officers sanctioned in 1949 and continued upto 31st March 1949 were ordered to be abolished consequent on the creation of the posts of District Planning Officers in the grade of Deputy Collectors who were placed in charge of all Planning, Development and Welfare work in the Districts including Harijan Welfare. As there was a general feeling that the District Planning Officers might not be able to devote sufficient attention to Harijan Welfare work the Government revived the posts in the grade of Tahsildars to work directly under the Collector so that they could devote their undivided attention to Harijan Welfare and allied work.

Sri S. Vemaiah :—ఈ District Welfare Officers, Planning Officers క్రింద గుమాస్తాల మాదిరి, అంటే independent గా లేనందువల్ల Harijan Welfare work స్తంభించిపోతోందని ప్రభుత్వానికి తెలుసునా ?

The Hon. Sri D. Sanjivayya—అది సరైన అభిప్రాయం కాదనుకొంటాను. అంతేకాకుండా ఈ District Welfare Officers ఎప్పుడూ direct గా Collectors క్రింద work చేస్తున్నారు.

1st November 1954]

Sri P Pundarikakshacharyulu —కొన్ని జిల్లాలలో District Planning Boards లో District Planning Officers 1954 వరకు కూడా appoint కాలేదు. ఎందుచేత 1949వ సంవత్సరంనుంచి 1954 సంవత్సరంవరకు అక్కడ ఈ Welfare Officers చేసే పనిని ఎవరు చేశారండీ?

The Hon. Sri D. Sanjivayya —Welfare Officer లే continue అయినారు.

REDUCTION OF SALES TAX ON FERTILIZERS

* 5. Q. Sri Pillalamarri Venkateswarlu (on behalf of Sri V. Rama Rao) –Will the Hon the Minister for Education and Industries be pleased to state—

(a) whether the Government have any proposal to reduce the Sales Tax on Fertilizers, and

(b) if so, to what extent?

The Hon. Sri S. B. P Pattabhirama Rao·—

(a) No, Sir

(b) Does not arise

Sri G. Latchanna —ప్రభుత్వంలో proposal లేకపోతే ఎవరైనా వచ్చి represent చేశారండీ ఈ సమస్యమీద?

The Hon. Sri S B. P Pattabhirama Rao·—ఇది వేరే ప్రశ్నగా ఉంది. విచారించి మనని చేస్తాను.

STARTING OF MODEL AGRICULTURAL FARMS IN EACH TALUK

* 6 Q Sri Pillalamarri Venkateswarlu (on behalf of Sri V. Rama Rao) —Will the Hon. the Minister for Local Administration and Agriculture be pleased to state—

Whether there is a proposal to start model Agricultural Farms in each Taluk?

The Hon. Sri P Thimma Reddi :— The answer is in the negative.

ప్రతి తాలూకాలో కూడా ఒక Agricultural Farm పెట్టవలెననే ఆలోచన లేదండి.

Sri Pillalamarri Venkateswarlu —ఎందువల్ల లేదండి.

The Hon Sri P. Thimma Reddi —ఎందువల్ల లేదంటే ఇప్పటికి మనకు 15 stations ఉన్నాయి. ఇంకా పెట్టవలెననే యోచన ఉంది. అనంతపురంలో Oil Seeds Research Station పెట్టాము. ఇంకా చిత్తూరులోను, ఛోక్‌లోను, శ్రీకాకుళం జిల్లాలోను Agricultural Farms ను పెట్టాలనుకుంటున్నాము. అన్ని జిల్లాల్లోను ఎక్కడెక్కడ ఎప్పుడెప్పుడు పెడతామో, ఈ వచ్చే సంవత్సరానికి డబ్బు ఖర్చుపెట్టే సమయంలో చెప్పబడుతుంది.

Sri T. Nagi Reddi —ఎన్ని జిల్లాలలో ఈ Agricultural Farms ఉన్నాయి? ఏ యే జిల్లాలలో ఈ Agricultural Farms వున్నాయి?

The Hon. Sri P. Thimma Reddi — విశాఖపట్టణం జిల్లాలో, Aruku Valley లోను, అనకాపల్లిలోను Agricultural Research Stations ఉన్నాయి. ఇంకా Sugarcane Research Station, Samalkota, Government Paddy Farm, Maruteru, Deep Water Rice Station, Pulla, College Farm, Baptla, Agricultural Research Station, Guntur, Fruit Research Station, Nandyal, Government Agricultural Demonstration Farm, Kalahasthi, Millet Farm, Ongole, Government Millet Farm, Vizianagram, Model Orchard-cum-Nursery, Peddapuram, Orchard and Nursery, Giddaluru ఉన్నాయి.

Sri K. Govinda Rao:—ఇపుడు ప్రజలకు బాగా వినియోగపడుతున్న అనకాపల్లి వ్యవసాయ క్షేత్రంలాంటి వాటిని ఇంకా అభివృద్ధి చేయటానికి ప్రభుత్వం ఏమైనా ప్రయత్నం చేస్తుందా?

The Hon. Sri P. Thimma Reddi:—ఇపుడు నాగిరెడ్డిగారు వేసిన ప్రశ్నలో అన్ని జిల్లాలలోను ఈ farms ను అభివృద్ధిచేయటానికి ఏమైనా ప్రభుత్వం ప్రయత్నిస్తోందా? అని అంటే, కృష్ణా, శ్రీకాకుళం జిల్లాలలో ఈ farms ను పెట్టాలని అనుకుంటున్నాము, ప్రతి జిల్లాలో కూడా పెట్టడానికి ప్రయత్నం చేస్తాము, అని సమాధానమిచ్చాను.

1st November 1954]

Sri Pillalamarri Venkateswarlu—కృష్ణా జిల్లాలోను శ్రీకాకుళం జిల్లాలోను లేవన్నారు. ఈ రెండు జిల్లాలలోనూ వెంటనే పెట్టటానికి పూనుకుంటారా? లేకపోతే ఇంకా ఏమైనా ఎక్కువకాలం అవసరం ఉంటుందా?

The Hon. Sri P. Thimma Reddi—ఎక్కడ పెట్టాలనేది సభ్యులందరికీ తెలుసును. పెట్టాలని ఉంది, పెడదామనే.

Sri T. Nagi Reddi—అనంతపురంలో Agricultural Farm ఒకటి ఉందని అన్నారు. అది ఎక్కడ ఉన్నది?

The Hon. Sri P Thimma Reddi—Oil Seeds Research Station ఉంది. ఈ మధ్య జిల్లాలో లేరనుకొంటాను.

Sri T. Nagi Reddi:—Oil Seeds Research Station కి, Agricultural Research Station కి భేదం వుందని మంత్రిగారికి తెలుసా?

The Hon. Sri P. Thimma Reddi:—అనంతపురంలో Agricultural Research Farm కి, Oil Seeds Research కి కూడా అక్కడ 30 ఎకరములు తీసుకొని వివిధ రకముల వేరుశనగ, మన రాష్ట్రంలోనివి, ఇతర రాష్ట్రములలోనివి అన్నీ కూడా పైరు చేస్తున్నాము. ఆముదము, నువ్వులు, అలాంటివి అన్నీకూడా పైరు చేస్తున్నాము. మీకు వీలైతే అక్కడకివచ్చి చూచి, మీకు తోచిన సలహాలనిస్తే బాగుంటుంది.

Sri T. Nagi Reddi—ఆ 30 ఎకరాలలో నువ్వులను, ఇంకా ఎన్నింటినో పెట్టాలంటే, ఆ 30 ఎకరాలు చాలతాయా?

The Hon. Sri P. Thimma Reddi:—ఇది research station. వ్యాపారంకోసం, బ్రతుకుకోసం కాదు. ఆ 30 ఎకరములలో అవే కాక ఇంకా ఏమైనా పెట్టవచ్చు.

Sri C. Subbarayudu:—బళ్లారి మైసూరులో చేర్చబడినందువల్ల హగరి, సిరిగుప్పలలో ఉన్న farms Mysore కి పోయాయికదా; మరి

రాయలసీమ black cotton area లో cotton and oil seeds research farme ను పెట్టడానికి ఆలోచనలు ఉన్నాయా? త్వరలో పెట్టేదానికి ప్రయత్నిస్తారా?

The Hon. Sri P. Thimma Reddi.—నంద్యాలలో cotton and oil seeds research station ఉంది. అక్కడ పై రుచేస్తున్నాము. దానిని ఇంకా అభివృద్ధిచేసి, హెచ్చుస్థాయిలో పెట్టమంటే పెడతాము.

Sri P. Venkatasubbayya.— ప్రతి తాలూకాలోనూ agricultural farm పెట్టేటటువంటి ఆలోచన లేనపుడు కమలాపురం తాలూకా పెద్దలేబాక గ్రామంవద్ద 100 ఎకరముల భూమికొరకు పేద రైతులు apply చేస్తే ఆ భూమి అచట agricultural farm పెడితే కావాలి, అందుచేత ఆ భూమిని యివ్వడానికి వీలులేదన్నారు. దానిని ఇపుడు సవరించి అక్కడి రైతులకు మళ్ళీ యిస్తారాండి?

The Hon. Sri P. Thimma Reddi:— ఇప్పుడు పెట్టుట లేదన్నాను కాని ఎప్పటికీ లేదా! ఎపుడో అపుడు పెట్టాలి. అందుకు చర్యలు తీసుకుంటాను.

Sri G. Latchanna:—కృష్ణా, శ్రీకాకుళం జిల్లాల్లో agricultural farms పెట్టాలని ఇప్పుడు ప్రభుత్వం ఆలోచిస్తున్నదన్నారు. శ్రీకాకుళం జిల్లాలో ఎక్కడ ఈ farm పెట్టబోతున్నారో సెలవిస్తారా?

The Hon. Sri P. Thimma Reddi:—శ్రీకాకుళంజిల్లాలో ఉద్దానం area ఉంది. అక్కడ కొబ్బరిపంట బాగాఉంది. తరువాత జీడిపప్పు బాగా పండుతుంది. అక్కడ ఏరక్ నట్ కూడా పైరుచేయాలని యోచన. దీనికి కేంద్రప్రభుత్వంయొక్క సహాయం ఎక్కువగా వస్తుంది. కేంద్ర ప్రభుత్వంతో సంప్రతింపులు చేస్తున్నాము.

COLLECTION OF TAKKAVI AND SUBSISTENCE LOAN INSTALMENTS IN CUDAPAH DISTRICT.

*** 7. Q. Sri P. Narasimha Reddi (on behalf of Sri N. Sivarami Reddi):—Will the Hon. the Minister for Land Revenue be pleased to state the action taken on the memo-**

1st November 1954]

randum presented to him on 2nd January 1954 by Sri N. Sivaramı Reddı, M. L. A., and Srı P. Narasimha Reddi, M. L A , regardıng the postponment of the collection of takkavı and subsistence loan ınstalments ın Cuddapah Dıstrıct?

The Hon. Srı K. Kotı Reddı.—When considering the questıon of the need or otherwıse of relıef to the ryots ın the matter of collectıon of land revenue and ınstalments, the memorandum also was taken ınto account By an order dated 23—1—1954 loan ınstalments due ın Faslı 1363 in Rayachotı Taluk had been suspended. Subsequently, by an order dated 6—8—1954 the Government have dırected that the recovery of all uncollected current and arrear takkavı loan ınstalments due ın Faslı 1363 are postponed tıll 1—1—55 ın the entire area of Cuddapah Dıstrıct.

Srı T. Nagi Reddi:—ఈ ప్రశ్నలో అసలు ఏదో పొరపాటు ఉన్నట్లు ఉంది. 1954 లో ఇచ్చినటువంటి మహాజరుకు 1.1.55 వరకూ collect చేయడం లేదంటే తక్కావీ లోన్స్ అనా? దాని అర్థం ఏమిటి?

The Hon. Srı K. Kotı Reddı:—1363 వ ఫసలీలో వసూలు కావలసిన మొత్తం 1.1.1955 వరకు postpone చేశాం.

MANAGEMENT OF CUDDAPAH-BALUPALLE ROAD.

* 8. Q. Srı P. Narasimha Reddi:—Will the Hon. the Deputy Chief Minister be pleased to state-

(a) Whether the Dıstrıct Board, Cuddapah, requested the Government to take over the management of Cuddapah-Balupalle Road to its Highways Department; and

(b) if so, the action taken thereon?

The Hon. Srı N. Sanjeeva Reddi:—

(a) The answer is in the affirmative.

(b) The request is under the consideration of the Government.

అయినా ఇంకా కొంతఉన్న information ఇస్తే supplementaries అడగకుండా ఉంటారనే ఉద్దేశ్యంతో చెపుతున్నాను. ఇది 29 మైళ్ళ పొడుగు రోడ్డు. దీన్ని గవర్నమెంట్ స్వాధీనం చేసుకుంటే 12 లక్షల రూపాయలు అదనంగా ఖర్చు అవుతుంది. కాబట్టి బాగుచేయడానికి వీలు లేదని మొదట్లో అనుకున్నప్పటికీ, పునరాలోచించమని వారి దగ్గరనుంచి మరో అర్జీ రావడంవల్ల అంతా చేసినా చేయలేకపోయినా కొంతవరకు అయినా బాగుచేద్దాం అనుకొన్నాం. దానికికూడా దాదాపు రెండు లక్షల రూపాయలు అవుతుంది. 12 లక్షల రూపాయలూ ఒక్కసారిగా ఖర్చు పెట్టడానికి సాధ్యంకాదని చెపుతున్నాను.

Sri P. Narasimha Reddi:— ఈ రోడ్డు కర్నూలునుంచి మద్రాసుకు పోయేదానికీ, కర్నూలునుంచి తిరుపతికి పోయేదానికి ముఖ్యమైనరోడ్డు. ప్రతి సంవత్సరము వర్షాకాలములో పోయేదానికి వీలు కాకుండా ఉంది. కాబట్టి దీన్ని సత్వరమే బాగుచేయడానికి ఆలోచిస్తారా అని అడుగుతున్నాను.

The Hon. Sri N. Sanjeeva Reddi:—ఈ ప్రశ్న రావలసిన అవసరంలేదనే ఉద్దేశ్యంతో చెప్పాను. ఒకతూరి రిజెక్టుచేసినా, దాన్ని మళ్ళీ ఆలోచిస్తున్నాం అంటే దానియొక్క ప్రాముఖ్యత తెలుసుకోవచ్చు. కాని ఒకేతూరి 29 మైళ్లు తీసుకోలేము. ఒక్క రోడ్డుకు 12 లక్షలు ఖర్చుపెట్టాలంటే రాష్ట్రంలో ఇంతే ముఖ్యమైనరోడ్లు ఇంకా ఎన్ని ఉన్నాయో మీరు తెలుసుకుంటే బాగుంటుంది. ఈ సంవత్సరానికి రెండులక్షల రూపాయలతో పనిచేసుకుందాం అనుకున్నాం. మన financial position బాగుంటే తప్పకుండా ఇంకా ఎక్కువ తీసుకోవాలనే మా ఆశ.

Sri B. Krishnamurthy Rao:—అధ్యక్షా! రాష్ట్రం మొత్తం మీద జిల్లాబోర్డుల అధీనంలోఉన్న రోడ్లన్నీకూడా హీన పరిస్థితిలో ఉన్నాయి. కనీసం రేపు రాబోయే బడ్జెట్ సమావేశంలో జిల్లాకు ఒక్కొక్క రోడ్డుప్రకారం, కడపజిల్లాలోనేకాక రాష్ట్రంలో జిల్లా బోర్డుల ఆధిపత్యంలోవున్న రోడ్లన్నీ ప్రభుత్వం స్వాధీనం చేసుకోడానికి ప్రయత్నిస్తుందా?

1st November 1954]

The Hon. Sri N. Sanjeeva Reddi.—ఆ రోడ్డుయొక్క ప్రాముఖ్యతనుబట్టి దానియొక్క అవసరాన్నిబట్టి, దానియొక్క condition ను బట్టి తప్పకుండా ఆలోచిస్తాం.

Raja Sri Sagi Suryanarayana Raju:— అధ్యక్షా ! సంజీవరెడ్డి గారు పడేపడే పెటీషన్లుపెడితే ఆలోచిస్తాం అని చెప్పారు. ఏమో ఒకసారి చెప్పితే ఆలోచిస్తారని అనుకున్నాం. అందుచేత ఇంకా 10 పెటిషన్లు పంపించమంటే పంపిస్తాం. మా రోడ్డు నాలుగుమైళ్లే కాబట్టి ఒక లక్ష రూపాయలు కాదు, 50 వేల రూపాయలు సరిపోతుంది. కాబట్టి దానికి ఏమి సెలవిస్తారు అని అడుగుతున్నాను.

The Hon. Sri N. Sanjeeva Reddi:—ఏరోడ్డు అది?

Raja Sri Sagi Suryanarayana Raju:— ట్రంకురోడ్డు మొదలుకుని పోలవరంవరకు 4 మైళ్లు ఉంది. మోటారుకారులేకావు బళ్లుకూడా తిరగబడిపోతున్నాయి.

The Hon. Sri N. Sanjeeva Reddi:— నేను ఈ విషయాన్ని ఇంజనీర్లకు పంపించి దానికి తగిన శ్రద్ధతీసుకోమని చెప్తాను.

Sri K. Adikesavulu Naidu.—కడప - బాలుపల్లి రోడ్డు రేణిగుంటవరకు repair చేస్తే ఆ రోడ్డు ప్రాముఖ్యమైనదిగా ఉంటుంది. కాబట్టి ఇది బాలుపల్లివరకేనా లేక రేణిగుంట వరకు repair చేయిస్తారా?

The Hon. Sri N. Sanjeeva Reddi:—ఈ మధ్య వీరుకూడా నాగిరెడ్డిగారితో ఒక ప్రశ్న ఇక్కడ across the table వేశారు. కోడూరు నుంచి బాలుపల్లి వరకు ఈ రోడ్డు hills లో పోతుంది. కడప నుంచి కోడూరు వరకు ఈ రోడ్డు బాగానేఉంది. కోడూరునుంచి బాలుపల్లికి పోయ్యేది చాలా అద్వాన్నంగా ఉంది. ఇది కొండల్లోనుంచి forest లో నుంచి పోతుంది. కాబట్టి దీనికి 2 లక్షలు అవుతుంది. వారు అడిగేది బాలుపల్లికేకాదు. తిరుపతివరకు అయితేనే ఈ రోడ్డుయొక్క ఉపయోగం, బాలుపల్లివరకు అయితే నిరుపయోగం అని వారి అభిప్రాయం.

Sri Vavilala Gopalakrishnaiah:—గుంటూరు జిల్లాబోర్డు రోడ్లమీద మోటార్లు నడిస్తే ప్రాణప్రమాదం ఉంటుందనీ కాబట్టి licence లు cancel చేసి, repair చేసేవరకు ఆపుచేయవలసిందని ఇంజనీరు వ్రాశారు. అచ్చంపేట, నరసారావుపేట రోడ్డుమీద అమృతలూరు దగ్గరనుంచి బస్‌లో పోయిన ప్రాణప్రమాదం వస్తుంది, అందువల్ల licence లు ఆపాలని గవర్నమెంటుకి వ్రాశారు. అందువల్ల ఈ ప్రమాదంలోవున్న రోడ్లను వెంటనే గవర్నమెంటు undertake చేసి బాగుచేస్తారా? అని అడుగుతున్నాను.

The Hon. Sri N. Sanjeeva Reddi:— జిల్లా, జిల్లాలో ఉన్న రోడ్లన్నీ తీసుకోవాలంటే కష్టం. చాలా రోడ్లు అధ్వాన్నస్థితిలో ఉన్నాయని నాకూ తెలుసు. అన్నిటిగురించి సమాధానం చెప్పడం సాధ్యంకాదు.

Sri K. Veeranna Padal:—అధ్యక్షా! విశాఖపట్నం ఏజెన్సీలో పూర్వం P. W. D. వారు రోడ్లు formation చేస్తే చాలా బాగుండేవి. ఇప్పుడు Highways వారికి handover చేసిన తరువాత రోడ్లు బాగా పాడైనాయి. వీనిని P. W. D. కి ఇస్తారా? లేక గవర్నమెంట్ రోడ్లు సరైన స్థితిలో ఉండేటట్లు చేస్తారా?

Sri K. Rajagopala Rao:—Point of order Sir, ఇప్పుడు కడప, బాలుపల్లి రోడ్డుదగ్గర బయలుదేరి రాష్ట్రంలోఉన్న రోడ్లన్నీ తిరుగుతున్నాం. సంజీవరెడ్డిగారు అన్నీ consider చేస్తాం అంటారు. అందు చేత తమరు కొంచెం restrict చేయాలని కోరుతున్నాను.

BORSTAL SCHOOLS IN THE STATE.

*** 9 Q. Sri K. Krishna Rao:— Will the Hon. the Minister for Finance and Law be pleased to state-**

(a) how many Borstal Schools there are in the Andhra State and if there are no such, the arrangements made in the case of adolescent offenders who are to serve sentence under section 7 of the Borstal Schools Act; and

(b) the arrangements that the Government are making to open more Borstal Schools, in the State subsequent to 1st October 1953?

1st November 1954]

The Hon Sri T. Viswanatham:—

(a) There are no Borstal Schools in the Andhra State. Adolescent offenders sentenced to detention in Borstal school by Courts in the Andhra State are to be detained in the Borstal School, Bellary which is made available to this Government, for a period of five years from 1-10-1953 (Central Act XXX of 1953), read with part XX of the Eighth Schedule to that Act.

(b) The question of opening a Borstal School in this State is under consideration.

ఆంధ్ర రాజ్యంలో Borstal Schools ఎక్కడ లేవు. Borstal School లో ఉంచుటకుగాను శిక్షింపబడినవారిని బళ్ళారిలోని Borstal School లోనికి పంపడం జరుగుతున్నది. ఈ ఏర్పాటు Andhra Act క్రింద చేసిన ఏర్పాటు. ఒక Borstal School మన రాజ్యంలోకూడా ఏర్పాటు చేద్దాం అని ఆలోచనలో ఉంది.

Sri K. Krishna Rao:—ఇప్పుడు Borstal School Act క్రింద short imprisonment రెండు మూడు మాసాలు undergo అవుతున్న వారిని అక్కడక్కడ sub-jails లో adults తో కలిపిఉంచడం జరుగుతున్నది. వాళ్లను segregate చేయడానికి ఎమైనా ప్రయత్నం చేస్తారా?

The Hon. Sri T Viswanatham:—మొదటే ఒక aspersion. ఆ aspersion ఒప్పుకొని జవాబు చెప్పమంటారు. అది ఒప్పుకోడం కష్టం. అటువంటివి ఏమైనా ఉంటే ప్రత్యేకంగా వాళ్లను ఉంచడానికి ఏర్పాట్లు వెంటనే జరుగుతాయి.

Sri K. Subba Reddi:—ఆంధ్రలో ఎక్కడ borstal school ఏర్పాటు చేయడంకోసం మీరు ఆలోచిస్తున్నారు.

The Hon. Sri T. Viswanatham:—ఎక్కడ తావు, స్థలం, భవనం, సౌఖర్యాలు వీలుగాఉంటే అక్కడ.

Sri K. Krishna Rao:—అధ్యక్షా! నెల్లూరు sub-jail లో కొంతమంది borstal school కు అర్హత ఉండినవాళ్లను అక్కడ

అడల్ట్స్‌తోబాటు ఉంచారు. నేను చూచాను, ప్రభుత్వానికి తెలిపాను. కాబట్టి వాళ్లను segregate చేయడానికి ప్రయత్నం చేస్తారా అని అడుగుతున్నాను.

The Hon Sri T. Viswanatham —తక్కువకాలం అయితే బహుశా దూరం పంపించి ఉండరు మీరు వారిని చూచినారేమో నాకు తెలియదు. బళ్ళారి పంపవలసిఉంటే ఈపాటికి వాళ్లను పంపే ఉంటారు.

Sri G. Latchanna:—బళ్ళారి Borstal school లో ఉన్నటు వంటి ఈ minor boys కు ration ఏవిధంగా supply అవుతున్నదో శలవిస్తారా ?

The Hon. Sri T. Viswanatham:—Rations సవ్యంగానే supply అవుతున్నాయి.

Sri G. Latchanna:—ఎన్ని ఔన్సుల బియ్యం supply అవుతున్నదో చెప్తారా ?

The Hon. Sri T Viswanatham:—ప్రత్యేక ప్రశ్నవేస్తే సమాధానం చెప్తాను.

ACQUISITION OF HOUSE-SITES FOR HARIJANS OF KANUMOLU OF GANNAVARAM TALUK

* 10. Q. Sri G. Rama Rao —Will the Hon. the Minister for Planning and Public Health be pleased to state-

(a) The stage at which the question of acquisition of house-sites for Harijans of Kanumolu of Gannavaram taluk stands at present;

(b) When the application for house-sites was filed in office, and when draft notification was published in the Gazette and the amount collected from the Harijans towards the cost of acquisition;

(c) Whether the acquisition was withdrawn and if so, when and for what reasons: and

1st November 1954]

(d) Whether this case was closed for ever or kept pending in the office ?

The Hon. Sri D. Sanjivayya :—

(a) The question has been dropped.

(b) The application was filed on 17-2-1950, and the draft Notification was published on 18-7-1950. An amount of Rs. 1060/—towards the cost of acquisition was collected in 4 instalments on 28-6-1948, 22-9-1948, 30-12-1948 and 6-1-1949

(c) The acquisition was withdrawn on 10-6-1953 for the following reasons :—

(1) In 1952 the Government laid down a policy to the effect that wet lands should not be acquired for house building purposes when suitable alternative dry lands are available for the purpose ;

and (2) the Harijans of Kanumolu refused to accept the alternative dry lands which were available.

(d) The case was closed.

(a) ఈ సమస్య విషయంలో చర్య ఆపుదల చేయబడింది. (b) 17_2_1950 వ తేదీన దీని విషయంలో అర్జీ దాఖలు చేయ బడింది. ప్రకటన చిత్తుప్రతి 18_7_1950 వ తేదీన ప్రచురింపబడింది. రు. 1,060 లు యీ భూమిని స్వాధీనం చేసుకొనుటకు నిమిత్తం అయ్యే ఖర్చుకుగాను, నాలుగువంతులు వారిగా, 28_6_1948, 22_9_1948, 30_12_1948, 6_1_1949 న వసూలు చేయబడింది. (c) ఆపుదల చేయ డానికి కారణాలు:—

1952 వ సంవత్సరంలో ప్రభుత్వ విధానం ప్రకారం మెరకపొలాలు వుండినట్లైతే ఆ సమీపంలోని తరి పొలాలు యిండ్లస్థలాల నిమిత్తం స్వాధీనం చేసుకోకూడదు. ఆ కారణంచేత దగ్గరవున్న మెరక పొలాలను తీసుకోమని హరిజనులను అడుగగా వారు నిరాకరించిన కారణంచేత అపు దల చేయబడింది.

Sri Kolla Venkaiah :—ప్రభుత్వ వ్యుత్తర్వు ప్రకారము మెరక పొలాలు వున్నటువంటి చోట, తరి పొలాలు తీసుకోకూడదని చెప్పారు. మెరకపొలాలు లేనటువంటి చోటకూడా, తరి పొలాలుకూడా యివ్వకుండా వుండే సంఘటనలు ప్రభుత్వ దృష్టికి వచ్చాయా ? వాటిపైన యేమైనా చర్య తీసుకున్నారా ?

The Hon. Sri D. Sanjivayya·—లేదుకాని, వచ్చివుంటే తప్పకుండా చర్య తీసుకుంటాము. ఇప్పుడు యేమైనా అలాంటివి మా దృష్టికి తెస్తే, చర్య తీసుకుంటాము.

Sri T. Nagi Reddi.—ఈ ప్రశ్నలో 1948 మొదలు 1952 వరకు వరుసపెట్టి, మంత్రిగారు చెప్పారు. 1950 లో sanction చేసిన యీ house-sites, notification ద్వారా 1952 వరకు ప్రభుత్వము యెందుకు హరిజనులకు స్వాధీనముచేయలేదు. 1952 లో నూతన ప్రభుత్వము, నూతన ప్రభుత్వ విధానము యేర్పాటుచేస్తే, యిప్పుడు ఆంధ్రరాష్ట్రము యేర్పడిన తరువాత వచ్చిన నూతన ప్రభుత్వం, నూతన ప్రభుత్వ విధానమును యేర్పరచి తిరిగి యిప్పించడానికి ప్రయత్నం చేస్తుందా ? అని అడుగుతున్నాను.

The Hon. Sri D. Sanjivayya:—ఇది ఆంధ్రరాష్ట్రం యేర్పడక పూర్వము అంటే 10.6.1953 ఆపుదల చేయబడింది. తరువాత, స్థానికంగావున్న హరిజనులు అర్జీ పెట్టుకున్నట్లు లేదు. అర్జీ పెట్టుకున్నట్లైతే తప్పకుండా ఆలోచిస్తాము.

Sri T. Nagi Reddi:—ఇది నేను అడిగిన ప్రశ్నకు సమాధానంగా రాలేదండి. 1948 లో డబ్బు యిచ్చారు. 1950 లో sanction చేశారు. 1952 లో withdraw చేశారు. అంటే దానికి నాలుగు సంవత్సరాలు పట్టింది. 1952 వ సంవత్సరంలో withdrawal తరువాత, 1954 వరకు ప్రభుత్వం దీని విషయంగురించి ఆలోచించలేదు. డబ్బు యివ్వలేదు. బహుశః డబ్బుకూడ వెనుకబడి యిచ్చినట్లుగా నేను అనుకొను. ఆపుదల చేయబడింది కాబట్టి డబ్బు దగ్గరపెట్టుకొని, భూమి యివ్వకుండా ప్రభుత్వ

1st November 1954]

విధానం యిట్లా కొనసాగుతోంది. ఒక సంవత్సరం తరువాతనైనా ఇప్పుడు దీనిని మార్చడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందా ?

The Hon. Sri D Sanjivayya:—1953 అక్టోబరు 1 వ తేదీ తరువాత, మేము యేమీ అభ్యంతరం పెట్టటంలేదు. అక్టోబరు ఒకటవ తారీఖునుంచి నేటివరకూ అటువంటి complaint యేమీ రాలేదు.

Sri Saka Venkata Rao:—అర్జీలో పేర్కొనబడినటువంటి ఆ పల్లపుభూమిగల ఆసామి యెవరో చెపుతారా ?

The Hon. Sri D. Sanjivayya:— ఆసాములపేర్లు యిక్కడ లేవు. కావాలంటే తెప్పించి చెపుతాను.

Mr. Speaker:— Sri S. Venkata Rao is not in his proper place. శ్రీ లక్ష్మీనారాయణ రెడ్డిగారు అక్కడకుపోయి, శ్రీ వెంకట్రావుగారు యిక్కడకు వచ్చి కూర్చోండి.

Sri T. Nagi Reddi.—లక్ష్మీనారాయణ రెడ్డిగారి కాలుకొంచెము fracture అయింది కాబట్టి కొసను కూర్చున్నారు.

Sri K. Ranga Rao:—అయ్యా, ఇప్పటికి మన ప్రభుత్వం వచ్చి ఒక సంవత్సరం అయిందికదా. ఈ సంవత్సరం లోపుగా ప్రభుత్వం ఇండ్లస్థలాలు కేటాయించు పద్ధతినైనా revise చేసి హరిజనులకు యివ్వవలసిన బాధ్యత వున్నది. మంత్రిగారికి పూర్తిగా వారి కష్టాలు తెలుసు కాబట్టి యిప్పుడైనా ఆలోచించి తక్షణం ఇండ్లస్థలాలు sanction చేస్తారా ?

The Hon. Sri D. Sanjivayya:—ఇప్పుడు ప్రభుత్వం ముందు అర్జీలు చాలా వున్నాయి. ఇప్పుడు యీ అర్జీ మా దగ్గర లేదు. 10.6.53 తేదీననే యిది ఆపుచేయబడింది. తరువాత మళ్లీ అర్జీ పెట్టలేదు.

Sri G. Rama Rao:—అసలు యీ కానుమోలులో యెక్కడా మెరకభూములు లేనేలేవు. అసలు office యెందుకు వ్రాశారో మాకు తెలియదు. అలా కాకపోయినప్పటికీ కూడా ఈ విధంగా జరిగింది.

అయినప్పటికీ, డబ్బు యివ్వకుండా, వారు యీ విషయంలో చెప్పకోకుండా ఆపుచేశారు. ఇందులో ఏదో కుట్ర వుందని యీ పరిస్థితి తెలుసుకొని, ఈ విషయంలో చెప్పకోకుండా యిచ్చేదిలేదని, కాంగ్రెసువారు వారిని ఆపుచేశారు. తరువాత యిందులోని కుట్ర బయటపడింది. ఈ విషయాలు ఆలోచించకుండా పై పై వచ్చిన రిపోర్టులు మాత్రం బయట పెడుతున్నారే. మొట్టమొదట ఆ స్థలాలు హరిజనులు కావాలన్నారు. ఆ స్థలాలను మళ్ళీ యివ్వడానికి తిరిగి proposals పంపిస్తారా ?

The Hon. Sri D. Sanjivayya —ఇక్కడ యేదో కుట్ర వున్నదని తెలియదు. ఇప్పుడు వారు యేదో కుట్ర వున్నదని చెబుతే, యిప్పుడు నాకు తెలిసింది. అటువంటి కుట్ర యేదైనా వున్నట్లైతే ఆ కుట్ర ఏమిటో విచారించే వాడిని. ఇప్పుడు మళ్ళీ వారు యిండ్లస్థలాలు కావాలని అర్జీ పెట్టుకుంటే దాని విషయంలో విచారిస్తాను.

Mr. Speaker:—Sufficient supplementaries have been answered.

GOVERNMENT TECHNICAL (WEAVING) EXAMINATION CENTRES FOR STUDENTS.

* 11. Q Sri P. Narasimha Reddi —Will the Hon. the Minister for Education and Industries be pleased to state—

(a) whether there is any Government Technical Examination centre (craft) for Weaving students in Rayalaseema area;

(b) whether it is a fact that students from Pullampet, Madhavaram, etc., villages in Rayalaseema constitute a majority of the students that took the said examination at Guntur centre, from the last three years; and

(c) whether the Government propose to establish an examination centre at Pullampet?

The Hon. Sri S. B. P. Pattabhirama Rao:—

(a) The answer is in the negative.

(b) Information is not available regarding the number of candidates who appeared from the Rayalaseema area

1st November 1954]

during 1952 and 1953 Out of 166 Andhra candidates that appeared for April, 1954, Examination in Handloom Weaving, only 17 were from the entire Rayalaseema area.

(c) Pullampet will be made a centre for Government Technical Examination in Handloom Weaving for Lower Grade.

Sri P. Narasimha Reddi —ప్రశ్న వేసి చాలాకాలం అయింది కదా, information లేదని చెపుతున్నారు. కాని information తెప్పించి చెపుతామన్నారు. ఇంకొక విషయం, Lower Grade కు మాత్రమే పరీక్షాకేంద్రము పెడతామన్నారు. పుల్లంపేట ప్రశస్తమైన ప్రాంతం కాబట్టి, అక్కడ యెక్కువమంది weavers వున్నారు కాబట్టి Higher Grade కు వున్నతస్థాయిలో training centre యెందుకు open చేయలేదని అడుగుతున్నాను.

The Hon. Sri S. B. P. Pattabhirama Rao:—ప్రశ్నలోని మొదటి భాగానికి జవాబు: 1952-53 పరీక్షలయొక్క వివరాలు మన ప్రభుత్వ రికార్డులలో లేవు. వాటిని తెప్పించడానికి ప్రయత్నించినా సాధ్యం కాలేదు.

రెండవ భాగానికి జవాబు: పుల్లంపేటలో centre పెట్టటం విషయంలో పరీక్ష చేయించాము. దానికి Sri S Krishnamurthy, B.Sc., Reader in Textile Technology, Madras University పరీక్ష అధికారికూడాను. ఆయన వెళ్ళి పరిశీలించి, దానికి తగినటువంటి వీళ్లు అక్కడ లేవు, పరీక్షలు చాల వుత్తమతరగతిలో జరగాలి, examinations వుత్తమస్థాయిలో జరగాలి, అక్కడ అందుకు అవకాశము లేదు కనుక Lower Grade కు మాత్రమే ఆయన recommend చేశారు. ఆయనయొక్క recommendation ప్రభుత్వము అంగీకరించింది.

Sri Pragada Kotaiah :—అసలు handloom weaving లో Higher Grade, Lower Grade Examinations జరుపడానికి, ఆంధ్రదేశంలో వున్నటువంటి centres యేమిటి? అక్కడవున్న వసతులు యేమిటి?

[1st November 1954

The Hon. Sri S. B P. Pattabhirama Rao — ఆంధ్ర దేశంలో పరీక్షలు జరుగుచున్నవి రెండు సెంటర్లు. (1) రాజమండ్రి, (2) గుంటూరు.

Sri Pragada Kotaiah :—వసతులు యేమిటండి ?

The Hon. Sri S. B. P. Pattabhirama Rao.—దానికి మీరు ప్రత్యేక ప్రశ్న వేస్తే, మీకు సమాధానము దాఖలు చేస్తాను.

Sri T. Nagi Reddi —శ్రీ కృష్ణమూర్తి యేదో పరిశీలన జరిపి, పుల్లంపేటలో Higher Grade Examination centre open చేయడానికి పరిస్థితులు వీలుగా లేవని మంత్రిగారు చెప్పారు. అసలు, అందుకు యెలాంటి పరిస్థితులు వుండాలి. ఎలాంటి పరిస్థితులు లేవని వారు report యిచ్చారో, ఆ రిపోర్టులోని gist కొద్దిగానైనా చెబుతారా ?

The Hon. Sri S. B. P. Pattabhirama Rao :—రిపోర్టు యిక్కడ హాజరుగా లేదు కాని, దానికి సంబంధించి prepare చేసిన notes లో నుంచి మనవిచేస్తాను.

The adequacy of facilities available for the purpose at Pullampet, an important handloom centre has been examined by Sri S. Krishnamurthi, B. Sc., Reader in Textile Technology, University of Madras and Examiner of Handloom Weaving, Government Technical Examinations, Andhra State. He considers that for the present the conduct of examinations at Pullampet Centre may be restricted to Handloom Weaving, Lower Grade and it may not be possible to hold practical examinations in Handloom Weaving, Higher Grade, at Pullampet Centre, as things exist at present.

Sri T. Nagi Reddi:—ఇక్కడ ప్రశ్న ఒకటే అండి. ఏ కారణాల చేత పుల్లంపేటలో హయ్యర్‌గ్రేడు పరీక్షలు ఏర్పాటు చేయడానికి వీలు లేక పోయింది, అనే ప్రశ్నకు కొంచెము జవాబు ఇస్తే అసలు అడిగిన ప్రశ్నకు కొద్దిగా సమాధానము ఇచ్చినట్లు అవుతుంది. లేకపోతే ప్రశ్న అడిగినట్లు మీరు వేగ్ ఆన్సరు యిచ్చినట్లు అవుతుంది. No answer is forthcoming.

1st November 1954]

The Hon. Sri S. B. P Pattabhirama Rao·—ఇక్కడ వేగ్ గా సమాధానం యిచ్చినట్లుకాదు. అందులో వున్నంతవరకు సమాధానం యిచ్చాను. ప్రత్యేకమైన ప్రశ్న వేస్తే రిపోర్టు తెప్పించి సమాధానం ఇస్తాను. అసలు ప్రశ్నకుమించి వుపప్రశ్న వేస్తే అసలు ప్రశ్నకంటే పెద్ద ప్రశ్న అవుతుంది. సమాధానము చెప్పడము కష్టము.

Sri Pragada Kotaiah.—అధ్యక్షా! ఈలోయరుగ్రేడు, హయ్యరు గ్రేడు పరీక్షలు జరపడానికి ప్రత్యేకమైన పనిముట్లు కావాలి. సాధారణంగా మన మగ్గాలతో సాధ్యపడదు. అందువల్ల అంధ్రదేశంలో పరీక్షలు నిర్వహించే అవకాశాలు లేవు. అలాంటి అవకాశాలు కల్పించే నిమిత్తం ప్రత్యేకంగా మన రాష్ట్రంలో కూడా ఒక నేత కళాశాల పెట్టే విషయము ప్రభుత్వము యోచిస్తున్నదా అని అడుగుతున్నాను.

The Hon. Sri S. B. P. Pattabhirama Rao.—శ్రీ కోటయ్య గారు అడిగిన ప్రశ్నకు సమాధానము ప్రశ్నలోనే వుంది. దానికి కావలసిన పనిముట్లు లేవు, అందువల్ల పెట్టడానికి వీలులేదని చెప్పారు. బహుశః పుల్లం పెటలో కూడా అదే కారణము అయి ఉంటుందని నేను భూహిస్తున్నాను. వారు చెప్పిన విషయము గురించి పరీక్ష చేయించి ఏమి చేయడానికి వీలౌతుందో ఆలోచిస్తానని మనవిచేస్తున్నాను.

Sri K. Malakondayya·—మద్రాసురాష్ట్రంలో మనము వున్నప్పుడు హాండలూము కోర్సులో చాలామంది ఆంధ్రులు వుత్తీర్ణులైనారు. చాలామందికి వుద్యోగాలులేకుండా వున్నారు. ఆంధ్రరాష్ట్రము వచ్చిన తరువాత ఈ పరీక్షలో హయ్యరుగ్రేడు, లోయరుగ్రేడులందు ఎంతమంది ప్యాసు అయినారు. ఎంతమందికి వుద్యోగాలు యిచ్చారో తెలియజేస్తారా?

The Hon. Sri S. B. P. Pattabhirama Rao:—వేరే ప్రశ్న ఒకటి వేస్తే తప్పకుండా సెలవిస్తాను.

Sri A. Venkataramana Raju:—ఇప్పుడు కోటయ్యగారు చెప్పినప్రకారం కావలసిన పరికరాలు గుంటూరు, రాజమండ్రి కేంద్రాలలో వున్నవేమో సెలవిస్తారా?

The Hon. Sri S. B. P. Pattabhirama Rao.—ఇప్పుడు అక్కడ లోయరు గ్రేడులో పరీక్షలు జరుగుతున్నాయి. హయ్యరుగ్రేడులో మద్రాసులో జరుగుతున్నాయి.

Sri T. Nagi Reddi.—అయితే, ఆంధ్రదేశంలో ఇప్పుడు సైయర్ గ్రేడ్ పరీక్షలు పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నారా? దానినిగురించి ప్రభుత్వము ఏమైనా ఆలోచిస్తున్నదా ?

The Hon. Sri S. B. P. Pattabhirama Rao:—దానిని పరిశీలన చేయమని చెప్పాను. దానినిగురించి ప్రభుత్వము ఆలోచిస్తున్నది.

Sri. N. Sankara Reddi:—కావలసిన పరికరాలు ఎమ్మిగనూరు సెంటరులో ఏమైనా వున్నవా అని గవర్నమెంటు ఏమైనా పరీక్ష చేస్తుందా ?

The Hon. Sri S. B. P. Pattabhirama Rao:—లేదని నేను చెప్పకుండానే వారే చెప్పారు.

Sri P. Narasimha Reddi:—పుల్లంపేటలో కావలసిన పరికరాలు లేవు అని చెబుతున్నారు. అయినా పుల్లంపేటలో విద్యార్థులకు కావలసిన పరికరాలు ఏమిటో తెలిపితే వారికి సహాయము పూర్తిగా ప్రజలచేత చేయించగలము. అప్పుడు అయినా ఉన్నత స్థాయిలో హయ్యరుగ్రేడు ట్రైనింగు సెంటరు పెట్టడానికి వాగ్దానము చేయగలరా ? అంటున్నాను.

The Hon. Sri S. B. P. Pattabhirama Rao:—వాగ్దానము చేయలేమండి. ఆ పరికరాలు వుంటేతప్ప అక్కడ సెంటరు పెట్టినందువల్ల అది పరీక్ష కాబోదు. కాని పరికరాలు తేవడానికి ప్రయత్నం చేస్తామని చెబుతున్నాను.

Sri T. Nagi Reddi:—పరికరాలు సహాయము చేస్తామని హామీ ఇస్తున్నారు. ఆ సహాయంచేస్తే తప్పకుండా మీరు అక్కడ సెంటరు పెడతారా అని నరసింహారెడ్డిగారి ప్రశ్న.

1st November 1954]

The Hon. Sri S B P Pattabhiiama Rao·—స్టాండర్డ్సుకు తగిన్లు పెంచే తప్పనిసరిగా చెయ్యలేము.

INTRODUCTION OF LEGISLATION TO CONTROL THE FRUIT NURSERIES IN THE STATE

12 Q Sri P Narasimha Reddi·—Will the Hon. the Minister for Local Administration and Agriculture be pleased to state—

(a) Whether the Government propose to introduce Legislation to control the Fruit Nurseries in the State on the lines published in Fort Saint George Gazette, dated 22nd April 1953 under Part IV-A to check the sale of undesirable and untrue plants, and

(b) If not, why not?

The Hon. Sri P. Thimma Reddi.—

(a) No.

(b) The Government consider that before legislation is undertaken to control private Fruit Nurseries in the State, Departmental and other alternative sources for supply of Fruit plants should be fully developed

ఈ పండ్లతోటలకు అవసరమయ్యే నారు పెంచే నర్సరీలమీద కంట్రోలు చేయవలెనని 1953 లో గెజెటు నోటిఫికేషను అయింది. కాని ఆ చట్టము చేయడానికి కొన్ని వస్తువులు కావాలి. గవర్నమెంటు నడిపే నర్సరీసులో కాని ప్రయివేటు వారు యింకెవరైనా నారుమళ్లుపోస్త వాళ్ళ ఎద్దగాని డిమాండుకు సరిపోయేట్లుగా నారు సరఫరా అయేట్టుగావుండే అప్పుడు ఆ చట్టము చేయడము వ్యర్థంగా కనపడుతుంది. అందువల్ల వెంటనే ఆ చట్టము చేయడానికి వీలులేదు అని మనవిచేస్తున్నాను.

Sri P. Narasimha Reddi:—పండ్ల మొక్కలకు ఎంత డిమాండు వుండాలో అని చెప్పడము ఎప్పటికి సాధ్యముకాని పని. ప్రజలకు నిజమైన పండ్లమొక్కలు కాకుండా నాసిరకం పండ్లమొక్కలు అమ్మడము వల్ల చాలామంది మోసపోయారు. ఈ మోసాన్ని తనుక్కునేందుకు, కనీసము మూడిచెట్లకు అయిదు సంవత్సరములు, చీని చెట్లకు 10 సంవ

త్సరాలు పడుతుంది. కాబట్టి ఇప్పటికైనా ఈ విషయము గమనించి పండ్లమొక్కలు అమ్మేవాళ్లు నాసిరకం మొక్కలు అమ్మకుండా తగిన చర్యలు తీసుకుంటారా ?

The Hon Sri P. Thimma Reddi:—ఈ విషయంలో నరసింహా రెడ్డిగారితో శాసనసభలో కాకపోయిన బయటనే ఇదివరకు చర్చలు జరిపినాను. కోడూరులో ప్రత్యేకంగా నారు సప్లయి చేస్తున్నారు. డిమాండుకు అక్కడ సప్లయిఅయ్యే నారు నూటికి యిరువది అయిదు వంతులు కూడా ఉండడం లేదు. బయట కొంతమంది తయారు చేస్తున్నారు. గిద్దలూరులోకూడా ఒక సెంటరు ఏర్పాటు చేశారు. అక్కడనుండి సప్లయి చేసేదానికి అవకాశము వుంటుంది. కాని చాలామటుకు నారింజకు సంబంధించి మంచినారు సప్లయి అవుతుంది. మామిడి తోటలకు సంబంధించి కూడా కొన్నిచోట్ల ఇది అమలు జరుగుతోంది. ప్రతి జిల్లాలోకూడా ఎగ్రికల్చరల్ ఆఫీసరుకుకూడా ప్రత్యేకంగా చెప్పబడింది. దానినిగురించి జాగ్రత్తచేయాలని ఆలోచిస్తున్నాము.

Sri G. Latchanna:—కంట్రోలుచేసే చట్టము పెట్టకపోయినా ప్రభుత్వము ఇప్పుడు కోడూరు నర్సరీనుంచి ప్రతి జిల్లాకు ఒక డిపో తెరచి మొక్కలు సప్లయిచేసేట్లు చూడాలి. ఇతరత్రా ప్రయివేటువారు సప్లయిచేసినట్లయితే కలిగే ప్రమాదాలను రైతులకు తెలియజేస్తూ ఉంటే కొంతవరకు నరసింహారెడ్డిగారి విధానము అమలు అవడానికి అవకాశం వుంటుందేమో పరిశీలిస్తారా అని అడుగుతున్నాను.

The Hon. Sri P. Thimma Reddi:—మనవిచేసిన మాటలు చెవిని పడలేదనుకుంటాను. కోడూరులో తయారయ్యే మొక్కలు వుండే డిమాండులో 25 వంతులకుకూడా చాలడములేదని చెప్పి మనవి చేసినాను. అప్పటికే అన్ని జిల్లాలనుంచి అగ్రికల్చరలు ఆఫీసర్లు మొక్కలు తెప్పించి సప్లయి చేస్తున్నారు. అగత్యము ఉన్నవారు కోడూరు పోయి తీసుకుంటున్నారు. అందువల్ల ఇతరచోట్ల ఏజన్సీలుపెట్టి అవి సప్లయి చేయడానికి కావలసిన సరకు లేదని మనవిచేస్తున్నాను.

Sri G. Latchanna.—చెవిని పడకపోవడము అనేదిఆలోచన భారపోలేమో అని అనుకొంటున్నాను. అసలు చెప్పిన ప్రశ్న ఏమిటంటే వా

రిచ్చిన సాయంటు వేరు. ఈ పండ్ల పరిశ్రమ చాలా ప్రమాద స్థితిలోకి దిగజారుతోంది. కాబట్టి సరియైన మొక్క- సప్లయిచేసే విధానము గురించి చట్టము చేయాలనే ప్రశ్న అది. చట్టము చేయాలన్నప్పుడు సరియైన మొక్కలు సప్లయి చేయడానికి ఆ మొక్కల అధిక వుత్పత్తి విధానము ఆలోచిస్తారనే ప్రశ్న చాలదని, వుత్పత్తి అధికముచేసి చట్టాలుపెట్టి ఆ సమస్యను పరిష్కరించగల అవకాశం వున్నదా, లేదా అని నా ప్రశ్న.

The Hon. Sri P. Thimma Reddi —ప్రమాదము అనుకున్నంత పరిస్థితికి రాలేదు. ఈ మొక్కల సప్లయిలో అక్కడక్కడ చిన్న, చిన్న పొరపాట్లు జరుగుతున్నాయి. దానిని గురించి జాగ్రత్త చేయాలి.

Sri T. Nagi Reddi:—అంటే ప్రమాదకరమైన పరిస్థితి ఏర్పడే వరకు మంత్రిగారు ఇట్లాగే వుంటారన్నమాట.

The Hon. Sri P Thimma Reddi:—ఇది ప్రమాదముగానే వున్నది. ప్రమాదము తగ్గిపోయే పరిస్థితి అయింది. ఇది చిన్న, చిన్న పొర పాట్లుగా వచ్చింది. అవికూడా లేకుండా చేస్తున్నాము.

Sri P. Narasimha Reddi —కనీసము కోడూరులో వుండే నర్సరీ ఫారము అయినా కొంతవరకు అభివృద్ధిచేస్తే 25 పాళ్లు కాకుండా 50 పాళ్లు, 60 పాళ్లు అయినా ప్రజలయొక్క అవసరాలకు సప్లయిచేసే అవకాశాలు కల్పించేటుకు దానిని యింకా expand చేస్తారా అండి?

The Hon. Sri P. Thimma Reddi:—ఎంత శ్రద్ధ చేస్తున్నామో అందరికి తెలియకపోయిన నరసింహారెడ్డిగారికి ప్రత్యేకంగా తెలుసు. కోడూరు ఫారము గురించి ఈ ప్రభుత్వం శ్రద్ధ చేస్తోంది. అయితే ఆయన కొంచెము తన తాలూకాలో వున్నది కాబట్టి యింకా గొప్పగా చెప్పారు. ఎంత గొప్పగా చేసేందుకు అవకాశాలున్నాయో అంతా చేస్తున్నాము కూడా.

Sri K. Veeranna Padal:— విశాఖపట్టణం ఏజన్సీలో 1946 వ సంవత్సరము ముందు వివరీతమైన కమలాఫలాలు వాగనుల కొలది సప్లయి

అవుతూఉండేవి. ఆ సప్లయి యిప్పుడు తగ్గిపోయింది. ఆ తోటలు యిప్పుడు ఏమైనాయి. ప్రభుత్వం దానిని గురించి ఏమైనా విచారిస్తుందా అండి ?

The Hon. Sri P. Thimma Reddi —మొత్తం ఏజన్సీ పండ్లు, ఫలాలు అక్కడ వచ్చే ఫలసాయాన్ని అంతటికూడా క్రమమైన ధరలతో విక్రయముచేసే విషయం శ్రీ విశ్వనాథంగారు చూస్తున్నారు. కేంద్ర ప్రభుత్వముకూడా మనకు పెద్ద సహాయము చేసింది. దానినిగురించి జాగ్రత్త చేస్తున్నాము. ఈ పండ్లతోటలు ఎందుకు చచ్చిపోయినాయో. కావలెనంటే పరిశీలనలు చేసుకుందాము.

COMMITTEE TO DEVISE WAYS AND MEANS OF LAND REVENUE ADMINISTRATION IN THE DISTRICTS

* 13. Q. Sri S. Vemaiah :—Will the Hon. the Minister for Land Revenue be pleased to state whether the Government appointed a committee to devise ways and means of Land Revenue administration in the Districts?

The Hon. Sri K. Koti Reddi—The Government have not appointed a Committee to devise ways and means of Land Revenue Administration in the Districts.

Sri S. Vemaiah .—ఇప్పుడు ఉన్నటువంటి సిస్టు పద్ధతులు చాలా కాలముక్రిందట ఏర్పాటు చేయబడినవి. కాబట్టి ఎక్కువ రివెన్యూ వసూలు చేసుకొనేదానికి ఒక కమిటీని వెయ్యడానికి ప్రభుత్వం ఏమైనా ఆలోచిస్తుందా ?

The Hon. Sri K. Koti Reddi.—ఇప్పుడు ఉన్న పద్ధతులు సక్రమంగానే ఉన్నవి. మీరందరు సహాయంచేస్తే ప్రభుత్వం ఎంతైనా చెయ్యగలదు.

Sri B. Sankarayya:—ఈ రివెన్యూ పద్ధతులకు సంబంధించి అనేక దఫాలు మార్పులు చేస్తామని శాసనసభకు వాగ్దానాలు ప్రభుత్వం చేసియున్నది. కాని ప్రయోజనము లేకపోయింది. కాబట్టి ఇందు విషయమై ఒక కమిటీని వెయ్యడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా ? బంజర్ల పంపకం జి. ఓ. వచ్చిన తరువాత ప్రతి కరణం రు1000/దాకా లంచాలు తీసుకుంటున్నారు.

1st November 1954]

The Hon. Sri K. Koti Reddi —కావలసినంతమంది ఆఫీసర్లు, స్టాఫ్ ఉన్నది. ఇంకా ఏమైనా చెయ్యవలసిఉంటే ప్రభుత్వం చేస్తుంది.

Sri Vavilala Gopalakrishniah.—ల్యాండు రివెన్యూఅక్కౌంట్సు పద్ధతులలో మార్పులు చేయవలెనని అనేకమైన రిపోర్టులు వ్రాస్తూ వచ్చేరు. దీనిని పురస్కరించుకొని మద్రాసు ప్రభుత్వంవారు ఒక కమిటీని వేసినారు. మనము వారుకూడా అన్నదమ్ములలాగ ఉన్నాము. మన సమస్యలు వారి సమస్యలు ఒకటేగదా ! మనకుకూడా అదే అవసరం ఉన్నది. కాబట్టి ఒక కమిటీని ఏర్పాటు చేస్తారా ?

The Hon. Sri K. Koti Reddi:—కమిటీ అవసరంలేదనే నా అభిప్రాయం, అయినా ఆలోచన చేస్తాము.

Sri C. V. K. Rao—అధ్యక్షా ! బోర్డు ఆఫ్ రివెన్యూ ప్రస్తుత పరిస్థితులకు అనుగుణముగా లేదు అనే అభిప్రాయమున్నది. అందుచేత ఆంధ్రకు రివెన్యూబోర్డును రద్దుచెయ్యడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

The Hon. Sri K. Koti Reddi.—చాలాకాలమునుండి ఈ విషయం ఆలోచనలో ఉంది. ఇప్పుడుకూడా ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

Sri P. Kotaiah:—అధ్యక్షా! ఈ రివెన్యూ డిపార్టుమెంటుకు కాగితము పంపిస్తే మాసములుకాదు, సంవత్సరాల తరబడి రావడం లేదు. ఉదాహరణలు చెప్పాలంటే ఎన్నైనా ఉన్నవి. ఈ పద్ధతిలో ఏమైనా మార్పుచేస్తే త్వర త్వరగా కాగితాలు రావచ్చును. ఇందుకు ప్రభుత్వం పూనుకుంటుందా ?

The Hon. Sri K. Koti Reddi:—సాధ్యమైనంతవరకు త్వరగా వచ్చేటట్లు చూస్తున్నాము.

Sri T. Nagi Reddi:—దీనికిమాత్రం అంగీకరించడం ఎందుకు.

The Hon. Sri K. Koti Reddi:—అన్ని విషయాల గురించి ఆలోచిస్తాము.

Sri G. Yellamanda Reddi:—అధ్యక్షా! కమిటీ అవసరం లేదని చెప్పేరు. అంటే ఆడ్మినిస్ట్రేషను చక్కగా జరుగుతుందనా ?

The Hon. Sri K. Koti Reddi —చక్కగా జరుగుతుందనే అభిప్రాయం. అయినా ఆలోచన చేస్తాము.

RYOTS' MARCH TO KURNOOL

* 14. Q. Sri G. Yellamanda Reddi:—Will the Hon. the Deputy Chief Minister be pleased to state—

(a) Whether there were instructions to the local police stations to note down the names of those who participated in Ryots' march to Kurnool; and

(b) if so, the reasons for the same?

The Hon. Sri N. Sanjeeva Reddi.—

(a) No, Sir.

(b) Does not arise.

Sri G. Yellamanda Reddi:—అధ్యక్షా! ఈ రైతుయాత్ర సందర్భములో అనేక పోలీసు స్టేషనులలో పేర్లు వ్రాసుకున్నారు. అట్లా వ్రాసుకొనకపోతే ముందుగా ప్రతి పోలీసుస్టేషనులో పోలీసు బందోబస్తు D. S. P. లు Dy. S. P. లు ఎందుకున్నారో తెలిపిస్తారా ?

The Hon. Sri N. Sanjeeva Reddi:—D. S. P. లకు Dy. S. P. లకు ఇతర పనులు ఇతర కార్యక్రమాలు ఉన్నవి. అందుకోసము వారు అక్కడ ఉన్నారు.

Sri K. Subba Reddi:—గ్రామ గ్రామానా పోలీసులు ప్రవేశించి పేర్లు వ్రాసుకొని కేసులు పెట్టిన విషయం స్పష్టంకాదా. ఇది ప్రభుత్వానికి తెలుసునా ?

The Hon. Sri N. Sanjeeva Reddi:—పట్టాలు పీకడం, అగ్గి పెట్టడం జరిగిన తరువాత పేర్లు వ్రాసుకొని ఉంటారేమో. ఇంతేగాని మొదటిలో పేర్లు వ్రాసుకోవలసిన అవసరం కలగలేదు.

1st November 1954]

Sri S Kasi Reddi —అధ్యక్షా! ఇప్పుడు రైతు కూలీయాత్రా సందర్భములో రైలుపట్టాలు పీకినవారిని తీగలు తెంపినవారిని అరెస్టు చెయ్యమని ఆర్డర్లు ననుసరించి ఆ సందర్భములో సరిగా విచారణ జరుప కుండా పోలీసులు ఇష్టమునచ్చినవారిని, పెత్తందారులు పెర్లు ఇచ్చినవారిని చాకిరేవునుంచి వచ్చేవారిని, గొల్లవారిని కార్యానికి సిద్ధంగావున్న పెళ్లి కొడుకులను, కార్యానికి వెళ్లుతున్నవారిని, కరణాలను, టీచర్లను, పిల్లలను మునసబులను అన్యాయంగా అరెస్టుచెయ్యడం జరిగింది. ఈ విషయం ప్రభుత్వానికి తెలిపాము. ఈ విషయమై ప్రభుత్వం చర్యతీసుకుంటుందా. ఇంతవరకు ప్రభుత్వం ఈ విషయం గుర్తించి విచారణ జరిపిందా?

The Hon. Sri N. Sanjeeva Reddi —కార్యానికి పోతూవున్న వారిని కాశిరెడ్డిగారు ఈ ఉద్యమానికి పంపేరుఅన్నమాట. దుర్మార్గముగా ప్రవర్తించినవారిని, అగ్గిపెట్టినవారినిమాత్రమే అరెస్టు చేసినారు.

Sri S. Kasi Reddi—మామూలుగా రాష్ట్రంలో లా అండు ఆర్డరు మెయింటైను చెయ్యడానికి పోలీసువారికి ఏమైనా అధికారాలు ఉన్నవా లేక మంత్రిగారు ఆర్డర్లు ఇస్తారా?

The Hon. Sri N. Sanjeeva Reddi.—ఉత్తర్వులు ప్రతిదానికి అవసరంలేదు. బాధ్యత వారిదే. వారే చర్యతీసుకుంటారు.

Sri G. Yellamanda Reddi:—అధ్యక్షా! కాశిరెడ్డిగారు అన్యాయంగా అరెస్టుచేసిన విషయము చాలా చెప్పారు. కాని మంత్రిగారు లేదంటున్నారు. చాలామందిమీద పెట్టిన కేసులు కోర్టువారు కొట్టివేశారు. అందువల్ల పోలీసులుపెట్టిన కేసులు అన్యాయమని రుజువు అగుచున్నది కదా? ఆ విధముగా అనవసరముగా కేసులు పెట్టినవారిమీద యాక్షను తీసుకుంటారా?

The Hon. Sri N. Sanjeeva Reddi:—కూసీకేసులు ఎన్నో విడుదల చేస్తున్నారంటే కూసీలు జరగలేదనా? దొంగసాక్ష్యము చెప్పుకొని కొంతమంది తప్పించుకుంటారు. అందువల్ల కేసులు అబద్ధం అని చెప్పడానికి వీలులేదు.

Sri B. Sankarayya —ఈ రైతుయాత్ర బయలుదేరే ముందు నుంచే గ్రామాలలో బెదరించడం వ్యతిరేకులుయిచ్చే పెర్లు వ్రాసుకొనడం, వారిమీద కేసులుపెట్టడం ప్రభుత్వదృష్టికి తీసికొనివచ్చాము. ఈ విషయాలన్నీ ముందై నా సరిఅయిన విచారణ చేయిస్తారా?

The Hon. Sri N. Sanjeeva Reddi —విచారణ జరిపడానికి పొరబాట్లు జరిగినవని అంగీకరించితేకదా? అంతా సవ్యముగానే జరిగింది.

Sri T. Nagi Reddi :—సంజీవరెడ్డిగారు కడపట సత్యమే చెప్పేరు. ప్రభుత్వం అంగీకరించితేకదూ అన్నారు. అయితే ఒక చార్జి చేసినాము. కార్యానికి పోతున్నవారినికూడా అరెస్టు చేసినారు. పెళ్లికివచ్చేమని చెప్పిన వారిని తీసుకుపోయినారు. ప్రభుత్వంవారు తమ పొరబాటు ఉన్నదేమో తెలుసుకుని ఈనాడై నా అవసరమైన చర్య తీసుకొనడానికి సంజీవరెడ్డిగారు ప్రయత్నం చేస్తారా? లేకపోతే పెళ్లిల్లు చేసుకొనడమే కష్టమవుతుంది.

The Hon. Sri N. Sanjeeva Reddi.—ఇప్పుడు చెప్పినది నిజమని మేము అంగీకరించడములేదు. మాకు ఆ విధముగా తోచడములేదు.

REPORT OF SECONDARY EDUCATION COMMISSION

* 15. Q. Sri Vavilala Gopalakrishnaiah :—Will the Hon. the Minister for Education and Industries be pleased to state—

(a) whether the Government are considering the report of Secondary Education Commission; and

(b) if so, the recommendations of the Commission which the Government propose to implement?

The Hon. Sri S. B. P. Pattabhirama Rao.—

(a) The answer is in the affirmative;

(b) The matter is under consideration of the Government.

Sri Vavilala Gopalakrishniah:—సెకండరీ ఎడ్యుకేషను కమిషను రికమండేషనులలో మల్టీపర్పసు హైస్కూల్సు పెట్టాలని చెప్పారు. దాని విషయములో యేమి ఆలోచిస్తున్నారు? పెట్టాలనే అభిప్రాయం ఉంటే వివరములు చెబుతారా?

1st November 1954]

The Hon. Sri S. B. P. Pattabhirama Rao:— మల్టీ పర్పసు హైస్కూల్సు ఒక్కటేకాదు. రికమండేషన్సు ఇంకా చాలా ఉన్నవి. మొత్తంమీద ఆలోచనచేసిగాని ఏమీ చెయ్యడం కష్టం. ఇందుకోసము రేపు నవంబరు రెండు మూడు తారీకులలో ఢిల్లీలో ఎడ్యుకేషను సెక్రటరీలు, డైరక్టర్స్ ఆఫ్ పబ్లికు ఇన్స్ట్రక్షను సమావేశం అవుతున్నారు. మీటింగు పర్యవసానము తెలిసిన తరువాత ఏదో ఒకటి చెప్పడానికి సాధ్యము అగుతుంది.

Sri Vavilala Gopalakrishnaiah —మల్టీ పర్పసు హైస్కూలు పెట్టాలంటే ముందు జరగవలసిన పని చాలా ఉన్నది. అకడమిక్ సంవత్సరం ముందు ఆర్డర్లు రాకపోతే సమయములో రాలేదని స్కూల్సు ఎగిరిపోవడం జరుగుతుంది. అందువల్ల ఇప్పుడే ఏఏ స్కూల్సు పెట్టడమో ఆలోచిస్తే బాగా ఉంటుంది. ఈ పని చెయ్యడానికి వెంటనే ప్రయత్నం చేస్తారా ?

The Hon. Sri S. B. P. Pattabhirama Rao:—నేను ఇదివరకే మనవిచేసేను. నవంబరు 2, 3 తారీఖులలో ఢిల్లీలో మీటింగులు అగుత వని. పర్యవసానము తెలిసిన తరువాత యోచన చేస్తానని తిరిగి మనవి చేస్తున్నాను.

Sri T. Nagi Reddi.—ఢిల్లీ మీటింగు చర్చల పర్యవసానము తెలిసిన తరువాత తమరు ఆలోచిస్తాము అంటున్నారు. కుప్పుస్వామి కమిటీ రిపోర్టుకూడా తమరు ఆలోచిస్తారా అని అడుగుతున్నాను.

The Hon. Sri S. B. P. Pattabhirama Rao:—కుప్పుస్వామి కమిటీ రిపోర్టుకూడా ఆలోచిస్తామని మనవి చేస్తున్నాను.

Sri P. Venkatasubbaiah:—సెకండరీ ఎడ్యుకేషను కమిటీ రిపోర్టు చాలా ముఖ్యమైనది కనుక శాసన సభ్యులకు అందరకు అంద చేస్తారా ?

The Hon. Sri S. B. P. Pattabhirama Rao:—సెకండరీ ఎడ్యుకేషను కమిటీ ఒక్క మన స్టేటుకు మాత్రమే సంబంధించినదికాదు. ఇండియా అన్ని స్టేటులకు సంబంధించినది. ఆ రిపోర్టులు వచ్చిన తరువాత ఆలోచిస్తాము.

Sri S. Vemaiah.—సెకండరీ ఎడ్యుకేషను కమిటీ రికమండేషనులు ముఖ్యమైనవి చదువుతారా ?

The Hon Sri S. B. P. Pattabhirama Rao:—ఇది చాలా పెద్ద ప్రశ్న.

Sri Pragada Kotaiah:—నేటి చదువులవల్ల నిరుద్యోగం పెచ్చు అవుతోందికదా; Secondary education గురించి ఆలోచిస్తున్నాం అంటున్నారు కాబట్టి ఆ సందర్భంలో నిరుద్యోగ నివారణకు తోడ్పడునట్లుగా విద్యావిధానంలో మార్పు తీసుకురావడానికి ఏమైనా ఆలోచిస్తారా ?

The Hon. Sri S. B. P. Pattabhirama Rao:—నిరుద్యోగం చదువుకున్నవారిలోమాత్రమే కాకుండా చదువుకోనివారిలోకూడా వున్నది. ఈ ప్రశ్నకు సెకండరీ విద్యా విధానానికి సంబంధంలేదని మనవిచేస్తున్నాను.

Sri Vavilala Gopalakrishniah.—ఆ రిపోర్టులో మూడు సంవత్సరాల కాలేజీ కోర్సులు పెట్టాలి అని వున్నది. దాన్ని అమలు చేస్తారా ?

The Hon. Sri S. B. P. Pattabhirama Rao:—ఆంధ్ర విశ్వవిద్యాలయంవారుకాని మరొక విశ్వవిద్యాలయంవారుకాని ఆ విషయంలో ఏమీ చెప్పలేదు.

EXPUNGING OF CERTAIN REMARKS

Sri Garapati Satyanarayana:—Point of order, Sir, ఆఖరు ప్రశ్నకు ముందు ప్రశ్నలో శ్రీ ప్రగడ కోటయ్యగారు వేసిన సప్లిమెంటరీ ప్రశ్నలోని కొన్ని మాటలు శాసనసభా మర్యాదకు భంగకరంగాను, అసభ్యంగాను వున్నవి.

Mr. Speaker:—ఆ మాటలు రిపోర్టులో ఉండవు.

II. CONDOLENCE MOTION RE DEATH OF SRI RAFI AHMED KIDWAI

Mr. Speaker:—I have to announce to the House with feelings of profound sorrow the death of Sri Rafi Ahmed Kidwai, Union Minister for Food. Presently the Deputy Chief Minister will move a motion on that.

1st November 1954]

The Hon Sri N Sanjeeva Reddi —Sir, I move. "That this House places on record its deep sense of sorrow at the death of Sri Rafi Ahmed Kidwai, Union Minister for Food, and conveys its sincere condolences to the Prime Minister of India and the members of the bereaved family."

(i) that no mention is made regarding the increasing deficits, and prospects of deficits in the State Budgets, and the absence of any policy directed to develop the natural resources of the State like irrigation projects, water ways, forests, minor ports and mineral wealth, and the failure of the Government to harness development of Andhra economy to providing increasing revenues to the State Budget;

(ii) that no mention is made regarding the taxation policy of the Government of imposing additional rates and taxes on essentially over-taxed section of people,

(iii) the failure of the Government to provide, cheap easy and democratic credit to ryots and to men of small means, or to extend the Co-operative credit movement either urban or rural, and

(iv) imposing on public meetings the restriction that all such meetings and use of loud speakers thereat should be subject to prior payment of a fee and the issue by the police of a licence."

Sri Vavilala GopalaKrishnaiah:—I second it.

Sri Vavilala Gopalakrishnayya:—Sir, I beg to move—

Add the following at the end:

"but regret to note—

(i) that no mention is made about the inclusion of the Nandikonda Project in the First Five-Year plan;

(ii) that the District Boards are replaced by the District Panchayat Councils;

(iii) that the Kuppuswamy Committee proposals are not implemented though Government have accepted; and

(iv) that no mention is made about the forest Banjar cultivation and assigning these lands to the poor agricultural workers."

[1st November 1954

Sri K Krishna Rao —I second it

Sri A. Neeladri Rao Reddi —Sir, I beg to move—

Add the following at the end

"but regret to note that no mention is made in the address

(i) regarding the failure to provide medical relief to persons of ordinary means and poor people by not supplying enough of medicines for the dispensaries controlled by the Local Boards,

(ii) regarding the failure to provide pay and allowances of the N G. Os in conformity with the scale of pay of the Central Government Servants in view of the rising in the cost of living, and

(iii) regarding the failure of the Government to enforce prohibition rigidly."

Sri P. Pundarikakshacharyulu:—I second it

Sri T. Lakshminarayana Reddi—Sir, I beg to move.

Add the following at the end.

"but regret to note that no mention is made about

(i) starting Post Graduate Courses in Ananthapur Arts College;

(ii) reviving Well Subsidy Scheme; and

(iii) implementation of Ramamurthy committee proposals"

Sri G. Joseph:—I second it.

Sri K. Rajagopala Rao:—Sir, I beg to move—

Add the following at the end:

"But regret to note the failure of the Government to reform the present system of elementary education on the basis of the recommendations made by the Elementary Education Committee known as Kuppuswamy Committee."

Sri C. Pulla Reddi.—I second it.

Sri P. Syamasundara Rao:— Sir, I beg to move—

Add the following at the end:

"But regret to note the failure of the Government to implement the resolution passed in this House on 25th March, 1954 recommending to the Government to bring under cultivation all cultivable waste lands throughout the State by distributing such lands to the agricultural labourers without assigning to the political sufferers"

Sri D. Lakshmayya —I second it.

Sri Bhupathiraju Lakshmi Narasaraju —Sir I beg to move—

Add the following at the end:

"but regret to note the failure of the Government to settle industrial disputes that had arisen during the course of this year."

Sri G. Joseph:—I second it.

Sri M. Lakshmanaswamy:— Sir, I beg to move—

Add the following at the end.

"but regret to note–

(i) the failure of the Government in putting into execution the Ramamurthy Committee recommendations towards Prohibition even after the passing of a motion in the Assembly;

(ii) the failure of the Government to introduce Land Reforms and to effect proper distribution of banjar lands as recommended by the Assembly in its resolution;

(iii) the failure of the Government to take proper steps to expedite the procedure for assigning house-sites to Harijans; and

(iv) the failure of the Government to solve the problem of handloom weavers to dissent from the recommendations of the Kanungo Committee."

Sri K. Govinda Pao:- I second it.

Sri D. Seetharamaiah:- Sir, I beg to move—

Add the following at the end:

"but regret to note that no mention is made—

(i) to abolish landlordism without ccmpensation and to distribute freely the lands so acquired among the tenants, poor peasants and agricultural labourers;

1st November 1954] [Sri D. Seetharamaiah]

(ii) regarding the implementation of the recommendations of the Kuppuswami Committee in order to enhance the low salaries of teachers and to improve elementary education and

(iii) regarding the distribution of banjar lands among the landless poor."

Sri T. Nagi Reddi.—I second it.

Sri P Narasimha Reddi.—Sir I beg to move—

Add the following at the end

"but regret to note that—

the Government have not taken any concrete steps to check corruption amongst the Government Officers, receiving in the form of supplies from their subordinates;

(ii) the Government have not effectivefy implemented the decision of the Assembly to assign banjar lands for agriculture to the landless poor,

(iii) the Government have failed to implement the resolution of the Assembly unanimously passed recommending to the Government to implement the recommendations of the Andhra Prohibition Enquiry Committee, and

(iv) the Government have not created proper marketing facilities, nor standardised the prices for agricultural produce, particularly, onions, groundnuts, turmeric, oranges mangoes, melons, betel leaves and cotton,"

Sri G. Nageswara Rao —I second it

Sri B. Gangayya Naidu—Sir, I beg to move—

Add the following at the end.

"but regret to note the absence of any reference to any specific policy for—

(i) the fixation of Minimum Wages to agricultural labour.

(ii) the fixation of Minimum Prices for Agricultural Produce; and

(iii) the protection to cultivating tenants."

Sri P. Pundarikakshacharyulu.—I second it

Sri G. Satyanarayana:—Sir I beg to move—

Add the following at the end·

"but regret to note the absence of any reference to the arrests, and prosecutions against the sivai jamadars, ex-toddy tappers, inam ryots and other toiling sections of the people."

Sri C. Ramalingaiah:—I second it.

Sri K. Venkaiah:—Sir, I beg to move—

Add the following at the end.

"but regret to note—

(i) the failure of the Government to improve the Tungabhadra and Kollimarla drains in Guntur district, which resulted recently in heavy floods, causing serious damage to the standing crop in not less than 16,000 acres of wet land and a thousand acres of garden land, to more than a ten thousand houses in many villages in Bapatla, Tenali and Guntur taluks and to the roads in the main part of Bapatla Taluk and thus leading to a very heavy loss to the State, to the peasants in general and to the tenants and the poor in particular who require immediate relief through grant of subsidy, loans and remissions and through the declaration of moratorium on debts and leases;

(ii) the failure of the Government to grant house-sites to the Harijans, applied for even in 1949 and 1950;

(iii) that the Government refused to register the co-operative societies for tobacco-growers and failed to to advance loans to growers to help the release of Natu tobacco stock and to fix minimum prices for tobacco;

(iv) the Government have issued orders for the assignment of waste lands to the political sufferers, including the landlords, to an extent of 5 acres wet, or 10 acres dry, each and for the eviction of the landless poor from the unobjectionable porambokes and waste lands and they have withheld the assignment of waste lands completely in certain parts of the State and thus causing unrest and mass Satyagraha;

(v) that the Government did not take proper steps

against the corruption in different departments, including the education and police, and

(vi) the failure of the Government to bring under cultivation all cultivable waste lands throughout the State by distributing them to the landless agricultural poor in accordance with the spirit of the resolution passed by this House on 25th March, 1954, and give up its policy of giving any such lands to the political sufferers."

Sri P. Syamasundara Rao —I second it.

Sri G. Nageswara Rao.—Sir, I beg to move—

Add the following at the end:

"but regret to note—

(i) the Government have failed to include lanka lands in the Banjar Distribution Scheme and to distribute to the members of the Field Labour Co-operative Societies and the Tenants Co-operative Societies and has also failed even to grant Godavari lanka lands for not exceeding Rs. 25/- for acre on lease to the Field Labour Co-operative Societies;" and

(ii) Government have failed to distribute Banjar lands and unobjectionable porambokes to the landless poor and to sivai jamadars according to the non-official resolution passed by the Andhra Assembly on 25-2-1954."

Sri M. Kune Rao:—I second it.

Sri S. Kasi Reddi:—Sir, I beg to move—

Add the following at the end:

"but regret to note—

(i) the failure of the Government to take necessary steps for the inclusion of Nandikonda Project in the First Five-Year-Plan,

(ii) the failure of the Government to take up any minor irrigation projects like Gundlakamma, Musi, Chilakaleru and Edaravagu in Darsi taluk and Mekaleru, Musi, etc. in Podili taluk of Nellore District as well as to repair the tanks for which estimates were prepared two years ago in the above two taluks;

(iii) the failure of the Government to pay necessary importance to implement the recommendations made by the District Food Production Committees as well as by the District Planning Development Boards;

(iv) the failure of the Government to distribute the banjar lands to the poor in the estates taken over, and

(v) the failure of the Goverment to implement the recommendations made by the Kuppuswamy Committee."

Sri R. Venkatajagga Rao.—I second it.

Sri G. Yallamanda Reddy —Sir, I beg to move—

Add the following at the end.

"but regret to note—

(i) the failure of the Government to take necessary steps for including Nandikonda Project in the First Five-Year Plan;

(ii) failure to take necessary steps for implementing the recommendations of Kuppuswamy Ccmmittee,

(iii) the failure of the Government to distribute banjar lands in estates that have been taken over by Government to the poor;

(iv) the failure of the Government to complete the road works which were started four years back under post-war development schemes, and

(v) the failure of the Government to start work of another building for hospital in Kanigiri inspite of the fact that it was sanctioned in the Budget."

Sri N. Sivarami Reddi.—I second it.

Sri G. Rama Rao—Sir, I beg to move—

Add the following at the end:

"but regret to note—

(i) that Government have failed to give full justice to the resolution passed by the Assembly on the assignment land distribution of all classes of waste and other lands under the control of the State;

(ii) that Government have failed to take steps to raise the deteriorating living conditions of the agricultural labour class;

(iii) that Government have failed to take steps to implement the Budameru Diversion Scheme in the absence of which much havoc is being caused to crops in thousands of acres in Krishna and West Godavari Districts,"

(iv) that Government have failed to take steps to replace the existing cumbersome procedure under Land Acqusition Act by requisitioning of lands for provision of house-sites etc, for Harijans and Backward community people;

(v) that the Government have failed to take steps to run all the Harijan hostels by themselves, and

(vi) that Government have failed to declare moratorium to relieve the burden of indebtedness on the poor peasantry and the agricultural labourer."

Sri P. Rama Rao .—I second it.

Sri P. Syamasundara Rao :—అధ్యక్షా, నేను నాపేరున ఉన్న సవరణను ప్రతిపాదిస్తున్నాను.

తీర్మానమునకు ఈ క్రింది విషయములు చేర్చాలి.

కాని 1. "సాగుకు లాయకైన పోరంబోకులేవో, నిజముగా సాగుకు లాయకుకానివి ఏవో పరిశీలించకుండా సాగుదార్లను భూములనుండి తొలగించాలనే అవకతవక నిర్ణయం ద్వారా తీవ్రమైన పరిస్థితులకు వేదలను గురిచేసి, వేదలైన బంజరు సాగుదార్లకు పట్టాలివ్వాలనే దానికి విరుద్ధంగా ఉత్తర్వులు జారీచేస్తున్న ప్రభుత్వ పద్ధతికి;

2. అన్నివిధాల వెనుకబడిన హరిజనులకు కనీసం యిండ్లు వసతి యైనా సంతృప్తికరంగా కల్పించలేక పోయినపద్ధతికి విచారిస్తున్నాం."

Sri G. Joseph :—నేను బలపరుస్తున్నాను.

Sri G. Joseph :—Sir, I beg to move —

తీర్మానము చివర యీ క్రింది విషయమును చేర్చాలి.

కాని 1. "ప్రభుత్వము బంజరు పంపకము విషయములో అసెంబ్లీ 25-3-1954 వ తేదీన చేసిన తీర్మానమును అమలుపరచక అశాంతికి, సత్యాగ్రహమునకు దోవతీసినదని తెలుసుకొనుటకు;

2. "ప్రభుత్వం మద్యనిషేధంపై అసెంబ్లీలో పాసయిన రామమూర్తి కమిటీ శిఫార్సులను అమలుపరచక అశాంతికి, సత్యాగ్రహమునకు దోవతీసినదని తెలుసుకొనుటకు,

3. "ప్రభుత్వం జిల్లా బోర్డుల ఎన్నికలు పొడిగిస్తూ వాయిదా వేసే విషయము తెలిసికొనుటకు, విచారిస్తున్నాను."

Sri P. Syamasundara Rao:—I second it.

Sri Saka Venkata Rao.—Sir, I beg to move—

తీర్మానము చివర యీక్రింది విషయములు చేర్చాలి.

కాని 1. "ప్రభుత్వము బంజరు పంపక విషయంలో అసెంబ్లీ 25-3-1954 వ తేదీన చేసిన తీర్మానమును అమలుజరపక అశాంతికి, వేద పర్చిజలు కేసులలో యిరికించబడి కోర్టులచుట్టు తిరగవలసి వచ్చుటకు దోవ తీసినదని తెల్సుకొనుటకు;

2. ప్రభుత్వము పది రూపాయలు, అంతకన్న లోపు భూమిపన్ను చేల్లించే దానిని రద్దుపరచినా, దానిని భర్తీచేయుటకు వేదలమీద అదనపు భారం పడేవారిమీద అదనపు పన్నులు విధించుట సరియైనది కాదని తెల్సుకొనుటకు;

3. ప్రభుత్వము మాజీ గీత కార్మికులకు జీవనభృతి కలిగించుటలో విఫలమైనదనిన్నీ, మద్యపాన నిషేధము కూడా విఫలమైనదనిన్నీ తద్వారా ప్రభుత్వానికి వచ్చే ఆదాయం పోయిందని తెలుసుకొనుటకు;

4. ప్రభుత్వము అస్పృశ్యతా నివారణ విషయంలో విఫలమైనదని తెలుసుకొనుటకు; విచారిస్తున్నాను."

Sri G. Joseph :—I second it.

Sri D. Lakshmayya :—Sir, I beg to move—

తీర్మానమునకు ఈ క్రింది విషయములు చేర్చవలెను.

కాని 1. "రామమూర్తి కమిటీ రిపోర్టును అమలు జరుపవలసినదిగా అసెంబ్లీ ప్యాసుచేసిన తీర్మానం ప్రకారం అమలుజరుపుటను మంత్రివర్గము భూతరుచేయక పోవడాన్ని ప్రస్తావించనందుకు;

2. బంజరు భూములను రాజకీయ బాధితులకు యిచ్చే పద్ధతిని

చిల్పివేస్తూ అసెంబ్లీ తీర్మానము ప్రకారము స్థానిక వేదలకు భూమిని పంచుటకు మంత్రివర్గము ఖాతరుచేయక పోవడాన్ని ప్రస్తావించనందుకు ;

3. జిల్లా బోర్డుల స్పెషల్ ఆఫీసర్ల పరిపాలన రద్దుజేస్తూ వయోజన ఓటింగుతో రహస్య పద్ధతిని వెంటనే ఎన్నికలు జరుపుటను గురించి ప్రస్తావించనందుకు ,

4. ఆంధ్రరాష్ట్రము మొత్తము మీద పంచాయితీ బోర్డులు లేని గ్రామాలకు రహస్య ఓటింగు పద్ధతిపై వెంటనే ఎన్నికలు జరుపుటను గురించి ప్రస్తావించనందుకు, నిరశించుచున్నాను."

Sri G Joseph —I second it.

Sri G. Anjaneyulu —Sir, I beg to move —

తీర్మానమునకు ఈ క్రింది విషయములు చేర్చవలెను.

కాని 1. "ఆంధ్ర రాష్ట్రము వచ్చి సంవత్సరకాలము దాటినప్పటికి ఈ గవర్నమెంటుయొక్క కార్యకలాపాలు, తెలుగులో నడుపుటనుగురించి ప్రస్తావించనందుకు నా అసమ్మతి తెలుపుచున్నాను."

Sri D. Lakshmayya :—I second it.

Sri B. Sankarayya :—Sir, I beg to move –

తీర్మానము చివర ఈ క్రింది విషయములు చేర్చాలి.

కాని, 1. "నందికొండ ప్రాజెక్టును, పంచవర్ష ప్రణాళికలో చేర్పించుటకు ఆంధ్ర ప్రభుత్వము సక్రమమైన కృషి సాగించనందులకు;

2. ఖోస్లా కమిటీ సూచనల ప్రకారం కె. సి. కెనాల్‌ను ఆరువేల క్యూసెక్కులు నీరు ప్రవహించే విధంగా రీ మోడల్ చేయగలందులకు అవసరమైన చర్యలు తీసుకోనందులకు;

3. ఆంధ్రదేశములోని ప్రజలను యెదుర్కొనే అత్యవసరమైన సమస్యలను చర్చించుటకు ఆంధ్ర శాసనసభను సమావేశపరచాలని అనేకమంది శాసన సభ్యులు, వేలాది ప్రజలు కోరినప్పటికి ఆంధ్ర ప్రభుత్వం దాదాపు అయిదు మాసాలు శాసన సభను సమావేశ పరచనందులకున్నూ;

4. ఇదివరకే శాసనసభలో వాగ్దానంచేసినట్లుగా, కుప్పుస్వామి కమిటీ

సిఫార్సులను అమలుజరుపక ఉపాధ్యాయుల జీతాలు పెంచనందులకున్నూ, ప్రస్తుత ప్రాథమిక విద్యా విధానములో మార్పు తేనందులకున్నూ;

5. చేనేత పారిశ్రామికుల సహాయార్థం కేంద్ర ప్రభుత్వమిచ్చే సెస్సు నిధి చేనేత పారిశ్రామికులకు ప్రత్యక్షముగా అందే విధంగా కనీస మజూరీ నిర్ణయించి చేనేత పారిశ్రామికులకు ఆంధ్ర ప్రభుత్వం అందజేయనందుల కున్నూ;

6. వ్యవసాయ కూలీలకు కనీస వేతనము నిర్ణయించే చట్టాన్ని ఆంధ్ర పరిభుత్వం తేనందులకున్నూ;

7. ఆంధ్ర దేశములో కౌలుదార్లను భూములనుండి తొలగిస్తున్నప్పటికీ కౌలుదార్లకు రక్షణ కల్పించే చట్టాన్ని ఇంతవరకు ప్రభుత్వం తీసుకు రానందుకున్నూ;

8. పంచాయితీ బోర్డు ఎన్నికలలో రహస్య ఓటింగు పద్ధతి అమలు జరుపుతామని అసెంబ్లీలో మంత్రులు వాగ్దానంచేసి కూడా నేడు ఆంధ్ర దేశములో అనేక పంచాయితీలలో ఖాళీలు పడ్డప్పటికీ, రహస్య బాలెట్ ప్రకారం ఇంతవరకు యెన్నికలు జరిపించనందులకున్నూ;

9. సెంట్రల్ పే కమిషన్ సిఫార్సులప్రకారం ఆంధ్ర ప్రభుత్వం క్రింద పనిచేసే, యస్. జి. ఒ. లకు జీతాలు పెంచనందులకున్నూ, ఆంధ్ర ప్రభుత్వ వాగ్దానం చేసినట్లు బోనసుకూడా ఇవ్వనందులకున్నూ, - విచారిస్తున్నాము."

Sri G. Anjaneyulu :—I second it.

Sri K. Ranga Rao :—Sir, I beg to move —

తీర్మానమునకు ఈ క్రింది విషయములు చేర్చాలి.

కాని, 1. "కేంద్ర సాంకేతిక నిపుణులు నందికొండను క్రిష్ణాలోయ ప్రాజెక్టుగా నిర్మించుటకు సిఫార్సు చేసియున్న విషయాన్ని ఆంధ్ర ప్రభుత్వము తెలిసియు తన సిపార్సు చేయకపోవుట, నూటముప్పది కోట్ల రూపాయిలలో బహుళ ప్రయోజనకారియైన నందికొండ ప్రాజెక్టును ప్రారంభించుట యెడల మౌనము వహించినందులకు;

2. రామమూర్తి కమిటీ సిఫార్సులను అమలుజరుపవలసినదిగా అసెంబ్లీ చేసిన తీర్మానాన్ని, బంజరు భూములను పేదలకు పంచాలని ఆదే

ంచుచు అసెంబ్లీ స్వాసుచేసిన తీర్మానాన్ని అమలుజరుపక చిత్ర విచిత్ర వ్యాఖ్యానాలతో ఆంధ్ర దేశములో కల్లోల పరిస్థితులను కల్పించి, గీత కార్మికులపై బంజర్లు సాగుదార్లపై పోలీసు దౌర్జన్యాన్ని అమలుజరుపు చున్న ప్రభుత్వ చర్యలకు నిరశనను తెల్పుటకు,

3. హరిజనులకు నివాస స్థలములను యిచ్చుటకు ఆటంకంగా ఉన్న చట్టాన్ని సవరించు విషయము గాని, అనేక సంవత్సరముల నుండి పరిష్కరించబడని సమస్యలు ఎప్పటిలోగా తేల్చేది చెప్పక అయోమయముగా వదలుటకు, నిరశనను తెలుపుటకు విచారిస్తున్నాము."

Sri B. Sankarayya :—I second it.

Sri K. Mala Kondayya —Sir, I beg to move —

తీర్మానమునకు చివర ఈ క్రింది విషయములు చేర్చాలి.

కాని 1. "రాజకీయ బాధితులకు భూములివ్వడం సరికాదని బంజరు సాగుదార్లు తమ భూములనుంచి బయటకుపోవడానికి నిరాకరించితే అక్రమంగా అనేకమందిని అరెస్టులుచేయడం కేసులు విధించడం మొదలగు విషయాలను గురించి,

2. నందికొండ ప్రాజెక్టు తొలి పంచవర్ష ప్రణాళికలో చేర్చి వెంటనే పని ప్రారంభించుటకు తగిన చర్యలు లేనందుకు;

3. 15, 16 సంవత్సరాలనుంచి ఇండ్ల స్థలాలకోసం అర్జీలు పెట్టుకొని యీ రోజువరకు యిండ్లస్థలాలు లేక యిబ్బందిపడే వ్యవసాయ కూలీలకు యింతవరకు యిండ్ల స్థలాలు శాంక్షను చేయుటకు తగిన ప్రయత్నములు లేకపోయినందుకు విచారిస్తున్నాము."

Sri G. Joseph :—I second it.

Mr. Speaker :—Now both the main motion and all the amendments are before the House for discussion. The first member to speak will be Sri M. Hanumantha Rao. He will get 20 minutes and the rest of the Members (except the Hon. Ministers) will get each ten minutes.

Sri T. Nagi Reddi :—Half an hour యిస్తే బాగుంటుంది. Opposition side నుంచి begin చేస్తున్నారు కనుక half an hour

యివ్వడంవల్ల వరదాచారిగారు గంటసేపు మాట్లాడిన దానికి అర్ధగంటలో జవాబు చెప్పడానికి వీలుంటుంది.

Mr. Speaker .—You proceed let us see.

Sri C. V. K. Rao .—Members అందరికీ కూడా ఒకేవిధంగా అవకాశం యివ్వడం సబబుగావుంటుంది. మెంబర్లు అందరికీ 10 నిముషాలు చొప్పున యివ్వవలసినదని కోరుతున్నాను. కొంతమందికి 20 నిముషాలు యివ్వడం వారికి ప్రత్యేక విజ్ఞానం కేంద్రీకరించబడినదనా ? అందువల్ల మిగతావారికి హక్కు-లకు భంగకరంగా వుంటుంది కనుగ మీరు సబబుగా నిర్ణయించాలని కోరుతున్నాను.

Sri T. Nagi Reddi :— 10 నిముషాలు యివ్వడానికి అందరూ యింగ్లండుకు పోయి చదువుకురాలేదు.

Mr. Speaker :—Order, Order. I want hon. Members to take their seats. This is not the place where you can fight. I am giving my ruling to the point raised by Sri C. V. K. Rao. Sri C. V. K. Rao is a member of the party to this arrangement. Whenever the Opposition was initiating a debate the first member to speak was given preferential treatment, in that, he was given more time.

Sri C. V. K. Rao :—I rise on a point of order.

Mr. Speaker :—Please take your seat. Besides the first member to speak, every other member, except the Ministers, will each get ten minutes; the first member will get twenty minutes.

Sri M. Hanumantha Rao will now speak.

Sri M. Hanumantha Rao :— అధ్యక్షా! గవర్నరుగారి వుప న్యాసం చాలా పత్రికలల్లో శీర్షికల్లో చెప్పినట్లు 'శుష్క- ప్రియాలు శూన్య హస్తాలు' ధోరణిలో వున్నదని చెప్పక తప్పదు. మన మిత్రులు ముఖ్యంగా వరదాచారిగారు తాను ప్రతిపాదించిన thanks giving motion లో గవర్నరుగారి వుపన్యాసంలో చెప్పని impressive, progressive recording కనుపించనదా అంటే కనుపించలేదు. అసలు యిక్కడవున్నటువంటి

ముఖ్యమైన ప్రణాళికలన్నీ కాగితపు ప్రణాళికలుగా వున్నాయి. 500 బిల్డింగ్సు కట్టించి 17 పునాదిరాళ్లు వేశాము అని కనపడుతుంది. ప్రజల మిగతా సమస్యలు పరిష్కరించడానికి చేసిన పనులు ఏమీ లేవనటకు యీ రోజు బయటజరిగిన, జరుగుతున్న పోరాటాలే నిదర్శనం. ముఖ్యంగా 17 foundation stones వేయుటకు కోట్లు ఖర్చుపెట్టి పరిపాలన చేసే ప్రభుత్వం అక్కరలేదు. ఏ ఒక్కరైనా చేయగలరు. ఇంక యిండ్లు సంగతి. పెద్ద పెద్ద కంట్రాక్టర్లకు యిచ్చినాగాని - సరే కంట్రాక్టరుల మంచిచెడ్డలలోనికి పోవడంలేదు - అన్ని బిల్డింగ్సు కట్టడం ఆంధ్ర ప్రభుత్వం సాధించిన ఘన విజయాలక్రింద ప్రదర్శించడం సరికాదని నా వుద్దేశం. బిల్డింగ్సు కట్టడం మహత్తరమైన కార్యంకాదని చెప్పి నేను అనుకుంటున్నాను. ప్రభుత్వం ముఖ్యంగా యీ శాసన సభకు బాధ్యులు అనుకుంటున్నాం. వారు రాజ్యాంగ చట్టం గురించి చెబుతారు పెద్ద పెద్ద వ్యాఖ్యానాలు. ఈ శాసనసభ చేసిన తీర్మానాలకు ప్రభుత్వంలో ఏమైనా విలువవున్నదా అని నా ప్రశ్న. శాసనసభ ప్రజలయొక్క అనేక కోర్కెలను గురించి కొన్ని తీర్మానాలు చేసివున్నది. ఆ తీర్మానాలను ప్రజల సమస్యల పరిష్కారం అయే పద్ధతిలో కాకుండా ప్రభుత్వం వానిని వ్యతిరేకిస్తూ ప్రవర్తించిందని నేను గుర్తు చేస్తున్నాను. ముఖ్యంగా మద్యపాన నిషేధంమీద శాసనసభ ఒక తీర్మానం చేసినపుడు - ఆ తీర్మానం మే 27 తారీకున చేసినది - మన ప్రభుత్వం, మంత్రివర్యులు అనాడు దానిని గురించి యీసడింపుగా మాట్లాడడమే కాకుండా ఆతరువాత దానిని అమలుపరచడానికి రాజ్యాంగచట్టం రీత్యా ప్రజాస్వామికం రీత్యా విద్యుక్త ధర్మమే అయినప్పటికీ - విలువ యివ్వకుండా యిక్కడవున్న 140 మంది ప్రజాప్రతినిధులు pass చేసిన తీర్మానం అమలులోనికి తీసుకురాక పోవడం ప్రజాస్వామికమేనా అని అడుగుతున్నాను. ఇక బంజర్ల విషయం తీసుకుందాము.

(At this stage the Deputy Speaker occupied the chair).

తరువాత బంజరు భూములను పేదలకు ఉచితంగా పంచాలనే టటు వంటి ఒక తీర్మానం పాస్ చేసినటువంటి విషయం అందరికితెలుసు. ఆరోజు ఆ తీర్మానాన్ని అందరు అంగీకరించారనే అనుకొన్నాము. కాని ఆ తీర్మానమును అమలుజరుపకుండా, దాని స్థానే మరొక తీర్మానమును, మరొక

పద్ధతిలో ఉమలుపరచడం అనేది జరుగుతున్నది. ప్రజాస్వామికము చాలా మూ స్తీభవించిన ఎవంటి కాంగ్రెసుపార్టీ ప్రభుత్వాన్ని నడిపిస్తున్నదని చాలా గర్విస్తున్నారు. కాని జరుగుతున్నదేమి? ఆంధ్ర శాసనసభ చేసిన తీర్మానాలను వెంటకు పెట్టడి ఈ ఆంధ్ర రాష్ట్రములో ఉన్నటువంటి కాంగ్రెసు పార్టీ pass చేసినటువంటి తీర్మానాలు అమలుకు వస్తున్నాయి శాసనసభ చేసినటువంటి తీర్మానానికి విరుద్ధంగా కాంగ్రెసు పార్టీ నిరంకుశవిధంగా చేసిన తీర్మానాలను అమలుపరుపడానికి ఈ ప్రభుత్వము పూనుకొన్నది. ఈ ప్రభుత్వము కాంగ్రెసు పార్టీకి బాధ్యత వహిస్తున్నదేకాని, ప్రజలకు బాధ్యత వహించడంలేదు. పీరిసిభావమెటువంటిదో ప్రజలకు బాగా అర్థ మవుతూంది. మద్యపాన నిషేధం గురించి ప్రకాశంగారి నైఖరేమో తెలుసును. విశ్వనాథంగారి నైఖరి తెలుసును, దానికి కమిటీ వేసినప్పుడు వారి నైఖరేమో తెలుసును, కమిటి రిపోర్టు ఇచ్చినతరువాత కూడ వారి నైఖరితెలుసును. కాని, కమ్యూనిస్టులతో కలవద్దండీ, కలిస్తే వారు మింగేస్తారని వరదాచారిగారు చెప్పుతున్నారు. అంతటి సామర్థ్యము మాకు లేదని చెప్పుతున్నాను. సిద్ధాంతాలను మరచిపోయేవరకు ప్రకాశంగారిని మింగివేసినది వరదాచారిగారి పార్టీయేనని గుర్తుకు తెస్తున్నాను. నాకు సిద్ధాంతాలేవి లేవని నిన్ననే ప్రకాశం పంతులుగారు సెలవిచ్చారు. అందరు మనుష్యులను, అన్ని పార్టీలను, అన్ని సిద్ధాంతాలను మింగివేసినది తమ పార్టీవారేనని వారికి తెలియజేస్తున్నాను. తమ నిరంకుశమైనటువంటి పద్ధతిలో తమ పార్టీ తీర్మానాలను అమలు జరుపుకూ, శాసనసభ చేసిన తీర్మానాలను త్రోసిపుచ్చడ మనేటటువంటిది ఈ ప్రభుత్వము చేస్తున్నది. పేదలకు బంజరు భూము లివ్వాలనే శాసనసభయొక్క తీర్మానమును లెక్కచేయకి ముందు రాజకీయ బాధితులకు భూములిచ్చి మీరు కదలండని కాంగ్రెసు పార్టీ కోటిరెడ్డిగారికి హుకుం జారీచేసింది. ఎవరి తీర్మానం అమలులోకివచ్చింది? ప్రజల తీర్మానంకాదు, శాసనసభ తీర్మానంకాదు, బంజరు భూములను పేదలకు పంచిపెట్టవలెనని ఈనాడు శాసనసభ చేసిన తీర్మానమేకాదు. గత 2 సంవత్సరములుగా మద్రాసు రాష్ట్రములో రాజగోపాలాచారిగారి ప్రభుత్వంలో ఈవిషయం గురించి చాలా అందోళన జరుగుతూవచ్చింది. ఇది గమనించి రాజగోపాలాచారిగారు 1951 లో మిగిలినటువంటి రాజకీయ బాధితులకు భూములివ్వబడవు అని ఒక order పాస్‌చేయడం జరిగింది. కాని మన ప్రకాశం పంతులుగారి ప్రభుత్వం

పుణ్యమూ అంటూ, ఈ సంవత్సరకాలంలో ఆ బుట్టదాఖలా అయిన ఓటీషన్లు పైకివచ్చాయి? ఎవరికి వ్యతిరేకంగా వచ్చాయి? పేదలకు వ్యతిరేకంగా, ఏది సంవత్సరాలు, ఏ సంవత్సరాలు శివాయి జమ భూములను చేసుకొన్నటువంటి వాళ్ళకు వ్యతిరేకంగా తీర్మానాలు అమలుజరిగాయి. అవిధమైన తీర్మానాలు ఎవరుచేశారు. కాంగ్రెసుపార్టీ చేసింది. శాసనసభ చేసిన తీర్మానానికి వ్యతిరేకంగా వ్యవసాయ కూలీల పిటీషనులు బుట్టదాఖలు అయిసవి. రాజకీయబాధితులకు భూములివ్వాలి అనేటటువంటి తీర్మానం అమలులోకి వచ్చింది. కాంగ్రెసుపార్టీ అనిధంగా తీర్మానంచేసిన మూడు రోజులలో ఈ విషయంగురించి ఒక Special Officer ను ఈ ప్రభుత్వము వేసింది అనేవిషయం మీ గుర్తుకు తీసుకువస్తున్నాను. ఇనాం రైతుల హక్కు-లు నిలుపవలసిందని కొందరు సత్యాగ్రహాలు చేస్తే, ప్రభుత్వము గుర్తించకపోయినా, మేము గుర్తిస్తామని, కాంగ్రెసుపార్టీ గుర్తిస్తుందని, వాళ్ళకు కావలసిన సహాయంచేస్తామని కాంగ్రెసుపార్టీ ఒక తీర్మానాన్ని బయటపెట్టారు. దానిని విశ్వసించినటువంటి వాళ్లుకూడ ఉన్నారు. కాని దురదృష్టవశాత్తు ఆ తీర్మానంమాత్రం ఆనాటికి అమలుకు రాలేదు. కాని ఒక Special Officer ను వేసి, వెంటనే రాజకీయ బాధితులకు భూములివ్వాలనే తీర్మానం అమలుకు వచ్చింది. అంటే ఇటువంటి ప్రజాస్వామికము గురించి ఎవరైనా గొప్పగా చెప్పుకొంటున్నారంటే వరదాచారిగారే చెప్పుకోవాలిగాని, ఇంకెవరు చెప్పుకోలేరని చెప్పుచున్నాను. అటువంటప్పుడు రష్యాలో ఏదో జరుగుతుందని, చైనాలో ఏదో జరుగుతూందని, చెప్పుతూ, మన కుండ్ల యెదుట ఏమిజరుగుతూందో గమనించక పోవడం జరుగుతూంది. అది చేస్తున్నాము, ఇది చేస్తున్నాము అని వట్టి వ్యాఖ్యానాలు చేస్తూంటే ప్రయోజనంలేదు. శాసనసభ తీర్మానాన్ని ధిక్కరించినటువంటి దానిని వ్యతిరేకించినటువంటి ఈ ప్రభుత్వానికి ఇక్కడ ఉండడానికి అర్హతలేదు అని మనవిచేస్తున్నాను. అంతేకాదు, ఈ ప్రభుత్వము తమ విద్యుక్తధర్మాన్ని నిర్వహించుకుంటే, కాంగ్రెసుయొక్క నిరంకుశవిధానాన్ని అమలుజరుపుతూ, ఆవిధానాన్ని రక్షించడానికి, ప్రజలమీద తుపాకీలువేసి, లాటీలువేసి, జైళ్ళకువేసి, ఇటువంటి నిర్బంధ విధానాన్ని ప్రయోగిస్తున్నదని మనవిచేస్తున్నాను. ఒక కాంగ్రెసు పార్టీయే చాలా ప్రజాస్వామిక పార్టీ అని ప్రజా సోషలిస్టు పార్టీని జైళ్ళలోపెట్టింది. కృషీకార్ లోక్ పార్టీని జైళ్ళలో పెట్టింది. కమ్యూనిస్టు పార్టీని జైళ్ళలో

పెట్టింది. మామూలుగా కిలన్డండి, మామూళ్ళని ఒకొక్కరిని మింగుతూవుంటాము అప్పట్లోగా పరదాచాటుగా వారి విధానము ఉన్నది ఒక సంవత్సరం కాలంలో మూడు చార్జీలను పెంచేసింది ఈ మూడు చార్జీలు చాలా వ్యత్యాసం ఉన్నది. అటువంటప్పుడు ఈ మూడు చార్జీలను ఒకేసారైనాటువంటి నిర్బంధ విద్యానాశకి ఎంతగా గురిచేయనలసి వచ్చిందని ఒకసారి ఆలోచించి నట్లైతే, ఈ నిరంకుశవిధాన మెటువంటిదో స్పష్టంగా బోధపడుతుందని నేను మీకు గుర్తు చేస్తున్నాను. కొంతమంది స్వార్థపరులు నాకు వృత్తి పోయింది, నాకు వృత్తి చూపండి అని సత్యాగ్రహంచేస్తూ నేను జైలులో ఉండినారు, నాకు భూమి ఇవ్వండి అంటూ ప్రాయోపవేశాలు చేస్తే, అటువంటివారికి సహాయం చేయడం వీరి విధానం. అటువంటివారు చేసేదే సత్యాగ్రహ మనబడుతుంది. కాని వృత్తికోసమై పాటుబడుతున్నటువంటి మాజీ కల్లుగీతగాళ్లు, స్వయముగా పది ఏళ్ళుగా, 5 ఏళ్ళుగా సాగుచేస్తున్నటువంటి వ్యవసాయ కూలీలు, మేము దున్నే భూమి మాకే దక్కాలి అని కోరడం, దానికోసం పోట్లాడడం, దానికోసం సత్యాగ్రహం చేయడం, ఇది సత్యాగ్రహం కాదని, ఏదో దురాగ్రహమని, మరేదో ఆగ్రహమని వ్యాఖ్యానాలు చేస్తున్నారు. ఇటువంటి సత్యాగ్రహాలు ఎవరుచేస్తున్నారు? కమ్యూనిస్టులు కాదు. సామాన్య ప్రజాసీకమే. మాజీ కల్లుగీతగాళ్లు కమ్యూనిస్టు పార్టీకి చెందినవారు కాదు. వందలకొలది వేలకొలది జనం సామాన్యజనం తమ వృత్తికోసం సత్యాగ్రహం చేస్తూంది. వారు రాజకీయ చైతన్యం ఉన్నటువంటివాళ్ళు కాదు. తమ వృత్తికోసం పోట్లాడుతున్నారు. ఇటువంటివారిని ఇంత హింసకు గురిచేసి, వీరికి వ్యతిరేకంగా కాంగ్రెసుపార్టీ తీర్మానాన్ని ప్రభుత్వము సమర్థించింది. దానిని అమలు జరిపింది. వారి అనుచరులకు, కావలసినవాళ్ళకు సహాయంచేసింది. ప్రజల యొక్క న్యాయమైన, ధర్మమైన హక్కులను కాలదన్ని వాళ్ళను జైళ్ళ పాలుచేసి, నానా హింసలు పెట్టేందుకేనా ఈ విధానాన్ని అమలు జరుపుతున్నదని అడుగుతున్నాను. ఒక సంవత్సరకాలంలో అనేక వేలమందిని జైళ్ళలో పెట్టి, అనేక దుర్భరమైన బాధలకు గురిచేసినటువంటి ప్రభుత్వాన్ని ప్రజలుగాని, ఇంకెవరుగాని support చేయడమనేది సాధ్యం కాదు అని మనవిచేస్తున్నాను. ఈ విధంగా తమ నిరంకుశ విధానాన్ని ఈ పద్ధతిలో అమలుజరుపుతున్నారు. ఈవేళ, కోర్టులలో ఈ కేసులలో ఎంత వరకు న్యాయం జరుగుతున్నదో ఆలోచించండి. అక్కడ తప్పుడు సాక్షు

లను తెప్పించుకొని ఏవిధంగా చేస్తున్నారో బహుశా సంజీవరెడ్డిగారికి తెలియకపోవచ్చు. ఈ కోర్టులలో తప్పుడు సాక్ష్యాలు ఇచ్చేటటువంటి permanent సాక్షులు ఉన్నారు. ఎప్పటికప్పుడు తప్పుడు సాక్ష్యాలు చెప్పేవారుకాదు. అటువంటి వారు lawyer ప్రశ్నలు వేసినపుడు తికమక లవుతారు. ఈ permanent సాక్షులు పోలీసువాళ్ల వెంటఉండి, వాళ్లు ఎట్లు చెప్పాలంటే అట్లు చెప్పేటటువంటి వాళ్ళుగా ఉంటారు. అది సామాన్య ప్రజలకు సాధ్యంకాదు. ఈవిధమైనటువంటి నిర్బంధ విధానం ఎవరికి అనుకూలంగా, ఎవరికి వ్యతిరేకంగా జరుగుతున్నదంటే, భూస్వాములకు అనుకూలంగాను, పేదలకు వ్యతిరేకంగాను జరుగుతూవస్తోంది. ఉదాహరణకు, సంజీవరెడ్డిగారిని ఓడించిన నిడ్రోజకవర్గంలో వారి మాతృభూమిలోనే, 15 కేసులలో, 166 మందికి సంబంధించినట్టివి, ఒక కేసులో జరిమానాపడింది. మిగతా కేసులన్నీ పనికిమాలినవని కొట్టివేశారు. ఇది గమనించినట్లైతే, ప్రభుత్వము ఎవరిపక్షములో ఉన్నది ఏవిధాన మవలంబిస్తున్నది అర్థమవుతుంది. ఈ 166 మందిని ఒక సంవత్సరంపాటో ఆరు నెలలపాటో కొన్ని పందలమైళ్లు నడిపించి, వారి వృత్తులను నాశనంచేసి, వారిని నానాబాధలకు గురిచేశారంటే, ఈ కోర్టులలో ఎంత న్యాయం జరుగుతూందో ఆలోచించమని కోరుతున్నాను.

మొత్తం అనంతపురం జిల్లాలోనే 450 మందిపైన 45 కేసులు పెడితే ఒక్క నాలుగు కేసుల్లో మాత్రం వారికి జరిమానా విధించడంజరిగింది. ఆనాలుగు కేసుల్లో మాత్రమే జరిమానా బడి మిగతా కేసులు అన్నీ కొట్టివేయబడినాయి. అవి అన్నీ తప్పుడు కేసులని చెప్పి కొట్టివేయబడినవి. ఇది గత సంవత్సరంలో జరిగినటువంటిది. ఇటువంటి పరిస్థితులు కనుక మనం తీసుకున్నట్లైతే, ఈ నిర్బంధవిధానమును ఎవరితరపున అమలుజరుపు తోంది ఈ ప్రభుత్వం అనంటే భూస్వాముల తరపున అమలుజరుపుతోంది. ఇంక ఈ ప్రభుత్వం అనుసరించేవన్నీ నిర్బంధవిధానాలే ? ప్రభుత్వం ఈ నిర్బంధవిధానాలను అమలుజరిపించడానికి అనేక ఉదాహరణలున్నాయి. కాని అన్నిటిలోకి పోవడానికి నాకు సైములేదు. ఇటువంటి నిర్బంధ విధానాన్ని అమలుజరిపినటువంటి ప్రభుత్వాన్ని ఎవరైనా support చేయడం చాలా దుర్భరమైనవిషయం. ఏటికొప్పాకలో, ఇప్పుడే మన మిత్రులు దీనిపై ఒక adjournment motion ఇచ్చారు. అక్కడ 2 వందలమందికి పైగా కార్మికులను జైల్లోపెట్టారు. ఆ రెండువందల

మంది కార్మికులపైనకూడా తీవ్రంగా లాఠీఛార్జిచేశారు. అక్కడ యజమానులకు, కార్మికులకు వచ్చిన తగాదా సందర్భంలో Management వారు కార్మికసంఘం ఒక agreement కు వచ్చారు. ఆ agreement ను అమలుజరుపకుండా ఆ management త్రోసిపుచ్చింది. అప్పుడు ప్రభుత్వ పోలీసులుపోయి ఎవరి పక్షాన నిలబడ్డారు? ఆ agreement ను అన్యాయంగా త్రోసిపుచ్చినటువంటి management పక్షాన నిలబడ్డారు. ఎవరు? ప్రభుత్వం? ఏ ప్రభుత్వం? ఈ ప్రభుత్వం. ప్రజాస్వామిక ప్రభుత్వం. ఈ ప్రభుత్వం ఆకార్మికులను అన్యాయంగా నానా హింసలు పెట్టడం జరుగుతోంది. కార్మికులు, యజమానులు అంగీకరించిన agreement ను అన్యాయంగా త్రోసిపుచ్చినటువంటి management పక్షాన ప్రభుత్వ పోలీసులు నిలబడ్డారు.

Sri Raja Sagi Suryanarayana Raju:—తమరు ఏటికొప్పాకలో మొత్తంమీద కార్మికులకు అన్యాయం జరిగిందని మీరు సెలవిచ్చారు. ఈ సందర్భంలో అక్కడకువచ్చిన ఉద్యోగస్తులు, మీరుచేసింది బేసబబుగానే ఉందనిచెప్పినారు.

Deputy speaker.—That is not a point of order.

Sri M. Hanumantha Rao:— కనుక ఈ నిర్బంధ విధానానికి చాలా ఉదాహరణ లున్నాయి. గవర్నరుగారి ఉపన్యాసంలో ఒక ప్రత్యేకమైన ఉదాహరణ ఉంది. అదేమిటంటే ప్రజలు పోలీసులుకూడా చాలా సన్నిహితంగా ఉంటున్నారని. దీనినిచూస్తే నాకొక విషయం ఇదివరకు చదువుకున్నది జ్ఞాపకం వచ్చింది. దీనిని ఇంగ్లీషులో cruel joke అంటారు. దీనిని తెలుగులో ఏమంటారో తెలియదు. విషాదకరమైన ఘట్టము అని అంటారనుకుంటాను. ఇది మనకు cruel joke తప్ప వేరొకటికాదు. ఇందుకు మన 1st October నే ఒక ఉదాహరణగా తీసుకుందాము. అక్టోబరు 1 వ తేదీని ఉదాహరణగా తీసుకుంటే ప్రభుత్వంయొక్క నిర్బంధవిధానం బోధపడుతుంది. అక్టోబరు 1 వ తేదీని ప్రభుత్వం ఒక పోలీస్ ఉద్యోగస్తుని సత్కరించారు. ఈ అక్టోబరు 1 వ తేదీని మనం ఒక ఉదాహరణము తీసుకుంటే, ఈ ప్రభుత్వం చేతిలో ఎటువంటివారికి సత్కారం జరుగుతోందో తెలుస్తుంది. మనం

విశాలాంధ్ర కావాలని కోరుతున్నాంకదూ! అక్టోబరు ఒకటవ తేదీన ఒక పోలీసు ఉద్యోగస్తుని ఈ ప్రభుత్వం సత్కరించింది. నల్గొండ జిల్లాలో, 51 వ సంవత్సరంలో, terrorist లని 240 మందిని చంపి, 280 మందిని అరెస్టుచేసి వందలకొలది అక్రమాలను, హత్యలను చేసివచ్చినటువంటి ఒక పోలీస్ ఉద్యోగస్తునికి అక్టోబరు 1 వ తేదీనాడు President Medal యిచ్చారు. చాలా అహింసా medal ఇది. అహింసా medal ను ప్రెసిడెంట్ గారి పేరుతో ఇక్కడ మన గవర్నరుగారు అక్టోబరు 1 వ తేదీని యివ్వటంఅంటే, ఇటువంటి పోలీస్ ఉద్యోగస్తులను సత్కరించిందంటే ప్రభుత్వం ఈ నిర్బంధ విధానాన్ని గుర్తించి దానికోసం ప్రభుత్వం పాటుపడుతున్నదన్నమాట. ఎవరికి ప్రభుత్వంవారి చేతిలో సత్కారం జరుగుతున్నదో అర్థం చెసుకోవచ్చు. ఈ పోలీస్ ఉద్యోగస్తులు ఇక్కడి నుంచి అక్కడికి పోయినవారు. ఇక్కడనుంచి పోయినటువంటివారిలో ముఖ్యంగా పోలీసు ఉద్యోగస్తులు తెలంగాణాలో జరిపినటువంటి అత్యాచారాల మూలకంగానే అచ్చటివారు విశాలాంధ్ర ఉద్యమమునకు వ్యతిరేకంగా ఆందోళన సాగించారు. ఈఉద్యోగులు తెలంగాణాలో చాలా హింసాకాండలు, అక్రమాలు జరిపారు. వారు చేసిన ఈ అత్యాచారాలమూలకంగా తెలంగాణాప్రజలు, ఆంధ్రదేశంతోటి కలవబోమని ముల్కీ ఉద్యమాన్ని, విశాలాంధ్రకు వ్యతిరేక ఉద్యమాన్ని సాగించారు. వాళ్ళకు మీరు ప్రజాస్వామిక పక్షాలతో చేరుతున్నారుకాని, మీరు ఆ ఉద్యోగస్తులతో మీరు చేరబోవడంలేదని, ఆంధ్రదేశ ప్రజానీకంతోనే మీరు కలుస్తున్నారని వారికి నచ్చచెప్పవలసివస్తోంది. ఈ పోలీసు ఉద్యోగస్తులు అచట చేసిన అత్యాచారాలమూలకంగానే వారు ముందుకువచ్చి మాకు విశాలాంధ్ర వద్దు, మేము ఆంధ్ర ప్రజానీకంతో కలవబోము అని చెప్తున్నారు. ఈవిధంగా ఒకవైపున విశాలాంధ్ర ఏర్పడాలి, అందుకు ప్రజాస్వామికపక్షాలు అన్నీ కలవాలి అని చెపుతూ, రెండవవైపున వాళ్ళను హింసించడానికి, ప్రయత్నిస్తున్నారు. ఉదాహరణకు నల్గొండ జిల్లాలో హింసాకృత్యాలు సాగించినటువంటి ఆయనను సత్కరించారు ఈ ప్రభుత్వం. మనవాళ్లు చెప్పారు terrorists అని, కాని terrorists కాదువాళ్లు. Terrorists ను చంపి ఆవిధంగా మనం ఎపుడూ చెడుమార్గాలను అణచడానికి చెడుమార్గాలనే ఉపయోగించకూడదు, చెడుమార్గా

లను మంచిలనంతోచె మార్చాలని, అది సక్రమమైనదని మనం నిరంతరం కబుర్లు పెంటూంటాం. హామీలు పింటూంటాం, కాని ఇది తీవ్రమైన అహింసాసిద్ధాంతం. ఇదితప్ప మరొకటి కిప్పడ్డంలేదు. కాని, గవర్నర్‌గారు అక్టోబర్ 1 వ తేదీన చేసిన ఉపన్యాసమును మీకు గుర్తు చేస్తున్నాను. అటువంటినారుకూడ అక్రమానికి పూనుకోవడమనేటటు వంటిది చాలా విచారకరమైన విషయం.

పోతే వరదాచార్యులుగారు ఇంకొకటికూడా చెప్తున్నారు. గవర్నమెంట్ ఉద్యోగస్తులు, పాపం వాళ్లు demoralise అయిపోతున్నారని, ఇన్ని పార్టీలు వారి కార్యక్రమాల్లో కలుగజేసుకుంటూ ఎప్పటి కప్పుడు, ప్రజాసోషలిస్టుపార్టీ, ప్రజాపార్టీ, కృషీకార్ లోక్‌పార్టీ, మరొకటి కమ్యూనిస్టుపార్టీ, ఇవన్నీకూడా గందరగోళం పెడుతుంటే వాళ్లు తికమకలుపడి demoralise ఐపోతున్నారు అని వారన్నారు. Services demoralise అయిపోతున్నమాట వాస్తవం. ఇదివరకు T. N. Venkata Subba Reddy గారుకూడా దీనిని గురించి గుర్తుచేశా రందరికీ. వారు ఇపుడు ఏమిచెప్తారో నాకు తెలియదు కాని, వారు అప్పుడు గుర్తుచేశారు. Service Commission ని by pass చేసి ఇతర Departments అన్నిటిలోను సీనియారిటీని by pass చేసి మొరికి హితులై నటువంటి, పున్నిహితులై నటువంటి బంధువులో, స్నేహితులో, మిత్రులబిడ్డలో నాకు తెలియదుకాని, ఎవరైనా సరే ఎపుడైతే ఒకవిధమైన, న్యాయమైన, సక్రమమైనటువంటి పంథాను ప్రక్కకు నెట్టి సీనియారిటీని by pass చేసి ఇంకొక్కని తీసుకువచ్చి Service Commission recommendation ను ప్రక్కకునెట్టి దానితో నిమిత్తం లేకుండా ఇష్టం వచ్చినట్లుగా తీసుకువచ్చి ఉద్యోగస్తులను వేసినటువంటి ఉదాహరణలు అనేకం Assembly వేదికనుంచే, ఇదివరకే వెల్లడైనాయి. ఇప్పుడు యింకా చెప్పగలం. అటువంటివి అన్నీకూడా జరుగుతూ ఉంటే ఉద్యోగులు demoralise అయిపోతున్నారు. ప్రకాశం పంతులుగారి మనస్సులో ఎన్నో భావాలున్నాయి. కాని అవి అమలులోకి రాకుండా కాంగ్రెస్‌పార్టీ చెప్పిందే అమలులోకి వచ్చి తీరుతుంది. ఎందుకని? ఈ మంత్రివర్గం పోతుంది కనుక.

"కాంగ్రెస్‌పార్టీని అనుసరించి ఉంటేనే మనకు ఉపయోగం," "కమ్యూనిస్టుపార్టీ వాళ్లు న్యాయంకోసం నిలబడ్డారే మేము వాళ్ల మీద తీవ్రమైనటువంటి చర్య తీసుకోబోతున్నాము, నిషేధించబోతున్నాము, వెనుక నిషేధించినపుడు చెప్పుకున్నదెవరితో? ఈరోజు నిషేధించితే మనకు హద్దేమిటి?" అనిచెప్పి మంత్రి తిమ్మారెడ్డిగారు అన్నారు పాపం గతంలో. వారిపాట్లు మనకు తెలుసు. ఆయన ఆవిధంగా ఉపన్యాసం ఇచ్చారుట. కొంచెం silly గా మాట్లాడుతారనిచెప్పి అనుకొందాము. ఉప ముఖ్యమంత్రిగారు, కమ్యూనిస్టులను arrest చేసి ఉండేవాళ్ళమే, కాని no confidence motion మూలకంగా arrest చేయలేదు అన్నారుట. ఎందుకని కమ్యూనిస్టుపార్టీని arrest చేయడం? అలాకాక, ప్రజాస్వామి కాన్ని కాలదన్నినవారిని ఎవరినైనా జైల్లోఉంచాలి అనేట్లైతే ఈనాడు Treasury Bench అంతా జైల్లోఉండాలి. కారణంఏమిటి? ప్రజాస్వామి కాన్ని ధిక్కరించింది ఎవరు? న్యాయమైనటువంటి, శాసనసభ pass చేసినటువంటితీర్మానాన్నిధిక్కరించిందెవరు? సంజీవరెడ్డిగారు దానిని తూలనాడి ఆ మర్నాడే ఆవిధంగా ధిక్కరించారు, ఉపన్యాసం యిచ్చారు. ప్రకాశం పంతులుగారు అంతవరకు వారిమీద పెట్టుకున్న ఆశలన్నిటినీ త్రోసిపుచ్చి కాంగ్రెస్‌పార్టీచేసిన తీర్మానాన్ని పట్టుపట్టి ఈ ప్రభుత్వంఅంతటిచేత ధిక్కరింపచేశారు. కాబట్టి అటువంటివారు, కల్లుగీత సత్యాగ్రహములను వీరు ప్రోత్సహించారు, వారు ప్రోత్సహించారు, వాళ్ళను arrest చేయాలి, వాళ్ళను జైల్లోపెట్టాలి?అన్నారు. మేము M.L.A. లం; మాకు హక్కు ఉన్నది. ప్రజలు మాకు హక్కుయిచ్చారు. ఇక్కడకువచ్చి మెజారిటీతో తీర్మానాన్ని పాస్ చేశాము. దానిని అమలులో పెట్టమంటే పెట్టడంలేదు. అటువంటివాళ్లు దానిని అమలు జరపడం మాకు చేతకాదని గద్దెదిగి వెళ్ళిపోవాలి. లేకపోయినట్లైతే దానిని అమలు జరపాలి. అందుకు ధిక్కరించినటువంటివాళ్ళను జైల్లో పెట్టవలసిందిపోయి ఆరోజున శాసనసభ pass చేసిన తీర్మానాన్ని అమలుజరపాలి అని గగ్గోలుపెడుతున్న ప్రజానీకాన్ని తీసుకుపోయి జైల్లోపెట్టి ఇది ప్రజాస్వామికమని చెప్పుకోవటంటే ఇది పట్టి కలలోనిమాట. వారిని నమ్మించి తగినటువంటిదికాని, న్యాయమై

టువంటిదికాని, ఇది ప్రజలను ఆమోదింపజేసి చెప్పేటటువంటి మాట మాత్రం కాదు అని గౌరవాచార్యులుగారిని హెచ్చరిస్తున్నాను.

"పోతే గవర్నర్ గారు చేసినటువంటి ఉపన్యాసంలో అనేక considerations ఉన్నాయి. అనేక committee లు ఉన్నాయి. చాలా కమిటీలను వేశారు. అనేకమైన considerations చేశారు. దాని అంతటిలోకి ఏమి కనబడుతున్నది? పక్షపాతం తప్ప మరొకటి కన్పించడం లేదు. ప్రజాస్వామిక పక్షాలలోకల్లా ఒకటేపక్షం ప్రజలకు అందరికీ చాలా శరణ్యమనిచెప్పి అనుకుంటున్నాను. 40 మంది కమ్యూనిస్టుపార్టీవాళ్లు ఉన్నారు. ప్రభుత్వ పక్షాలతో సమానమైనటువంటిది, నువ్వా, నేనా అని చెప్పగలిగిన పార్టీగా ప్రతిపక్షములో కమ్యూనిస్టుపార్టీ ఇక్కడ కూర్చున్నది.

ఎప్పుడూ ఒకటి రెండు ఓట్ల తేడాకంటె ఎక్కువ లేదు. ఒకసారి ప్రభుత్వం నెగ్గితే, రెండవసారి ప్రతిపక్షం నెగ్గి ప్రభుత్వం వారు రాజీనామా యివ్వకపోయినప్పటికీ- నెగ్గటం లేదు. ఒకసారి ప్రభుత్వం గెలిస్తే మరోసారి ప్రతిపక్షం గెలుస్తోంది. ఇది ఒక సంవత్సరంనుంచీ జరుగుతున్నటువంటి కథే.

Sri T. Nagi Reddi:— శ్రీ హనుమంతరావుగారు extra గా తీసుకొంటున్న time మేము తగ్గించుకుంటాము. Extra గా ఇతర పార్టీల వారు time తీసుకుంటే అదేవిధంగా చేయండి. ఏదైనా ఒకసారి ఒక పార్టీతరపున మాట్లాడినప్పుడు ఎక్కువ time కావాలనుకొన్నప్పుడు, ఆ పార్టీవాళ్లులేచి మా time మేము పోగొట్టుకోడానికి సిద్ధంగా ఉన్నాం అని చెప్పే సాంప్రదాయం ఉంది. మా పార్టీనుంచి పోగొట్టుకోడానికి నేను సిద్ధమే.

Sri G. Nagabhushanam:—Let there be no bargaining in the Assembly.

Dy. Speaker:—మీకు 10 నిమిషాలు ఉంది.

Sri T. Nagi Reddi:—నేను ఇంకా ఎక్కువ తీసివేయడానికి సిద్ధం.

Sri M. Hanumantha Rao:—ఉపాధ్యక్షా! ఈ పరిస్థితులలో కమిటీలు వేయడంలో జరిగిన పక్షపాతబుద్ధికి మితంలేదని నేను మనవి

చేస్తున్నాను. ఈ శాసనసభనుంచి వేయాలని తీర్మానించిన కమిటీ లలో తప్ప మిగతా అన్ని కమిటీలలో వారి ఇష్టములను వేసుకుంటున్నారు. ఇప్పటికి కావలసినన్ని కమిటీలను వేశారు. ఆ కమిటీలకు ఉన్నవిలువ ఎంతయ్యా అంటే, డబ్బుఖర్చు ఏమీలేదని, సంజీవరెడ్డిగారి మాటలనుబట్టి అర్థంచేసుకోడం ఎవరికైనాకద్దు. ఈ సంజీవరెడ్డిగారు చెప్పిన మాట లేమంటే - కమిటీలను వేస్తాం, చాలా కమిటీలను వేస్తాం, ఇవన్నీ చెప్పినట్లు వినాలని ఏముంది అన్నారు. మద్యపాన నిషేధాన్ని గురించి విచారించ డానికి వేసిన కమిటీ వారి verdict ఏదో ఇవ్వనే ఇచ్చారు. ఇటువంటి పరిస్థితులలో ఏ కమిటీలో అయినా, ఇవన్నీ సలహా కమిటీలనుకుందాం, ప్రతిపక్షానికి తగిన ప్రాతినిధ్యం ఉందా అనుకొంటే ఏమీలేదు. అనేక కమిటీలు, 40 ఉన్నా, ఎక్కడా ప్రతిపక్షానికి కమిటీలలో ప్రాతినిధ్యం లేనటువంటివే ఈ కమిటీలన్నీ. తరవాత ఏ ఒకటి రెండు కమిటీలలోనో ప్రతిపక్ష సభ్యులను వేయడం జరిగిందితప్ప, దాదాపు అన్నిటిలోనుకూడా లేకుండా ఉండడం జరిగింది. ఇది గొప్ప ప్రజాస్వామికమని ఇంకోపేరు లేదని చెప్పుకోడమేకాని విశ్వనాధం పంతులుగారు వంటివారు, ఇది కాంగ్రెస్ మంత్రివర్గంకాదు, ఇది మిశ్రమ ప్రభుత్వమని అనుకుందాం అనిచెప్పి సంతృప్తిపడి దానితో ఆవిధంగా కొనసాగుతూ ఉండాలని చెప్పడంకాని, ఇవన్నీకూడా భ్రమలు. ఇక్కడ ఉన్నటువంటిదిట్ట నిరంకుశవిధానం, ఒక పార్టీ నిరంకుశత్వం. దాన్ని అనుసరించి తమ స్నేహితులను, మిత్రులను, వాళ్ళను తీసుకువచ్చి ఇక్కడ కమిటీలలో వేశారు. ముఖ్యంగా అగ్రేరియన్ కమిటీతీసుకుంటే, అదిచాలా ముఖ్యమైన కమిటీఅని తెలుసు. కాంగ్రెస్ మిత్రులు, మేమూ ఆందోళనచేశాం అంటారు reforms కోసం. కాని, అంతకంటె ఎక్కువ ఆందోళన చేస్తున్నవారు ప్రతిపక్ష సభ్యులు. ఆందోళన చేసిన, చేస్తూవచ్చినవాళ్ళను వేయక, అసలు వ్యవసాయం అంటే ఏమిటో తెలియని బాపతును తీసుకువచ్చి ఆకమిటీలో నింపేశారు. తెలిసినటువంటి, ఆందోళన పడుతున్నటువంటి, నిత్యం దానికోసం హోరా హోరీగా పోరాడుతున్న ఈ ప్రతిపక్షంలోనించి ఎంతమందిని వేశారు? ఈ ప్రతిపక్షంనుంచి ఒక్క సభ్యుడుకూడా లేకుండా ఒక అగ్రేరియన్ కమిటీ వేశారు. అయితే దీన్ని ఏమనాలో, పార్టీ నిరంకుశత్వ మనాలో, పక్ష పాతం అనాలో, ఏమిటనాలో ఆలోచించుకోండి. ఇటువంటి పరిస్థితులన్నీ

కూడా విూరు ఆలోచించుకోండి. ఇక్కడ ఉద్యోగస్థులు demoralise అవుతున్నారంటే దొరికారు. అంతా కాంగ్రెసుపార్టీ చెప్పుతున్నట్లు నాగుతున్నది కాబట్టి ప్రభుత్వం ఏనిర్ణయంచేసినా అది అమల్లోకిరాదు. చిత్ర మేమంటే మన కాకాని వెంకటరత్నంగారి లాంటివారి తీర్మానం అమల్లోకి వస్తుంది. తిమ్మారెడ్డిగారు చేసిన ఉపన్యాసంలో ఒత్తిడి హెచ్చుకుండా కమ్యూనిస్టులను బుట్టలో వేసేస్తాం అని చెపితే కాకాని వెంకటరత్నంగారే మనకు అక్కడ కరిణ్యం అని చెప్పి కాకాని వెంకటరత్నంగారికి మొక్కి పట్టుకుంటున్నారు. ఉద్యోగస్తులలో ఇదివరకే corruption పోలేదే అని గోలిపెడుతున్నాం. ఇప్పుడు మంత్రివర్గంలోనే corruption ప్రవేశించినది.

న్యాయంకోసం నిలబడి పనిచేద్దామనుకున్న వాళ్ళను బెదరించడానికి పూనుకోడం జరుగుతోంది. అవేనా మంచిపనులు. అయితే ఫరవాలేదు, చాలా దారుణమైనవిషయం. మునగాల పరగణాకు పోయినప్పుడు కాకాని వెంకటరత్నంగారు ఉపాధ్యాయులను 15 రోజులలో Collector transfer అవుతున్నాడు మీగతి ఏమౌతుందో చూచుకోండని చెప్పిన బెదరింపులు, ఉపన్యాసాలు ఉన్నాయి. ఆలాగే ఫిర్కా, ఫిర్కాలోను గ్రామాలలోను Congress వాదులు చేస్తున్న బెదరింపులు ఉన్నాయి. అందువల్ల ఉద్యోగులు demoralise అవుతారు. న్యాయంకోసం ఎవరైనా నిలబడాలన్నట్లయితే వాళ్లకు దమ్ములులేకుండా పోతున్నాయి అనేది మీ దృష్టికి నేను తీసుకువస్తున్నాను. మాజిస్ట్రేట్ దగ్గరకుపోయి ఫలానావిధంగా సాక్ష్యాలు వేయాలని ఉపముఖ్య మంత్రి సంజీవరెడ్డిగారి లాంటివారు చెబితే వారు ఏమిచేయగలరు. అక్కడి నిజానిజాలు ప్రజలకు తెలుసును కాబట్టి ఒక్కసాక్ష్యం సంపాదించడానికి మంత్రిగారు రావలసి వచ్చింది. మోపిదేవి అనే గ్రామంలో ఒక సాక్ష్యం సంపాదించడానికి ఉప ముఖ్యమంత్రిగారు వెళ్ళి సాక్షీవేసిన ఒక వ్యక్తిని పాపం పన్నానించి వచ్చారంటే ఏమనుకోవాలో ఆలోచించండి. ఈ ఉద్యోగస్తులకు పరువు ప్రతిష్టలు ఎక్కడ నిలబడతాయి? పక్షపాతంతో తప్ప వారు ఎలా ఆలోచించకలుగుతారు? భయభ్రాంతులు తప్ప వాళ్ల బుర్రలలో ఏమిఉంటుందో మనం అర్థంచేసుకోవచ్చు. అందుచేత

demoralise అయిపోతున్నారు. Administration అంతాకూడా ఏకొద్ది మంది స్వలాభంకోసమో, వాళ్లయొక్క బెదిరింపులకోసమో, నడుస్తోంది. అశ్లకు బెదిరింపులకు లొంగివుండే పరిస్థితి తప్ప, న్యాయంకోసం, ధర్మం కోసం నిలబడాలనె ఆశక్తి వాళ్లలో క్షీణించిపోతున్నమాట వాస్తవం. అందుకు మన ప్రభుత్వమే కారణం అని చెపుతున్నాను. ఇటువంటిది మన ప్రభుత్వం. మనకు అనేక సమస్యలుఉన్నాయి. ఈసమస్యలను పరిష్కారం చేయలేకపోయింది. ఏవైనా చేసినట్లైతే అవి దిగజారుతున్నాయి. బంజరు భూముల సమస్యను పరిష్కారం చేస్తాంఅంటే అది దిగజారింది. ఇంకా ఈ రోజున అనేక కలవరాలు వస్తున్నాయి తప్ప, పరిష్కారం చేయడానికి ప్రత్యేక మార్గంలేదు. వందలకొద్ది జైళ్లికుపోయి వారి సమస్యలు గుర్తుచేస్తున్నారు ప్రజలు. అలాగే మద్యనిషేధం విషయంలో అసెంబ్లి నిర్ణయాన్ని కాలదన్నితే అది ఊరుకోదు. దానిని తప్పని సరిగా ఈ ప్రభుత్వంచేత అమలుజరిపిస్తాం. దీన్ని తోసిపుచ్చి అయినా ఈ ప్రభుత్వాన్ని నిలద్రొక్కకుందాం అని చూస్తున్నారు. మనకు అనేక ప్రాజెక్టులు ఉన్నాయి. 17 foundation stones వేశారు. పెద్ద ప్రాజెక్టు ఇంతవరకు ఒకటీ లేదు. మేము దానికి ఒక పరిష్కార మార్గం సూచించాము. దాని వివరాలలోనికి నేనుపోను. మనం ఏమీ బాధ తీసుకోక్కరలేదని చెప్పిన ఉపన్యాసాలు మీరు వినే ఉంటారు. ఏమిటి ఇంతవరకు పరిష్కారం అయింది? ఒకదానికీకూడా నామకరణం లేదనే విషయం నేను మీ దృష్టికి తీసుకువస్తున్నాను ఆలోచించి ఇటు వంటి పరిస్థితులలో ఈ ప్రభుత్వాన్ని support చేయవలసిన అవసరం కాని, support చేస్తే ఈరాష్ట్రం బాగుపడే పరిస్థితిగాని లేదని నేను మనవి చేస్తున్నాను. గవర్నరు ఎంత ఉపన్యాసం చేసిన, record ఉపన్యానం చేసినా...

The Hon. Sri N. Sanjeeva Reddi:—Major Projects గురించి ఏదో మార్గం చూపించాము అని చెప్పారు, అదేమిటండి?

Sri M. Hanumantha Rao:—కమ్యూనిస్టు పార్టీ ఆంధ్రరాష్ట్రం వచ్చేముందే ఒక ప్రాజెక్టు చెప్పి దానికోసం చాలా ప్రచారం చేస్తున్నది. నందికొండ ప్రాజెక్టు చాలా పెద్ద ప్రాజెక్టు. దాదాపు చాలామంది దానికి సుముఖత చూపారు. దీనికోసం కేంద్ర ప్రభుత్వంతో పోరాడాం. మనకు

ఏటేటా 5 కోట్ల రూపాయలు ఆదాయం ఉన్న ఈ మద్యవాణ నిషేధాన్ని రద్దుచేస్తే తప్పనిసరిగా మనకు కొంత డబ్బు చేకూరుతుంది. మనకు ఉన్న ఈ projects అన్నీ మనం కట్టుకోవచ్చు. మనం కేంద్ర ప్రభుత్వంనుంచి ఏటా ఈ సహాయం కావాలని కోరక్కరలేదు. అంతా తెస్తామంటే నేనుకూడా చేతులు కలిపాం. అదీకాకుండా మేము అన్ని ప్రాజెక్టులను సమర్థిస్తాం అని, చేస్తాంఅంటే మేము అడ్డుపడ్డం ఎందుకని మేము కూడా ఊరుకున్నాం.

ఏమైందిరా ఒకదానికి, వేరొకదానికి పితలాటకంపెట్టి సంజీవరెడ్డిగారి మీద పోటీ Planning Commission Planning Commission మీద పోటీ మన సంజీవరెడ్డిగారు. వారికి విరుద్ధంగా వీరు, వీరికి విరుద్ధంగా వారు మాటలుచెప్పి, జనం నెత్తిమీదమాత్రం టోపీపెట్టి, మొత్తం ఆంధ్ర రాష్ట్రంలోని Major Projects నిర్మాణ కాకుండాడుంపడం మనం చూస్తున్నాం. ఇటువంటి స్థితిలో, యీ పరిస్థితులలో నేను ముఖ్యంగా గవర్నరుగారి ప్రసంగాన్నిమీద మాట్లాడుతూ మనవిచేసేది ఏమిటంటే, యీ ప్రభుత్వమాటకు విలువ వున్నదా? అంటే, 'లేదు', అది మీకు తెలుసు, మన అందరికి తెలుసు.

మద్యపాననిషేధం గురించి, సారా గురించి, చేసిన ప్రకటనలు యే గాలికి పోయాయో అందరికీ తెలుసు.

కుప్పుస్వామి కమిటీవిషయంలో, కుప్పుస్వామి కమిటీ సిఫార్సులు అమలు జరుపుతామని, కనీసం ప్రొఫెసర్లకు రు 5/= లు అయినా పెంచుతామని ఆర్థిక శాఖామంత్రిగారు చెప్పినట్లు, విద్యాశాఖామంత్రిగారు హామీయిచ్చినట్లు, ముఖ్య మంత్రిగారు వారి ప్రసంగంలో హామీ యిచ్చినట్లు, యివన్నీ చూశాము. ఈ హామీలూ అన్నీ యెగిరిపోయాయి.

ఇక యీనాం భూములనుగురించి, 1952 నుంచీ అమలుజరుపుతామని, ఒకసారి, 1947 నుంచీ అమలు జరుపుతామని ఒకసారి, రెండు, మూడు విధాలుగా ప్రకటనలు రావటం, చూస్తే, ఈనాంభూములకు కావలసిన ముఖ్యకోర్కెలు యీరోజున issue చేసిన Ordinance లో లేకపోవటం విన్నాం, మనంకూడా చూస్తున్నాం. ఇదిపోనీ, యీపరిస్థితులలో, రు 10లు లోపుగవున్న భూమిసిస్తు తగ్గిందికదా, రద్దు అయిందికదా అంటే తప్పని సరిగా సంతోషిస్తాము, మేము బాగా హర్షిస్తాము, ఇందులో సందేహం

లేదు. ఈ పరిస్థితులలో యిదేమైనా సిద్ధాంతము, యేమైనా సూత్రము, వేదలను రక్షించాలని హృదయం వుండి వున్నట్లైతే, యిన్ని అఘాయిత్యాలు యెందుకు? దీనిని, యీ no confidence motion ముందు వుండగా, యీ రోజున నిర్ణయించటం యెందుకు అనేటువంటిదే ఆలోచించ దగినటువంటి విషయం. అయితే యిందులో economic holding అన్నారు. Economic holding అనటం పొరపాటు. గవర్నరుగారి వుపన్యాసంలో రు. 10 లకు లోపు భూమిసిస్తు అయితేనే uneconomic-holding అయి, ఆపైది economic holding అనటం పొరపాటు. Economic holding వారిగా కూడా మనం చాలా kind consideration, revenue విషయంలో చూపించాలని చాలా కాలంగా ఆందోళన వుంది. ఎవరిమీద పన్నులు వేయటం జరుగుతుందో వివరంగా వచ్చినపుడు మనం ఆలోచించుకోవచ్చు. కాని, యీ పద్ధతి ఆలోచించినప్పుడు వీరి విధానంలో యేవేరుపెట్టి పన్నులు మళ్ళీ ప్రజలనెత్తిన వేయడానికే సిద్ధం అవుతున్నారో తెలియదు. ఈ పరిస్థితిని మనం ఆలోచించవలసింది. ఇదే విధంగా, అనేక పద్ధతులలో యీ ప్రభుత్వము ఒత్తిడి వచ్చినపుడు వాగ్దానం చేయటం, దానినుంచి తప్పుకోవటం, యేదైనా గట్టిగా నొక్కి అడిగినపుడు, యిదిగో యీ వాగ్దానాన్ని అమలు జరుపుతామని చెప్పటం, కనుక మా మాటలు వినండి అని చెప్పటం, మరునాడు దానిని కాస్తా లేకుండా చేయటం, ఇదంతా ఒక నిలకడలేని పద్ధతిని, శాసన సభచేసిన తీర్మానాలను అమలు జరుపకుండా, నిరంకుశ పద్ధతిలో జరుపుతున్న ప్రభుత్వాన్ని, దీనిని యీ శాసన సభ్యులు హర్షించలేరు. ఇది శాసన సభ్యులయొక్క గౌరవ ప్రతిష్టలకు యిది భంగకరం. ఈ ప్రభుత్వము office లోcontinue కావటం, ఘోరం అని చెప్పి నేను ముఖ్యంగా మనవి చేస్తున్నాను. ఈ శాసన సభను సమావేశపర్చకుండా, ఐదునెలలపాటు చాలా యిటువంటి ఘోరకలిగా ప్రకటనలు జరుగుచున్న సమయంలో, శాసనసభా తీర్మానములను తిరస్కరించి, తీర్మానాలను వాళ్ళ యిష్టంవచ్చినట్లు అమలు జరుపుతున్న సమయంలో, అనేకమందిని,

ఈ శాసన సభాతీర్మానములను మనము జరపాలి అని, ఫాసిస్టులకి అవకాశాలు ఇస్తూ వస్తూ, యిప్పుడు శాసనసభ్యులను సమావేశపరచి, యిదిగో శాసనసభ అభిప్రాయమును అనులు జరపడానికి మేము ఆలోచించి, జరుపుకొంటున్నాం అని యేమైనా చెప్పారా లేదు. శాసనసభ ఏ మానాలవాటు వాయిదా వేసివేస్తే మనము పడేపడే గవర్నరుగారికి విజ్ఞప్తిచేశాము. శాసనసభను ధిక్కరించిన ప్రభుత్వము office లో వుండడానికి వీలులేదు. కాబట్టి యీ ప్రభుత్వం వెంటనే రాజీనామా యివ్వాలి. లేకపోతే, శాసనసభ తీర్మానము వెంటనే అమలులో కైనా రావాలి అని చెప్పే మెము కోరాం. అందుకుగాను వెంటనే సమావేశం జరగాలి అని చెప్పాం. అది తిరస్కరించారు గవర్నమెంటువారు. కాబట్టి, వీటినన్నింటినీ బట్టి గవర్నరుగారి ఉపన్యాసం ప్రభుత్వం తయారు చేసిన ఉపన్యాసం. చాలా నిరంకుశంతో కూడుకొన్నదైన ప్రభుత్వం ప్రజల సమస్యలను పరిష్కారము చేసేటువంటి ప్రభుత్వం కాదు. ఈ ప్రభుత్వం యీ విధంగా office లో కొనసాగటం సరికాదు, యిది వుండ కూడదు అని చెప్పి నేను మరొకసారి మనవిచేస్తూ, విరమిస్తున్నాను.

Sri G. Nagabhushanam:—Mr. Speaker, I thank you very much for the chance given to me to speak next to Sri M. Hanumantha Rao. Mr. Hanumantha Rao was speaking about dictatorship and about Congress. I want to answer it because eminent observers like Mr. Bevin and Mr. Attlee proved the case, in a recent publication in Madras Mail. Mr. Bevin and Mr. Attlee who recently went to Moscow and China have said that there was Stalin dictatorship and Party dictatorship in Russia. So also, it is the case in China. (Interruption)

Sri K. Krishna Rao:—Are we in Moscow or are we in Kurnool?

Sri G. Nagabhushanam:—I am answering, Sir.

1st November 1954]

The Hon. Sri N. Sanjeevi Reddi —We have been silently hearing the speeches from the other side Can they not show the same consideration for the speakers from this side ?

Sri G Nagabhushanam —I am glad that the publications made in Madras Mail and articles published by eminent people who went to Moscow and China proved that there is even today party dictatorship in China and Moscow This is my answer to Sri Hanumantha Rao. The communist party is dictatorship and this is because it is based on force and coersion. Therefore the basic principles of communism is dictatorship and force and that is their main slogan and they live upon it. Let not Mr. Hanumantha Rao preach that we are dictators and the Congress party is ruling Andhra Desa under dictatorship. We believe in Satya and Ahimsa We are showing it in our foreign policy and even today great men like Mr. Chou-en-lai are honouring our leader Pandit Nehru wherever he goes and it shows their regard for Satya and Ahimsa. Therefore Mr. Hanumantha Rao need not speak on the floor of the Assembly that we are dictators. On the other hand, dictatorship is only known to the communists; they are practising dictatorship in the night like Rakshasas and they hold public meetings in the night. Every thing is done in India in secret, and conspiracies are being held. We the Congress people believe in Satya and Ahimsa, liberty and freedom of speech under Article 19 of the Constitution. Let us be proud of our basic principles. But the principle and object of Soviet people is to establish proletariat dictatorship. (Laughter) It is not mere laughing. Let them read their record. Very many hon. Members here have not read the Russian Constitution. That is the unfortunate position.

Sri Pillalamarri Venkateswarlu:—Point of order.

Sri G. Nagabhushanam:—I am not yielding.

Deputy Speaker:—Let me hear the point of order.

Sri Pillalamarri Venkateswarlu.—On a point of order, Sir, ఇప్పుడు వారు ఇష్టంవచ్చినట్లు మాట్లాడుకోవచ్చు, కానీయండి. ఇక్కడ Members గురించి వారు Stalin Constitution చదువుకోవాలి, అది చదవాలి, అనిచెప్పి అదోవిధంగా మాట్లాడటం మంచిది కాదు. అందువల్ల అలాంటివి రాకుండా వుంటే debates సక్రమంగా జరుగుతవి. వారు మాట్లాడింది, అదోరకంగా చాలా insinuating remarks తో కూడుకొని ఉన్నది. అలాంటివి లేకుండా శ్రీ నాగభూషణంగారు మాట్లాడటం మంచిది. అందుచేత, యికముందు శ్రీ నాగభూషణంగారు అలాంటిని మాట్లాడకుండా చేయమని కోరుతున్నాను. ఆవిధంగా మాట్లాడుతే అందుకు మీరు ruling యివ్వాలని కోరుతున్నాను.

Deputy Speaker:—ఇందులో point of order అనేది యేమీ లేదు. అయినప్పటికీ, మీరు speech చేసినప్పుడు యెట్లాగైతే Treasury Benches silent గా వున్నారో, అదేవిధంగా వారు speech చేసినప్పుడు కూడా మీరు వినండి. అది Chair సహిస్తుంది. అందుచేత silent గా వుంటే Chair వుభయత్రా యెంతో సహిస్తుంది.

Sri G. Nagabhushanam:—Sir, I am very, very sorry whenever I get up, some of the Members do not allow me to speak; I am speaking about the basic principles of Russian constitution. I am very sorry if I made any allegations against any Member. I am not making any personal reference and I am not making any personal allegations. I feel the honour and respect of the Members on the other side are as sacred as mine. Therefore, I am only speaking of the basic principles of communism and Gandhism. I am proud of Gandhism. We believe in peace and evolution, not force, dictatorship and revolution. That is the fundamental difference between Russia and India.

1st November 1953] [Sri G. Nagabhushanam]

Then, Mr. Hanumantha Rao has spoken about Committees He said that in a large number of Committees, communists were not represented. On the Committee of H R E. Act, Education Committee and Rule Making Committee, and several other committees, communists are represented. To make an allegation that there are committees on which communist members are not represented and that those committees are only intended to spend money is really unfair and beside the point

Then, coming to the Address of the Governor, I would like to say it is a record of events. I have not come across and I may tell, as a student and a public man, such a record of events anywhere in the history of India. Therefore, what has been achieved in Andhra in one year is marvellous. We have done so much and we may congratulate the ministry for their great performance in one year. Sri Venkateswara University is the greatest achievement. They have distributed about 13 lakhs of acres to the poor people. The Government have also appointed a Land Reforms Committee. They have granted complete remission to all people who pay Rs 10/- or less land revenue. Also the Government are going to bring legislation in regard to inams. Therefore, in all aspects of land problem, the Andhra Cabinet has been considering and doing their best.

In regard to electricity extension schemes, let me tell the hon. Members, taking Andhra as a whole we have supplied electricity, not only in Circars, but also in Rayalaseema. In Anantapur district we have supplied electricity for Uravakunda, Gooty, Dharmauaram, Hadiri, Pamidi and several other places in such a short time. In regard to irrigation projects also, we have laid foundations and they are not, as Mr. Hanumantha Rao says, paper foundations. They will come up in course of time. We have no patience

because we are judging from a revolutionary point of view Let us go slowly and let us follow the peaceful and voluntary methods of Mahatma Gandhi Let us not follow revolutionary methods. Let the Opposition Members speak what they like. 'Slow and steady wins the race' Let us not commit mistakes I know why the communist friends on the other side are urging the Government to do things in a hurry. It is because they want the Government to commit mistakes. Therefore, I want the Government to go slowly and with determination.

The Government have allocated about Rs. 3 0 lakhs for the hill tribes and for the first time a Director is appointed to take care of the hill tribes. An amount of Rs. 13.0 lakhs has been granted for the provision of house-sites to Harijans. Regarding the development of industries, steps are being taken and committees have been formed and it requires some time, because for a plan to be prepared, we want capital. All these are necessary and development of industries takes time. In regard to the handloom industry, I may say that we have not done much. It is because the Government of India appointed a Committee consisting of eminent people and their recommendations took about six months or one year and the recommendations are to be put into practice. They have recommended that there is internal market in India itself and therefore the best thing is to monopolize the internal market itself. Therefore the Andhra Government have opened several sale emporiums throughout Andhra to improve handloom industry. After studying the market conditions, we can study the production. In that way the handloom industry is tackled slowly and things that are done in haste will fall. Therefore, let them not think in revolutionary communism. But communism will fall like pack of cards and it will go down, because it is based on force and violence. Just like the fall of Mogul Empire after the fall of Aurangazeb, communism

will fall like a pack of cards because it is based on hatred, violence and dictatorship Let them not take pride that they have done things. Therefore, I say that what has been done within this year in Andhra is a record of events and the Ministry can take pride in it because no Ministry in India has done so much. Instead of complimenting the Government, they have taken advantage of criticizing the whole picture by saying that nothing has been done. On the other hand, much has been done The people are happy and there is no agitation anywhere in Andhra Desa. It is only the communist friends that go to villages and carry on such propaganda necessary for their own purposes and they are responsible for the disturbances in the villages. In spite of several prisioners being released there is still maintenance of law and order. Here, I am asking one word. Let them show me other states where inspite of these things law and order is maintained. We have been maintaining it and we have been providing all amenities to the poor people. In course of time the Andhra State is bound to make progress and it will go steadily towards prosperity.

Then, regarding the Religious Endowments Board Act, I was a member of the Committee and we have revolutionaized its working. Let them not think that we Congress people are capitalists. We are much more revolunary. Our great Vinoba Bhave is a non-official member and what non-officials can do can be seen from what shri Vinoba Bhave has been doing. He has collected about 35 lakhs of acres of land on account of integrity and character. Sir, I am reading a few sentences here. 'Democracy tends for the moral progress of humanity whereas communism degrades humanity because it is based on dictatorship and force. Democracy believes in freedom and affords opportunities to all to think and progress morally whereas dictatorship degrades humanity and creates fear'. Therefore, Sir, in that way Shri Vinoba Bhave has done much and we have produced Vinoba Bhave, a man known throughout the world. We are as much progressive, but our methods are quite different from the communists. We

believe in peace and evolution and Shri Vinoba Bhave says that land belongs to the community Therefore, I request the Government to go slowly and to follow peaceful methods and also believe in voluntary agreement.

Sri K. Narayana —అధ్యక్షా! బంజరుభూములు పేదరైతులకు హరిజనులకు, భూములు లేనివారికి ఇస్తామని ప్రభుత్వంవారు చెపుతూ వచ్చారు.. అనేకమంది పేదవారు వాటికి దరఖాస్తులు పెట్టుకొన్నారు. ఈ భూములకు దరఖాస్తులు పెట్టుకొన్నటువంటి గ్రామాలలోని డిప్లై ల్ను తమకు మనవిచేస్తున్నాను. మీరు ఎంక్వయిరీ చేయవచ్చును. పాలకొండ తాలూకాలో పనసతోట అగ్రహారము అనే గ్రామములో 200 ఎకరాల బంజరుభూమి ఉన్నది. దానిలో బీదవారు సాగుచేసుకుంటున్న భూమిని కూడా లాక్కుంటున్నారు. హరిజనులకు 7సం॥లుగ కొన్ని లక్షలరూపాయలు ప్రతి జిల్లాలోను ఖర్చు పెడుతున్నారు. ఈ డబ్బులో చాలాభాగం ఉద్యోగుల బత్తాలకు ఖర్చు అవుతోంది. కాని ఒక సెంటు భూమి అయిన హరిజనులకు శ్రీకాకుళము జిల్లాలో ఇచ్చినట్లు లేదు. ఇండ్లస్థలాలు గ్రామాల చుట్టుపట్ల వుంటవి. విశాఖపట్టణం, శ్రీకాకుళం జిల్లాలల్లో, ఇండ్ల నివేశస్థలములకు దరఖాస్తులు పెట్టుకున్నారు. తినటానికి తిండి వుండటానికి యిల్లులేనివారిపై ఈ ప్రభుత్వం దయచూపడంలేదు. గ్రామాల్లో Elementary Schools ల్లోగూడా ఒక మాష్టరు పదవి అయినా హరిజనులకు యివ్వరు. వీరు ఎక్కడో, శిక్షాలు లాక్కొనో, కూలిచేసుకొనో జీవించవలసి వస్తోంది. ఏమిటో ఈ అన్యాయము. ప్రభుత్వంవారు హరిజనులపట్ల తగినంత శ్రద్ధ చూపడంలేదు.

విశాఖపట్నంజిల్లా వీరవిల్లి తాలూకాకు కడప కోటిరెడ్డిగారు మేనెల 30 వ తేదీన వెళ్ళారు. అక్కడ 4 ఎకరాల 30 సెంట్లు భూమిని హరిజనులను తీసుకొనమని చెప్పేరు. కాని రెవిన్యూ ఉద్యోగులు వారికి భూమిని ఇవ్వ నిరాకరించారు. నేను నాజిల్లానుండి 54 మైళ్ళు వెళ్లి చూసి నాను. దిక్కు దివాణములేనట్లు ఉంది. ప్రభుత్వంహరిజనులకు సరిఅయిన పద్ధతులలో సహాయము చేస్తేనేతప్ప, పరిపాలన సక్రమముగా జరుగదు. ప్రభుత్వంమీద ప్రజలు గోలపెడతారు. ప్రభుత్వం నిందలపాలుఅవుతుంది. ఈ పద్ధతిసమీ భాగులేదు. హరిజనులకు నివేశన స్థలాలు ఇస్తాము అన్నారు. పెంటకుప్పలు చూపిస్తున్నారు. వీటికైనా ఆటంకాలు ఉన్నవి. 7 సంవత్స

రాలక్రిందట శాంక్షను అయినస్కీములు ఎందుకు అమలుపెట్టలేదు. ఇంకా కొంతమంది ఉద్యోగస్తులను వేసుకొనవలెను.

అసెంబ్లీలో 7 పార్టీలేకాని గ్రామాలలో 32 పార్టీలు వున్నవి. ప్రతిమనిషికి ఒకపార్టీ. హరిజనులకు బంజర్లు, ఇళ్ళకు నివేశన స్థలాలు ఇస్తామని, మంచినీళ్ళబావులు తవ్విస్తామని ఎన్నోళ్లక్రిందనో తీర్మానముచేసినారు. 1937-39 సంవత్సరాలలోను 1946-47 సంవత్సరాలలోను కాంగ్రెసువారు ప్రచారము చేశారుగాని ఇంతవరకు జరుగలేదు. ప్రకాశంపంతులుగారు వచ్చేరుగాని వారుకూడా మానందాల్చారు. ఇది మన దురదృష్టం. ఆర్డర్లు అమలుజరుపనపుడు వాటిని కాన్సెలు చెయ్యడమే మంచి సబబైనపని. అనేకమందిమీద క్రిమినలు కేసులు రుద్దుతున్నారు. శ్రీకాకుళంలో 600, విశాఖపట్నంలో 280, ఇళ్లస్థలాలు వున్నవి కాని హరిజనులకు డబ్బు లేదు. 7, 8, సంవత్సరాలనుండి అలాగావుంది. చీపురుపల్లి తాలూకాలో సుమారు 30 వేల ఎకరాలు ఉంది. కొంతమంది 50,000 అనికూడా అంటున్నారు. సర్వేచేసిన తరువాత పేదరైతులు, కూలీలు హరిజనులు కాకుండా సిరిజనులు కూడా నాశనము పొతున్నారు. స్కీము సక్రమముగా అమలుచెయ్యడానికి వీలులేకపోతే రద్దు చేయించుట ధర్మము. గాంధీగారి సిద్ధాంతమని చెప్పుకొనడమేగాని ఏమీ జరగడంలేదు. అది సక్రమముగా చేసి ప్రజలకు సౌకర్యములు కల్గించి ప్రజలలో అలజడిలేకుండా చెయ్యవలెనని నేను కోరుచున్నాను. మేమే మీ రాజ్యాలు ఏలాలనికోరడంలేదు. పూర్వంలాగకాదు. ఇప్పుడు బర్మా మనకులేకుండా పోయింది. ఆంధ్రదేశంలో ప్రజ కట్టడానికి గుడ్డ, తినడానికి తిండి, ఉండడానికి ఇళ్లు లేకుండా ఉన్నారు. సెంటుభూమిలేదు. 10 సెంట్లు భూమిలో 60, 70 కుటుంబాలవారు ఉన్నారు. పాలకొండ తాలూకా మండవకుర్తిలో 600 జనాభాకు 7 సెంట్లభూమిఉంది. గ్రామకంఠంలో భూమంతా పెద్దరైతు కొన్నాడు. అందరిమీద క్రిమినలు కేసులు పెట్టేరు. హరిజనులకుడబ్బులేదు. ఈ రోజులలో డబ్బుఉంటేనే రివెన్యూ, డబ్బుఉంటేనే పోలీసునండి. బంట్రోతుకూడా రాడండి. ప్రేమలేకుంటే, మనము ఎప్పుడూ కూడా మోసముచేస్తే దేశముఎలాగ బాగుపడుతుంది. హరిజనులకు ఒక సెంటు భూమిఅయినా లేకపోతే ఎలాగోతమరే పరిశీలించవలసి ఉంటుంది. ఉద్యోగస్తులను వేయించండి. కేవలం ఈ అన్యాయాన్ని అరికట్టండి. అస్పృశ్యత బలిసిపోయింది. మనము ఏమిచెయ్యగలము. ప్రజలను నిందిస్తే

ఏమిప్రయోజనము. నిన్నను ఆర్డర్లుగేస్తే కొల్లూర్లు నచ్చినట్లు రిపోర్టుహెచ్చు కార్యక్రమము చెయ్యవలసిందే. మామాట ఎవ్వరు వింటారు. ఏ పోలీసు పట్టుకు వెడితే ఒంట్రాతుకూడా 0-2-0 యిచ్చుకుంటే చాలకు పోసేయము. మీరా వెళ్ళిక్కర్రలేదు ఆర్డర్లుసంపిచ్చాలు. మాలాంటివాళ్ళకి యీబాధలు ఎందుకు కలగాలి. ఈ తొలూకాలలో కల్గిన కష్టాలు తెలుసుకొన్న నేను ఎందుకు యీ శాసనసభా సభ్యుడుగా ఉండడం. చావడమే మేలని నా అంతరాత్మ చెబుతున్నది. ఈ స్కీములు అన్ని నెరవేరుస్తారని ప్రార్థిస్తూ నేను విరమించు కొంటున్నాను.

P. Gunnayya.—అధ్యక్షా! గవర్నరుగారు 29 వ తేదీన నాలుగు గంటలకు మన ఆంధ్రదేశం బాగోగులకొరకై ఆంధ్రదేశ ప్రజలకు ఉపన్యాసము యిచ్చినందులకు గవర్నరుగారికి, అధ్యక్షులవారికి నా హృదయ పూర్వకమైన అభివందనములను సమర్పిస్తూ కొన్నివిషయాలు మనవిచేస్తున్నాను. గవర్నరుగారి ఉపన్యాసము యింగ్లీషులో వున్నప్పటికి ఒక బి. ఏ. స్టూడెంటుకు ఇచ్చి చదివించుకొని విన్నాను. విన్నతరువాత అంతా బాగుందనుకున్నాను. కాని ప్రభుత్వం గతసంవత్సరంలో 5, 6 మాసాలు అసెంబ్లీలేకుండా చేసినందున మాలాంటివారము గ్రామాలలో తిరగడానికి అవకాశములు కల్గినవి. ఏగ్రామము వెళ్ళినప్పటికీకూడా ప్రభుత్వానికి సంవత్సరంనుండి వారుచేస్తున్న ఘనకార్యాలకై అభివందనలు తెలియ జేస్తున్నారు. ప్రభుత్వానికి అనేకవిధముల స్తోత్రాలుచెప్పేరు. కాని కొన్ని చిన్న చిన్న విషయాలలో కొన్ని కొన్ని గ్రామాలలో ప్రశ్నించేరు. ఇదివరకు ఎస్టేటు, జమిందారీగా ఉన్నప్పుడు 2, 3 ఎకరాల చెరువులు ప్రతిసంవత్సరం డోలునుబట్టి మరామత్తు చేసేవారు. ఇప్పుడు మన ప్రజా ప్రభుత్వం వచ్చినతరువాత తహసీల్దారు రివెన్యూ యినస్పెక్టర్లు, ఫీర్కా-యినస్పెక్టర్లు, ఎక్కువ అయినారు. ఒక డివిజనుకు ఒక సబ్‌కలెక్టరు ఉంటే ఆయన కలంపోటుతో పనిజరిగేది. ఇప్పుడు రివెన్యూకలక్షనుకు రివెన్యూకలక్టరు, తహసీల్దార్లు, రివెన్యూ ఇన్స్‌పెక్టర్లు, ఉన్నారు. జమిందారీచట్టం వచ్చినతరువాత ఎస్టేటు మేనేజరని, అసిస్టెంటు మేనేజరని, అసిస్టెంటు తహసీల్దారని ఫీర్కాకు 20 గ్రామాలకు ఒక రివెన్యూ ఇన్స్‌పెక్టరని, పెద్దఉద్యోగస్తులను ఎక్కువచేసినారు.

గ్రామాలకువెళ్ళి పన్నులు తీసుకోడం కూపాయికి అణావంతున కొంతికోటా కొట్టడం జరుగుతోండెం. వాళ్ళిఅనేది ఏమంటే, అయ్యా మాగ్రామస్తులు ఇంతసిస్తు ఇస్తున్నారు. కూడా ఏమి కావాలన్నా ఎస్టేటు తాసీల్దారు, రెవెన్యూఇన్స్పెక్టరుగారని ఉడిగ వాళ్ళద్వారా పిటీషనులు ఇస్తే చిన్న చిన్న చెరువుల మరమ్మత్తుకూడా పెద్దపనిగా భావించి ప్రజలకు సరిపోయిన పనిని చేయించలేదని. ప్రతి గ్రామంలోకూడా, మూడు సంవత్సరాలై నది. ఓట్లుపుచ్చుకున్నావు పెద్దమనిషివి, చెరువుమరమ్మత్తుకై నా సహాయము చేయలేవు అంటున్నారు. ఏ ఆఫీసరు దగ్గరకు వెళ్ళినా పలుకదు, వెళ్ళి ఆంధ్రప్రభుత్వంతో చెప్పుకో అని చెబుతున్నాడు. మొన్న పూజ్యులైన విశ్వనాధం పంతులుగారు పొందూరు వచ్చినపుడు అనేకమందిరైతులు తాసిల్దారుగారిదగ్గర మాచగ్గర ఏమేమో అన్నారు. చెవులుమూసుకునివున్నాం. ఇప్పటికి రెండుసంవత్సరాలైనది. చీపురుపల్లి వాండ్రంగిగడ్డ గురించి విశ్వనాధంగారితో చెపితే, కలక్టరుగారు నిన్ననో మొన్ననోవెళ్ళినట్లు ప్రజలువ్రాశారు. వచ్చేబడ్జెట్టులోనైనా ఎస్టేటు గ్రామాలలో మరమ్మతుకొరకు ఏక్కువడబ్బుఇచ్చి ఆంధ్రప్రభుత్వం ఎక్కువ కీర్తిని సంపాదించాలిఅని, Chief Minister గారు ఇంకా పదిసం సంవత్సరాలు ప్రభుత్వం పరిపాలన చేయాలని నా కోరిక. రైతుకు మూల ధనమైన చెరుకు సర్కారు జిల్లాలో ఉన్నది. మా జిల్లాలో జిమిందారులు, పెద్దరైతులు కొన్ని ఫాక్టరీలు కట్టారు. మాజిల్లాలో బొబ్బిలి, సీతానగరం, రాయగడలో మిల్లులువున్నాయి. కనీసం లక్షటన్నులు చెరుకురైతులు పండిస్తారు. పార్వతీపురంలో, దాని మీదమదుపు పెట్టుకుని అప్పుచేస్తున్నారు. నాలుగు సంవత్సరాలకు పూర్వం టన్నుకు రు 54 లు ఇచ్చేవారు. ఇప్పుడు చూస్తే టన్నుకు రు 39-2-0 లు యిస్తూవున్నారు. టన్నుకు బస్తాపావు దిగుబడి వుంటుంది. రు 100 లు వస్తుంది. ఇందులో గవర్నమెంటుకు ఏమాత్రంపన్ను యిస్తున్నారు. 2 బస్తాలకు రు 3 లు యిస్తున్నారు? మొత్తానికి టన్నుకు రు 20 లు తీసుకోండి. సగానికిసగం లాభాలు వున్నాయి. మాచెరుకు వుండిపోయింది. ఒక రోడ్డు వేయించండి అంటే దానికి డబ్బులేదు, ప్రభుత్వంతో చెప్పమంటున్నారు. ప్రభుత్వం యీ ఫాక్టరీలను తీసుకుని run చేయంచడమో వారికితగిన instructions ఇచ్చి నడుపాయములు చేయడమో జరగాలి. ఇంక తూకం విషయంలోకూడా చాలా గొడవగాయున్నది. ఎక్కువడానికి తక్కువతూకం జరుగుతోంది.

గతసంవత్సరం 50 సెంట్లలో రు 1000 లు వచ్చాయి. ఈసంవత్సరం రు 500 లు వస్తాయి. 20 హాండ్రడువేయిట్లు 10 హాండ్రడువేయిట్లుగా తూచినారు. పార్టీ లీడరయిన తోటరామస్వామిగార్కి– ఈ భోగట్టా తెలుసు. తూకానికి ఉద్యోగులుఫాక్టరీలో ఏదో ఏర్పాటు చేశారుట. బండి వెడుతూనే వేరేతూయకుండానే తూకం తెలియజేస్తుంది, కైతుచిటీ కైతు, ఫాక్టరీచిటీ ఫాక్టరీవారు తీసుకుంటారు. దీన్ని అన్నిచోట్ల ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. చెరుకురిజర్వేషను పార్వతీపురంలో కొన్ని గ్రామాలకు తీసివేస్తే మంచిదని నాఅభిప్రాయము.

Sri G. Rama Rao :—అధ్యక్షా! గవర్నరుగారి ఉపన్యాసం విన్న తరువాత - దేశంలోవున్న నూటికి అరవై మంది వ్యవసాయ కూలీలు, పేద కైతులయొక్క– living conditions బాగుపడతాయేమోనని చూసాను; ఈ విషయంలో మాత్రం ఏవిధంగాను బాగుపడేపరిస్థితి గవర్నమెంటు పోలసీలో కనబడకపోవడమే నిరుత్సాహంగా తోచింది. ప్రభుత్వ స్వాధీనంలో వున్న బంజరులు చాలా వున్నాయి, కంట్రోలులోవున్న భూములు వున్నాయి. స్వయంగా lease కు ఇవ్వవచ్చును. పట్టాలు మంజూరు చేయవచ్చును. గత ఏడు సంవత్సరాలనుంచి ఈ విషయంలో శ్రద్ధతీసుకోకుండా ఈ విషయం వచ్చేటప్పుడు కూలీలమీద పోలీసులచేత దండయాత్ర చేయిస్తున్నారు. ఈ విషయంలో పూర్తిగా కాంగ్రెసు ప్రభుత్వం భూస్వాముల తరఫున పనిచేసి వ్యవసాయ కూలీలమీద దండ యాత్ర చెయిస్తున్నట్లు కనిపిస్తుంది. G. O. ను తీసుకునివచ్చి రాజకీయ బాధితుల పెరుపెట్టి అనేక గ్రామాలల్లో పోలీసులు దాడిచేయడం జరుగు తోంది. ప్రభుత్వం చేతుల్లో అనేక బంజరులు వున్నాయి. వాటి విష యంలో అనాదిగా చేస్తున్నవాటిని తొలగించడానికి plans వేస్తోంది. సాగుచేసేవాళ్లను తొలగించే ఏర్పాట్లు వుండడంమూలంగా కూలీలకు భూములు దక్క–కుండాపోయే పరిస్థితివున్నది. లంక భూములను వేలం వేయడంవల్ల అవికూడా వ్యవసాయ కూలీలకు దక్క–కుండా పోతున్నాయి. కైల్వే పోరంబోకుల్లో ఎన్నాళ్లుగానో సాగుచేస్తూ ఈనాడు ఆ భూములు పండే పరిస్థితివస్తే, వాటిని భూస్వాములకు ఈయడం కూలీలు ఇబ్బందులకు తట్టుకోలేకపోడం జరుగుతోంది. ప్రభుత్వ స్వాధీనంలోవున్న దేవాదాయ భూములన్నికూడా వ్యవసాయకూలీలకు కౌలుకుఇస్తే అవస్థలు తప్ప వేదలు

బాగుపడే అవకాశం కలుగుతుందని ఆశించాము. ఈ విషయంలో కూడా చాలా అక్రమాలు జరుగుతోంది. ప్రభుత్వ స్వాధీనంలోవున్న భూములను కూడా దఖలుపరచక పోడానికి కారణం ఈ అక్రమాలే కనిపిస్తోంది. ఒకటి రెండు విషయాలు మనవిచేస్తాను. కొల్లేరు బంజరులను పూర్తిగా మినహాయించారు. కొల్లేరు ప్రాంతంలో జీవించే కూలీలు విడివిడిగా కొద్ది భూమిని తీసుకుని 2, 3 పుట్లు సంవత్సరానికి పండించుకొనేవారు. ఇపుడు పెద్ద భూస్వాములకు ఇంజను సాగుకు భూములు ఇస్తున్నారు. ఇంజను దారునికి 400, 500 ఎకరాలు ఇచ్చి, అతని ఇష్టంవచ్చినవారికి ఇవ్వాలంటే దోపిడిచెయడం ప్రారంభమయింది.

ఇంజను పెట్టకుండా అక్కడ వ్యవసాయం చేసుకుంటున్న రైతులవేర్లు అడంగుల లెక్కలలో కనపడవు. ఆవిధంగా కృత్రిమంగా ఒక భూస్వామికి పెద్ద అధికారాలు భూములను యిచ్చేసి పెద్ద పెద్ద రాజుల లాగ పెద్దపెద్ద భూస్వాములు దోపిడీ చేస్తుంటే మొన్న కోటిరెడ్డిగారు వచ్చి నప్పుడు చెప్పాము. కొన్ని వందలమంది రైతులు వారికి ఈ విషయం మనవిచేశారు. మీ యిష్టంవచ్చినట్లు చెప్పడానికి వీలులేదని స్వయంగా వినకుండా, పెద్ద భూస్వాములను వెనకేసుకుని కలెక్టరు రిపోర్టు చూపించక పోవడం యీరోజువరకు ఏమీ చెప్పకపోవడం రహస్యం ఏమిటని అడుగుతున్నాను. కృష్ణాజిల్లాలో పెంజెండ్ర గ్రామంలో ఈ బంజర్ల తీర్మానం వచ్చినతరువాత 4, 3 ఎకరాలు సాగు చేస్తున్నవారు పెద్ద భూస్వాములను దోపిడీ చేయడానికి చూస్తున్నారని వారిని రక్షించడానికి Magistrate దగ్గరకు వచ్చారు. వచ్చి, వారందరిమీద 144 సెక్షను పెట్టాలని చెప్పారు. Magistrate యీ వ్యవసాయ కూలీలపై నేరంలేదని 144 సెక్షను యివ్వడానికి తటపటాయించారు. Case pending గా వున్నది. Counter petition కూడా వచ్చింది. అయినా D. S. P. 144 section జారీ చేయడంలోని రహస్యం యేమిటో అడుగుతున్నాను. Judiciary లో కూడా ప్రభుత్వం చొరబడి Magistrate పని సక్రమంగా నిర్వహించనివ్వనట్లు కనపడుతుంది. అదే విధంగా వెంటుకూరు వ్యవసాయ కూలీలు 40 ఏండ్లుగా గ్రామ కంఠం, పోరంబోకులను సాగుచేసుకుంటూ వుంటే కలెక్టరు ఆ భూములను resume చేసినందువల్ల petitions రాశాము. మూడు నెలలయినా వాటినంగతి యేమీపట్టించుకోక పోవడంలోని అర్థం

ఏమిటని అడుగుతున్నాను. ఇంకా అనేక వోట్లు యీ విధంగా ప్రభుత్వం జోక్యం కల్పించుకోవలసిన్నది. ఇక వ్యవసాయ కూలీలకు యిచ్చే స్థలాల మంజూరు విషయం కూడా చాలా అశ్రద్ధ చేస్తున్నది. బ్రిటిషు వాళ్లు వున్నప్పుడు స్థలాలు యిచ్చారు, loans యిచ్చారు. కాని ఈ ప్రభుత్వం ఆ భూములు resume చేసుకొని penalty వేస్తున్నది. సెనాల్టీలు వేస్తుంటే, వసూలు చేస్తుంటే వ్యవసాయ కూలీలస్థితి ఎట్లా అభివృద్ధి అవుతుందో చెప్పమని అడుగుతున్నాను. కొల్లేటి లంకలో పోలుకొండి గ్రామంలో వ్యవసాయ కూలీలు చాలా సంవత్సరాలుగా సాగుచేశారు. కాని వాటిని తిరిగి యింకొకరికి lease కు యిచ్చారు. గత అసెంబ్లీ సెషనులో కోటిరెడ్డిగారికి ఈ విషయంచెబితే enquiry కి పంపించారు. అయితే అక్కడి రెవెన్యూ యిన్‌స్పెక్టరు డబ్బు కాజేసి యింక్వయిరీ చేయకుండా రిపోర్టు పంపించారు. 4 వందల ఎకరాలను పెద్ద భూస్వాములకు అడంగులలో రాయడం ఎక్కడి న్యాయమో ఆలోచించమని అడుగుతున్నాను. ఈ విధంగా అన్యాయాలు జరుగుతూవుంటే వ్యవసాయ కూలీలకు ప్రభుత్వం ఏమి సహాయం చేసింది అని అడుగుతున్నాను. అంచేత policy విషయమై గవర్నరుగారి వుపన్యాసంపై నా నిరుత్సాహాన్ని తెలియపరుస్తూ విరమిస్తున్నాను.

Sri K. Krishna Rao:—అధ్యక్షా! మనముందున్న తీర్మానం యీ సభకు గౌరవ ప్రదంగా వున్నాదా లేదా అనే విషయంకూడా ఆలోచించాలి. గవర్నరు ప్రజాప్రతినిధులకంటె గొప్పవాడని కాంగ్రెసువారు Justice party వారినలె May it please your Excellency అని అంటున్నారు. అసలు ఆయన శ్రీ త్రివేదిగారే కాని His Excellency Trivedi గారు కాదు. శ్రీ వరదాచారిగారు ఆ విధంగా అనడం చాలా ఆశ్చర్యంగా కనపడుతున్నది. రెండవది address యివ్వడంలో మీకేదో democracy నేర్చుకొండని గవర్నరుగారు పాఠాలు చెప్పారుకాని మొట్ట మొదట democracy ఆయనే నేర్చుకోవడం మంచిది. ఇవి ప్రజాతంత్రపు రోజులు. ప్రభుత్వంలో లెజిస్లేచరుకు గౌరవం యివ్వాలి. అంతేగాని సభా గౌరవం పాటించకుండా యిష్టంవచ్చిన విధంగా తీర్మానం యివ్వడం చాలాపొరపాటని ఆయన తెలుసుకోవాలి. I. C. S. Officers ప్రజాప్రతినిధులుకారని కాంగ్రెసువారే చెప్పారు ఇట్టి I. C. S. Officers గవర్నరు

వుండి, తాము మంత్రులుగా వుండడం, తమ ఆత్మగౌరవానికే హానియని కొన్ని రాష్ట్రాలలో కాంగ్రెసు మంత్రులే చెప్పారు.

త్రివేది I C S. Officer అయి వచ్చినవాడే. వారిని పొగడుతూ తీర్మానం యివ్వడానికి సాహసించారు శ్రీ వరదాచారిగారు. వరదాచారిగారు మాట్లాడుతూ దేశంలో అరాజక పరిస్థితుల దృష్ట్యా నిర్బంధ విధానం అమలుపరచాలని చెప్పారు. ఈ విధంగా రైతులు ఎదురు తిరుగకుండా చూద్దామనుకుంటున్నారు. ఇది మొట్టమొదట కమ్యూనిస్టులకు వ్యతిరేకంగానని చెబుతారు. కాని క్రమక్రమంగా అన్ని ప్రజాతంత్ర పార్టీలమీద యీ విధానం ప్రయోగించబడుతుంది. ఈ విధంగా హిట్లర్ ఫాసిజమ్ హయాంలో మొదట కమ్యూనిస్టులమీద దాడి జరిగింది. తరువాత మిగతా ప్రజా తంత్ర పక్షాలమీద దాడి జరిగింది. సత్యాగ్రహం చేసే హక్కు– ప్రజలందరకు వుంది.

ఈనాడు సత్యాగ్రహాలు చేస్తున్నటువంటి వారందరు కూడ కమ్యూనిస్టు పార్టీకి చెందినటువంటి వారు అనుకోవడం పొరపాటు. వారు సామాన్య ప్రజలు, రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు మాత్రమే అనే విషయాన్ని తెలుసుకోవాలి. అంతేగాని ఈవేళ కమ్యూనిస్టులే ఇదంతా చేస్తున్నారు, వీరే చరిత్ర నిర్మాతలు అనుకోవడం పొరబాటు ప్రజలే చరిత్ర నిర్మాతలు కాని మరెవరుకాదు. కనుక సత్యాగ్రహాలు చేస్తున్నటువంటి ప్రజలందరిపై న కూడ ఒక red paint పుయ్యడం చాలా పొరబాటు దేశంలో మార్పు వస్తూఉంటుంది. 1937 సంవత్సరంలో ఏమి జరిగిందో ఒకసారి ఆలోచించుకొందాము. రాజగోపాలాచారిగారి ప్రభుత్వం రావడంతోటి మొట్టమొదట అండమాన్ ఖైదీలను విడుదలచేసింది. వారు terrorists లో ఖచ్చితమైన terrorists. వారిపై కోర్టులు కొన్ని చోట్ల తీర్పులిచ్చాయి. వారు ఈవేళ High Court లో కూడ convict అయినారు. వాళ్లందరిని విడుదలచేసింది అప్పుడు కాంగ్రెసు ప్రభుత్వము. కాని ఈవేళ ఇక్కడ కొంతమంది సత్యాగ్రహాలు చేస్తున్నారంటే పూర్తిగా తిండికిలేనటువంటివారే. ఈవేళ ఎన్నో గ్రామాలలో 1, 2 ఎకరాల శివాయి జమా భూములు సేద్యముచేసుకొను చున్నటువంటి వాళ్ళమీద కేసులు పెట్టడం జగురుతూంది. పోనీ వారికి ప్రభుత్వము వేరే పని చూపిస్తుందా అంటే, లేదు, వారికి తిండిపెడుతుందా అంటే అదీ లేదు. ఈవేళ నిరుద్యోగులకు ఏలాటి సహాయమైనా చేస్తున్నారా అంటే లేదు.

ఇంగ్లాండులో parish relief అనేది ఉన్నది. ఇక్కడ కూడ దేవాలయాలలో తిండి పెట్టేవారు. కాని ఈవేళ unemployed కు ఒకదారి చూపిస్తుందా ప్రభుత్వము అంటేలేదు. ఈవేళ Railway లో advertisements చాలా చూస్తున్నాము. ప్రతివాడు ఒక application వేయడం జరుగుచున్నది. అందులో ఒక certificate కావాలి అని ఉంటుంది. ఆ certificates యివ్వడానికి మా దగ్గరకు చాలామంది రావడం, వారికి certificates యివ్వడమే ఒక పని అవుతుంది. కనుక ఆంధ్ర ప్రభుత్వము కూడా కేంద్ర ప్రభుత్వముయొక్క పద్ధతిని అవలంబిస్తే బాగుంటుంది. పది మంది ఉద్యోగులు కావాలని advertise చేయండి, దరఖాస్తు form కు ఒక రూపాయ, దానివెంట పంపించవలసింది అయిదురూపాయలు అని వేయండి. ఈవిధంగా చేసి చూడండి. మీకు ఎన్ని లక్షల రూపాయలు వస్తాయో చూడండి. ఈ నిరుద్యోగ నిర్మూలనకు ఏదైనా కృషిచేశారా అంటే ఏమీలేదు. మీరేమో democratic రాష్ట్రం అంటున్నారు. కాని unemployment తొలగించడానికి ఏమీచేయడంలేదు. unemployment యొక్క census తీసుకోవడం, వారికి తగిన benefits ఇవ్వడం ప్రతిదేశంలోను ఉంటున్నాయి. కాని అటువంటిదేది ఇక్కడ జరుగలేదు. మీరు గొప్పవాళ్ళని చెప్పుకొనేది మాత్రము ఉన్నది. ఇటువంటి అహంకార మనేది ఒకటి దేశములో ఉన్నది. ఈనాడు ప్రజలు సత్యాగ్రహాలు చేస్తున్నారంటే, దానికి కారణం ఏమిటి, అనేది నిదానంగా తెలుసుకోవాలి. ప్రజలలో ఈనాడు అసంతృప్తి కలిగిందంటే, దానికి కారణమేమని జాగ్రత్తగా పరిశీలించాలి. రాజగోపాలాచారిగారి ప్రభుత్వము అండమాన్ దీవుల ఖైదీలను విడుదల చేసిందంటే కారణమేమిటి? వాళ్ళకు సత్యాహింసలలో నమ్మకం లేకపోవచ్చు. నేను చెప్పేది international గా తీసుకున్నప్పటికీ, Vinayak Damoder Savarkar ను కూడ విడుదలచేశారు. ఇక్కడ నుంచి వెళ్ళిపోయినటువంటి అతనిని మరల హిందూదేశమునకు తీసుకు వచ్చారు. ఆయన ఒకరిని చంపాడు అని చెప్పబడింది. అటువంటి అతనిని విడుదలచేసి వెళ్లిపోయిన అతనిని తిరిగి తీసుకువచ్చారు. దీనికి కారణం ఏమిటి? అసలు ఈవేళ ప్రతివారికి సత్యాహింసలలో నమ్మకం లేకపోవచ్చు. కాని వాళ్లు వెళ్లుతూండే మార్గము, వాళ్ళ దేశభక్తిని వారి తహతహను గ్రహించవలసి యుంటుంది. ఈవేళ ప్రతిపక్షంలో వారు no-confidence motion అభేదితే స్తే, వాళ్లందరిని arrest చేస్తామనేటటువంటిది చాలాపొర

బాటు. అది సరైన పద్ధతికాదు. ఈరోజు anti-social elements అంటే కమ్యూనిస్టులు అనే విధంగా, వాడుట ఒక పర్యాయపదం అవుతుంది. anti-social elements అని గవర్నరుగారు చెప్పారు. Communists అనే word, charge sheets లో చూస్తే చాలా ఆశ్చర్యం వేస్తుంది. Communists and other rowdies అని గాని, Communists and other anti-social elements అనిగానివ్వాస్తే దాని అర్థమేమిటి. కమ్యూనిస్టులన్నా, rowdies అన్నా, anti-social elements అన్నా ఒకటే అని అర్థమవుతుంది. కమ్యూనిస్టులు జైళ్ళకు వెళ్ళితే, వారికి ప్రత్యేకమైనటువంటి treatment ఇవ్వవలసిందని, ఒక circular ఉందని జైళ్ళ అధికార్లు చెప్పారు. కమ్యూనిస్టులు కొంత మెజారిటీతో వచ్చారంటే ఇది ప్రజల యొక్క నమ్మకాన్ని తెలియపరుస్తుందికదా, కనుక కనీసము మీ attitude అయినా మార్చుకోవాలని మనవిచేస్తున్నాను. కాంగ్రెసు వాళ్లు జైళ్ళలో ఉండినమాట నిజమే, బహుశా వాళ్లు పడిన బాధలు మరెవరు పడియుండలేదు. వారు జైళ్ళలో పడినతరువాత, వారికి కొన్ని గుణపాఠాలు వచ్చాయి. Constitution లో ఇచ్చినటువంటి ఈ fundamental rights ఎట్లా వచ్చాయంటే, వాటికొరకు వాళ్లు దెబ్బలాడారు. అయితే ఈవేళ మీరు "His Excellency may it please" అని ఏ నోటితో అంటున్నారో, ఆనోటితోనే దెబ్బలాడే వాళ్లందరిని arrest చేయండని అంటారంటే, Justice party వారి వంశ పారంపర్యంగా ఘనీభవించిన పద్ధతితో నడుస్తున్నారని నేను చెపుతున్నాను.

తరువాత planning విషయం చెప్పారు. ఆ విషయంలో డబ్బుగురించి చెప్పారు. loans కు వడ్డీలు చెల్లించాలని ఈ plan లో కొంత కొంత fulfil అయిందని ఈ విధంగా అన్నారు. దీనిఅర్థం 10,000 రూపాయలు ఖర్చుపెట్టాలని అనుకొన్నప్పుడు, దానికిగా ఖర్చుపెట్టినది రు.5,700 లు మాత్రమేనని దీనిఅర్థం. మాకు కావలసింది ఎంతడబ్బు ఖర్చుపెట్టింది అనే విషయంకాదు మీరు ఈ plan ప్రకారం, ఎన్ని కాలువలు త్రవ్వినారు ఎన్ని మైళ్లు రోడ్డువేశారు ఎన్ని rural dispensaries కట్టారు అనేదే మాకు కావాలి. ఈ వేళ ప్రజలకు ఏలాటి వసతులు కల్పించారు, educational facilities గాని, roads విషయంలోగాని, ఆస్పత్రుల విషయంలోగాని, ఇటువంటి వసతులు ఎంతమట్టుకు మీ plan ప్రకారం జరిగింది అని చూస్తే, అయ్యో ఇది చాలా దారుణంగా కనిపిస్తుంది.

ఇదేమి కొత్త plan కాదు. మూడు Postwar five years plan ఉండేది. దాని figures చూస్తే దాని ప్రకారం 1/10th కూడ ఆ plan fulfil చేయలేదు. ఈ వేళ మీరు bureaucracy కి pay చేస్తున్నారు. డబ్బు కంట్రాక్టర్లు తినడం జరుగుతున్నది. ఆ విధంగా ఖర్చులోమాత్రం ఏమీ కాలేదు. 57% ఖర్చయిందంటే 101%ఎందుకు కాలేదంటాను. డబ్బు ఎంత ఖర్చయిందనే విషయంలో దాని percentage బాగానే ఉంటుంది. కాని మాకు ఈవేళ కావలసింది ప్రజలకు ఏఏవసతులు ఎంతమట్టుకు చేశారు, వారి ఇబ్బందులు తొలగించడానికి ఏమేమి చేయగలిగారు అనేటటువంటిదేకావాలి. రెండవది plan గురించి Parliament లో discuss చేస్తారు. కాని ఇక్కడ అదేమి జరగడంలేదు. ప్రభుత్వముయొక్క plans ఇక్కడ ఏమిటి, దాన్ని గురించి ఒక debate గాని, discussion గాని ఉన్నదాఅంటే లేదు. ఇక Budget discussion తీసుకొంటే, ఆబడ్జెటు ప్రసంగము కేవలము ఒక ఊహాగానమనే చెప్పాలి. దాంట్లో చెప్పేది ప్రభుత్వము ఎంత ఖర్చుపెట్టినది కాదు, ఇంతఖర్చు పెట్టబోతున్నామని చెప్పుతారు. ఆవిధంగా అది ఒక imagination అన్నమాట. దానివల్ల ఏమి ప్రయోజనం లేదు. మీ plans ఏమిటో మాకు చెప్పాలి. ఎందుకంటే బ్రిటీష్‌వారు ఉన్నప్పటినుంచి ఎన్నో పనులు neglect చేయబడినవి. అట్లా neglect అయిపోయినవాటిని బాగుచేయవలసి వుంటుంది. కనుక ఈ plans ను గురించి అసెంబ్లీ discuss చేయాలని నేను చెప్పుతున్నాను. ప్రభుత్వము ఈ వేళ కొన్ని కొన్ని Nation Building Departments విషయంలో ఏవిధమైన పంథా అవలంబిస్తున్నది. వాటిని గురించి ఇక్కడ చెప్పారు. వీటిని గురించి ఈవేళ ఈఅసెంబ్లీలో కొన్ని తీర్మానాలు వచ్చాయి. ఇవి తీసుకొన్నట్లయితే వీటికి ప్రజలయొక్క సహాయం తప్పకుండా వస్తుంది. ఉదాహరణకు నందికొండ ప్రాజెక్టు మీరు కట్టదలచుకొంటే గుంటూరు జిల్లానుంచి మీకు కావలసినంత loan తీసుకురావచ్చు అప్పుడు ఖచ్చితంగా గుంటూరు M. L. A. లను పడుతాను. అక్కడ ప్రజలు loan ఇవ్వడమేకాదు. వాళ్లనుండి voluntary labour ఇతర సహకారమంతా లభిస్తుంది. ఎందుకంటే ఆ ప్రాజెక్టువల్ల ఆజిల్లా ప్రజలు ఎంతో బాగుపడుతారు కనుక వారితో కావలసిన పనిచేయించవచ్చును. తప్పకుండా చేస్తారు. మీకు కావలసినంత capital labour human power అవిధంగా తీసుకు రాతగానికి అవకాశం ఏర్పడుతుంది. అటువంటి విధానాన్ని అవలంబించవచ్చు.

ఈ విషయంలో Soviet Russia కూడా సహాయం చేస్తుంది. వీరిని గురించి భయపడనక్కరలేదు. ఆ మనుష్యులు ఇక్కడికివచ్చి dominate చేయరు వాళ్లు తమ machinery కూడ ఇస్తామని చెప్పుతున్నారు. వారి సహాయం తీసుకుంటే ఖర్చు తగ్గుతుంది. కనుక వారి help కూడ తీసుకొని మీ plan అంతా economic గా తీసుకురావలసిందని కోరుతూ విరమిస్తున్నాను.

Sri M. V. Subba Reddi:—ఉపాధ్యక్షా! అసెంబ్లీ సమావేశం దాదాపు 5 మాసాల పైబడి వాయిదావేస్తే ఏవో చాలా మహత్తరమైన విషయాలను ప్రభుత్వం ఆలోచిస్తున్నదేమో ప్రజలయొక్క ఆర్థిక ప్రతిపత్తిని పెంపొందింపచేసి వాళ్లకు ఉన్నటువంటి సమస్యలను పరిష్కారం చేసేటటువంటి విధానాన్ని సూచించేటటువంటి అంశాలతో కూడుకున్నటువంటి ఉద్దేశ్యం ఏమైనా గవర్నర్ గారి ఎడ్రస్‌లో ప్రతిపాదింపబడినవేమోనని ఆశించాం. అయితే ఎడ్రస్‌లో, ఒక encyclopedia మాదిరిగా నక్షత్రమండలం క్రింద ఉన్నటువంటి అంశాలనన్నిటినీ పేర్కొంటూ ప్రభుత్వం యొక్క నివేదికను మనముందర ప్రవేశపెట్టడం ఇప్పుడు జరిగింది. కాని అసలు ప్రజల సమస్యల పరిష్కారంకోసం ఏమాత్రమూ సూచనలు ఇందులో లేకపోవడం చాలా శోచనీయమైనటువంటి విషయం. ఇంత జరిగిన తరువాతకూడా ఈప్రభుత్వం యింకా భూసంస్కరణలను గురించి ఒక్కొక్క కుటుంబానికి ఉండవలసినటువంటి భూమి ప్రమాణాన్ని గురించి ఇంకా అనేక సంస్కరణలను సూచించడంకోసం ఒక కమిటీని ఏర్పాటు చేసింది. అందుకోసం అంతటితో సంతృప్తి చెందమని చెప్పున్నారు. స్వరాజ్యంవచ్చి 6, 7 సంవత్సరములు అయినది. కేంద్ర ప్రభుత్వం J. C. Kumarappa గారి కమిటీని వేసింది. ఆయన చాలా విప్లవాత్మకమైన సూచనలను చేశాడు కాని ఏ రాష్ట్రంలోనూ వాటిని అమలువరచడం లేదు. ఈ నాడు రాష్ట్ర ప్రభుత్వం కమిటీలనుచేసి వారి నివేదికలతో తృప్తిపడుతూండమని చెప్పున్నారు. కాంగ్రెస్ స్వాతంత్ర్యంకోసం పోట్లాడే దినాల్లో సూచించినటువంటి ఆ సంస్కరణలతో మేము సంతృప్తి చెందుతాము. పోతే యివైనా ఇప్పుడైనా ప్రవేశపెట్టడానికి కాంగ్రెస్ సిద్ధపడితే భూస్వామ్య సంస్కరణలో మార్పులు తీసుకురావడంకోసం వాటిని ఈవిధంగానైనా ప్రవేశపెట్టడానికి సిద్ధపడితే అందుకు మా ప్రజాసోషలిష్టు పార్టీ

సర్వసంసిద్ధంగా ఉన్నది. ఈనాములు రద్దుచేస్తున్నామని ఇంకా అనేక మైనటువంటి సంస్కరణలను సూచిస్తూ ఎప్పటికప్పుడు వాటిని వాయిదా వేసింది. ప్రత్యక్షమైనటువంటి ప్రకటనలు, ప్రమాణాలు అంతాచేస్తూ అన్నింటిని దిక్కరించి, చివరకు ఒక కమిటీని ఏర్పాటు చేస్తున్నాము. దాని యొక్క నివేదికకోసం ఎదురుచూడమని చెప్తున్నారు. ఇలాంటి కమిటీలను నియమించడం, ఆ కమిటీలు నివేదికలను అందచేయడం, మమ్మల్ని చదవ మనడం మరల వాటిని ఎసెంబ్లీలో ప్రవేశపెట్టడం ఇంతవరకు జరిగింది. అసలు అవి ఎసెంబ్లీలో చర్చకు పెట్టడం కాలయాపనకాదుకదా అసలు చర్చల్లో అవినెగ్గితే వాటిని అమలుపరచకుండా ఒహారంగంగా, చాలా అక్రమంగా ఈ ప్రజాస్వామిక యుగంలో Parliamentary విధానాలను అతిక్రమిస్తూ వాటన్నింటిని త్రోసిపారేయడం చూస్తున్నాము. దానికో సమే ప్రభుత్వం ఈనాడు అవిశ్వాస తీర్మానం ప్రత్యేకించి ప్రవేశపెట్టడం జరుగుతోంది. ఇప్పుడు వీరు కనుక భూసంస్కరణలను సూచించే రిపోర్టును ఈ ప్రభుత్వం ఈ ఎసెంబ్లీ ముందుకు తీసుకురాబోయేటటువంటిది, ఒకవేళ తీసుకురావడం జరిగితే తప్పకుండా నెగ్గుతుంది కానీ అవి ఆచరణలోకిరావు. అలాగ కనుక వారు ఏదైనా భూసంస్కరణలనుగాని, బంజరుల పంపకం విషయమైగాని ఏదైనా బిల్లు శాసన సభముందు ప్రవేశపెట్టినట్లయితే అది అమలులోనికి వచ్చేటట్లుచూచి ప్రజలయొక్క పరిస్థితిని బాగుచేయాలనేటటువంటిదానికి ప్రతిపక్షం, మా ప్రజాసోషలిష్టు పార్టీ ఎపుడూ సర్వసంసిద్ధంగానే ఉన్నది. కాని అవిధంగా శాసనసభలో నెగ్గినవి అమలులోనికి రావటమంటూ జరగదు. ఈ విధంగా మనం ఈనాడు ఆచరణలో అనుభవిస్తున్నాము. అలాంటపుడు ఈ శాసనసభలో నెగ్గిననూ ప్రయోజనం లేదుగదా అని మనవిచేస్తున్నాను. తరువాత బ్రహ్మాండమైనటువంటి ఈనాముల రద్దు చట్టాన్ని ఎసెంబ్లీ సమావేశంలో ప్రవేశపెట్టుతామని వాళ్లేరు session లో ఒక ప్రకటన చేశారు. 1948వ సంవత్సరం ఆఖ్రాతంలో, మద్రాసు రాష్ట్రంలో కళా వెంకట్రావుగారు Revenue Minister గా ఉన్నప్పుడు అయన భూసంస్కరణలను, ఈనాం రద్దు చట్టాన్ని ఆరుమాసాలులోపుగా ప్రవేశపెడుతున్నామని చెప్పి వాగ్దానం చేశారు. కాని ఈ 6 సంవత్సరములలోపల అటువంటి సక్రమమైన చట్టాన్ని ప్రవేశపెట్టనేలేదు. ఈ విధంగా వాగ్దానాలుచెయ్యడం జరుగుతూవచ్చింది. తరువాత కరివెనలో ఖర్యాగ్రహం తీసుకువచ్చిన తరువాత సంజీవరెడ్డిగారు వారు చెప్పేదానికి

ప్రజాపోషలిష్టులు కోరేదానికి ఏమీ భేదంలేదంటున్నారు వారు మేము చెప్పినటువంటి సూచనలను రాబోయేటటువంటి శాసనసభా సమావేశంలో అతిత్వరలో ప్రవేశపెట్టే ఈనాం చట్టంలో పొందుపరుస్తాము అని Select Committee లో ఈ ఈనాం రద్దు సమస్యను బాగుగా పరిశీలించి ఒక చట్టాన్ని రూపొందించుకోవచ్చు అనిచెప్పి వాగ్దానం చేశారు. అసలు ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీవారు కోరేదానికి P. S. P. వారు కోరేటటువంటి దానికి భూమికి ఆకాశానికి ఉన్నంత వ్యత్యాసంఉంది. మాకు ఏమీ అభిప్రాయభేధం లేదని సంజీవరెడ్డిగారు అంటున్నారు. అసలు ఈ ఈనాములు రద్దు చేయాలని ప్రభుత్వానికి యిష్టంలేదు. ఈ ఈనాందారు మంత్రి వర్గంలో అధికారంలో ఉండి ఆ అధికారాలను ఉపయోగిస్తూ ఈ ఈనాములను రద్దుకాకుండా స్వయంగామూచి వారి వారియొక్క స్వప్రయోజనములకోసం ఉపయోగించుకుంటున్నారు. రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఈ ఈనాముల విషయంలో ఒక తీర్మానాన్ని ఈనాముల రద్దు విషయమై చేసింది. తరువాత ప్రభుత్వాన్ని నిర్వహించే అధిష్టానవర్గం, శాసనసభా పక్షాల్లోకల్లా మెజారిటీ పక్షమైన కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ ఆ తీర్మానాన్ని అంగీకరించింది. ఆ తీర్మానాన్ని ఈ మంత్రివర్గంలో ఉన్నటువంటి ముగ్గురు మంత్రుల సమక్షంలో, అందులో మన రెవెన్యూ మంత్రిగారైన కోటిరెడ్డిగారుకూడా ఉన్నారు. అయినాకాని ఆ తీర్మానమును ఈ రోజుకు కూడా అమలుజరుపలేదు. ఈ ఈనాముల రద్దు చట్టాన్ని, రాష్ట్ర కాంగ్రెస్ సంఘం అంగీకరించినా అమలుజరుపలేదంటే ఇది ఎంతటి ఘోరమైన కృత్యమో ఆలోచించాలి. ప్రభుత్వంనుండికానీ లేదా, ఒక మంత్రినుండి గాని ప్రకటన లేనిదే సత్యాగ్రహాన్ని విరమించామని మమ్మల్ని విమర్శించారు. నేను చెప్పాను ఉద్దేశ్యపూర్వకంగానే చేశాం. ఎందుకంటే మంత్రి కేవలం ఒకవ్యక్తిమాత్రమే. మంత్రి ప్రకటనా ప్రధానంకాదు, మంత్రివర్గ ప్రకటనా ప్రధానంకాదు. అసలు ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తున్న కాంగ్రెస్ సంస్థకు సంబంధించిన ప్రతినిధి మంత్రివర్గంలో ఉండి ఆపార్టీ pass చేసిన తీర్మానాన్ని అమలుజరుపలేకపోతే ఆమంత్రిపై క్రమశిక్షణ చర్య తీసుకొని అతడు ఆస్థానంలో ఒక్క నిమిషంకూడా ఉండడానికి అవకాశం లేదు అని అతనిని గద్దెనుంచి దిగమని కాంగ్రెస్ కమిటీ బైటికి పిలుస్తుందో లేదో చూద్దామని మేము సత్యాగ్రహాన్ని నిలిపివేయడం జరిగింది. తరువాత ఎసెంబ్లీలో పాస్ అయిన తీర్మానాన్ని అమలుజరుపకపోవడంలో

కాంగ్రెస్ పార్టీ ఈవేళ ప్రజాస్వామిక Parliamentary విధానానికే విరుద్ధంగా ప్రవర్తిస్తోంది. కాంగ్రెస్ పార్టీ ఇపుడొక దివాలాకోరు పార్టీగా తయారైంది. Assembly లో pass అయిన ఒక తీర్మానమును మా పార్టీ యొక్క సిద్ధాంతాలకే విరుద్ధమైనాకాని దానిని ఖచ్చితంగా తలవొగ్గి అమలుపర్చాలి అని చెప్తున్నాను కాని ఇపుడు మన Revenue మంత్రి గారు దానిని అమలుపర్చడానికి సిద్ధంగా ఉన్నారా అనే అనుమానం వస్తోంది. అయితే ఇపుడు ఈనాముల రద్దుకు సంబంధించిన విషయం గవర్నరు ప్రసంగంలో రాలేదుకాబట్టి ఈనాముల రద్దుకు సంబంధించిన సవరణలు గవర్నర్‌గారి ప్రసంగంతో ఆమోదింపబడితే అది అవిశ్వాస తీర్మానంగా పాటించబడుతుందా అని మొన్న party leaders meeting లో ఆర్థికశాఖా మంత్రిగారిని అడిగితే ఆయన దానిని పాటించడానికి వీలు లేదని నిర్మొహమాటంగా ఎలాంటి జంకూ గొంకూ లేకుండా చెప్పారు.

The Hon. Sri T. Viswanatham:—వారు సరిగా చెప్పలేదని చెప్పి నేను contradict చేయవలసి ఉంటుంది. ఇటువంటిది ఎక్కడో private గా Speaker గారి chamber లో అయినటువంటి conversation ను ఇక్కడికి తీసుకురావద్దని, తీసుకురావడం మంచిదికాదని మనవి చేసుకుంటున్నాను.

Sri M. V. Subba Reddi:—ఆయన నేను చెప్పినది సరిగ్గా లేదంటున్నారు. అయన అలా చెప్పినపుడు అక్కడ ప్రత్యక్షంగా Leader of the Opposition ఉన్నారు. వారుకూడా హర్షిస్తున్నారు. అదే దానికి నిదర్శనము.

The Hon. Sri T. Viswanatham:— నేను జవాబు చెప్పదలచుకోలేదు. జవాబు చెప్పవలసివస్తే చాలా అవుతుంది. మాట్లాడినదానిని అర్థంచేసుకోవాలి.

Sri M. V. Subba Reddi:—మీరు మాట్లాడిన మాటలు మీకే కాని ఇతరులకు అర్థంకానటువంటి అసహాయస్థితిలో మీరు ప్రవర్తిస్తున్నారని చెప్పడానికి విచారిస్తున్నాను.

1st November 1954]

Sri T. Nagi Reddi —వారు contradict చేయదలుచుకో లేదంటున్నారు కాబట్టి దాదాపు సగం నిజమే అని అంగీకరించారనుకుంటాను.

Sri M. V. Subba Reddi:— అసలు ఈ ఈనాం రద్దుకు ప్రత్యేకంగా ఈ మంత్రివర్గంలో రెవెన్యూ మంత్రిత్వం నిర్వహిస్తున్న కోటిరెడ్డి గారు సిద్ధంగా లేరు. ఆనాడు మనం బ్రిటిష్ సామ్రాజ్యంలో స్వాతంత్ర్యం కోసం పోరాడేటప్పుడు బ్రిటీష్ ప్రధానమంత్రి చర్చిల్ "I am not presiding over this British Empire for the liquidation of that Empire" అని అన్నాడు. ఈ బ్రిటీష్ సామ్రాజ్యానికి ప్రధానమంత్రిత్వాన్ని వహిస్తున్నది ఈ సామ్రాజ్యాన్ని అంతరింపచేయడానికి కాదు, దీనిని రద్దుచేయడానికి కాదు అని అన్నాడు. అప్పుడు మనం బ్రిటీష్ సామ్రాజ్య తత్వాన్ని నిరశించాము. అలాగే మన రెవెన్యూ మంత్రిగారైన కోటిరెడ్డిగారుకూడా నేను ఇనాందారునైయుండియూ ఈ ఈనాములను రద్దుచేయడానికి రెవిన్యూ మంత్రిత్వం వహించటంలేదని అంటున్నారు. అపుడు గాంధీగారు బ్రిటీష్ సామ్రాజ్యవాద తత్వాన్ని నిరశించారు. గాంధీగారు బ్రిటీష్ జాతిమీద నాకు ద్వేషంలేదుగాని, వారి సామ్రాజ్యవాద తత్వం అంటే ద్వేషం నాకుంది. మనకు స్వరాజ్యంవచ్చిన తరువాత అధికారాన్ని చేబట్టినటువంటి ప్రభుత్వం సరిగ్గా బ్రిటీష్ వారియొక్క విధానాన్నే అనుసరించడం చాలా విచారకరమైన విషయం. బ్రిటీష్ ప్రభుత్వం యొక్క ధనిక తత్వాన్ని సహింపలేక అసమానత్వాన్ని దేశంలో రూపుమాపి ఆర్థిక ప్రతిపత్తి పెంపొందింపచేసి దేశంలో అందరికీ తిండి గుడ్డ దొరికేవరకు ఈపోరాటం ఆగదనిచెప్పే ఈ సందర్భంలో గాంధీ గారి వారసులమని చెప్పుకొంటూ ప్రజాస్వామికము గురించి గంభీరంగా ఉపన్యాసములు చెప్పేవారు ఎసెంబ్లీలో పాస్ అయిన తీర్మానం అది పార్టీ విధానానికి విరుద్ధమైనాసరే, దానికి తలవొగ్గి అయినాసరే అది గట్టిగా అమలుజరగాలి, జరిగితీరాలి. అదే ప్రజాస్వామికమని అర్థంచేసుకోలేని అజ్ఞానావస్థలో, సంకుచితమైన ధోరణిలో యీ ప్రభుత్వం వ్యవహరిస్తున్నదంటే అది చాలా శోచనీయమైన విషయం.

ఈ ఈనాం రైతుల విషయంలో 1947వ సంవత్సరపు రెంట్ రిడక్షన్ చట్టాన్ని అమలు జరిపితే ఎన్నో లక్షోపలక్షల ధనం ప్రభుత్వానికి వస్తుంది. లోటుబడ్జటు పూర్తిచేయడంకోసం ఈ sales tax అభివృద్ధిచేసి,

సామాన్యమైనటువంటి కొనుగోలు వస్తువులపై, పేదప్రజలపై నిత్య జీవితానికి అవసరమైన వస్తువులపై ఏమాత్రము పెంచకూడదని దాన్ని మినహాయించే దృష్టితో ప్రభుత్వం ఉండాలనే నిబంధనలు ఖచ్చితంగా ఉన్నప్పటికి, ఇంకా sales tax మరి రూపాయికి నాలుగు దమ్మిడీలు పెంచడం కోసం ఈ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. ఈ ఈనాంలను రద్దుచేసి 1947వ సంవత్సరపు శిస్తు తగ్గింపు చట్టాన్ని అమలుచేస్తే ఎన్నో లక్షల రూపాయలు ప్రభుత్వానికి అదనంగా ఆదాయం వస్తుంది. అవిచేయక ఏవేవో కొంకతిరుగుడు మార్గం చెబ్తున్నారు. పోతే పదిరూపాయలు లోపుశిస్తు అంతా మాఫి చేస్తాం అనిచెప్పి ఈ విశ్వాసరాహిత్య తీర్మానంనుంచి బైటపడటానికి ఒక పెద్ద స్టంట్ వేశారు ఆంధ్రకేసరి శ్రీ ప్రకాశం పంతులు గారు. ఆ పదిరూపాయల శిస్తు తగ్గించాం అనేది సరాకారు జిల్లాల్లో ఒక్కదానికికూడా ఉపయోగపడదు. ఏమంటే ఒక ఎకరం ఉంటేకూడా 14 లేక 16 రూపాయిలు నీటితీరువ సెస్సు అంతాకూడా కలిసి ఉంటుంది. బహుశా కావచ్చు. రాయలసీమలో కొంతమందికి ఇక్కడ రెండు ఎకరాలు ఉన్నవాళ్లకు మేలుజరిగితే జరగవచ్చు. అయితే ఇది దురదృష్టవంతమైన విధానం అని నేను చెపుతున్నాను. ఎందుకంటె దరిద్రదశలో ఉన్నటువంటి వాళ్లకు బిచ్చగానికి ఎప్పుడు బిచ్చంవేస్తే అప్పటికి సంతోషపడి ధనవంతునియొక్క ధాతృత్వానికి సంతృప్తిపడి ఎప్పుడూ తాను బిచ్చమెత్తుకుంటూ ఏవిధంగా బానిసై పోయి ఉంటాడో అలాగే ఈ అసంఖ్యాకులయిన పేదప్రజలను ఏదో మభ్యపెట్టి తన ధనిక తనాన్ని పోషించుకోడానికి ఆవిధంగా ప్రజలను మభ్యపెట్టడానికి ఉపయోగపడుతుందేకాని, దానివల్ల ఏమీ ప్రయోజనంలేదని చెపుతున్నాను ఇకపోతే అనేకమైన విషయాలు ఈ బిల్లులో ఉన్నాయి. అసలు ఉన్నటువంటి వ్యవస్థను మార్పుచెయడంకోసం సూచించిన విధానాలేమీ లేవు. తరువాత ఈ బంజర్లు భూముల పంపకం విషయంలో పెద్ద పెద్ద ధనవంతులు అందరు వాళ్లు వాళ్లు పరిసరాల్లో ఉన్న భూములన్నీ ఆక్రమించుకొని, అక్కడ బంజరు భూము లనేటటువంటివి అసలు నిజంగా సాగుకు లాయకీ అయిన దానిలో ఆహార పదార్థాలు పండించడానికి, ఉత్పత్తి చేయకలిగిన బంజరు భూములు లేవు అనే చెప్పవచ్చు. ప్రతి ప్రభుత్వోద్యోగికూడ 12 లక్షలు ఎకరాల బంజరు భూములు ఉన్నాయి అంటే మీరు చాలా సంతోషిస్తున్నారు. ఏవుళ్లో ఎంతఉంది ? ఎక్కడ ఉంది ? సాగుకు లాయకీ అయి

నవి అని అడుగుతున్నారు. ఫలానా వోట్లు ఉన్నవంటే అని ఎంతమాత్రం నిరుపయోగం అయిందేకాని, ఉపయోగకరమైంది ఏమైనాఉంటే అది ధన వంతుల ఆక్రమణక్రింద ఉంది. దాన్ని re-survey చేయించి re-settlement చేయించితే ఇంతకంటె ఎక్కువభూమి దొరుకుతుంది అది నిజంగా సాగుకు లాయి అయిన భూమి. అది సాధించేవరకు బంజరు భూములను గురించి ఏదో మీరు సాధించాం అంటే ప్రయోజనంలేదని చెపుతున్నారు. అది వాస్తవంకూడా.

ఇకపోతే అడవిప్రాంతాలలో ఉన్నటువంటి ఎందుకుపనికిరాని కొండ లను గుట్టలనుకూడా రిజర్వుచేసి, ప్రభుత్వం వాటిని reserve areas క్రింద చేసి అక్కడ అడవి areas లో ఉన్న ప్రజలను నానా భీభత్సం చేస్తు న్నారు. వాటిని గురించి బనగానపల్లె సంస్థానంలోను నందికోట్కూరు తాలూకా బేతంచెర్ల తాలూకాలోను ఇంకా అనేక వోట్ల, నేను మొన్న కృష్ణాజిల్లాలోకూడా పర్యటనచేసినప్పుడు కొంతభూమి అక్కడ నాకు చూపిం చారు. అది రిజర్వుభూమికి రానిప్రాంతం. అలాంటివి ఈ reserve areas నుంచి మినహాయించి ఆభూములను పంపిణీచేయడానికి ప్రభుత్వ దృష్టిలో ఉందని మన అటవికశాఖ మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారు అనేకసార్లు ప్రక టించారు. ఇప్పుడైనా అలాంటివి వెంటనే, సవ్యంగా పంచిపెట్టడం మంచి దని సూచిస్తూ ఈ విషయం ఇందులో చేర్చనందుకు నా విచారాన్ని తెలియజేస్తున్నాను.

Sri M. Kune Rao :—అధ్యక్షా! మొత్తంగా గవర్నరుగారి ప్రసం గంలో ఈ రోజున పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో నాటు పొగాకు పండించే రైతాంగం గురించి కాని ఏ ఒక్కమాట లేకపోవడం చాల బాధగా విచారకరంగా ఉంది.

అయిదు మాసాల తరువాత అయినా ఈ శాసనసభా సమా వేశం ఈ రోజున ఏర్పరచారంటే, మొత్తంగా ప్రభుత్వ దృష్టికి, ఈనాడు లక్షలాది ఎకరాలలో కోట్లాది రూపాయల విలువగల పంటను పండించి ఆ పండిన పొగాకు అంతా విడుదలకాక, మొత్తంగానే పుట్టి 5 వందల రూపాయల విలువగల పొగాకు, రెండు వందలనుంచి 5 వందల వరకు విలువగల పొగాకు ఉంటే ఎకరానికి 15 వందల విలువగల పొగాకు ఈనాడు కొనేవాడు లేక, పుట్టికి 190 రూపాయలు పన్ను కట్టుకో

లేక దాన్ని ఏమిచేయాలో అతీగతిలేక ఆఖరికి పేడసీల్లు కొట్టుకోవలసి వస్తున్నది. ఈవేళ ఈ ప్రభుత్వ హయాంలో, దీన్ని అనేకసార్లు లోగడ కర్నూలులో కాని తరువాత వాల్తేరులో కాని మంత్రివర్గ దృష్టికి తీసుకువచ్చాం. ముఖ్యంగా తిమ్మారెడ్డిగారి దృష్టికి తీసుకువచ్చాం. అయితే ఈ విషయం కేంద్ర ప్రభుత్వ వ్యవహారం దీన్ని మొత్తంగా ఆలోచిస్తాం, చర్చిస్తాం అని చెప్పారు. ఈవేళ దాదాపు మొదటి పంట అయి రెండవ పంటకు నాట్లు సీజన్. ఈవేళ ఏరైతుకు ఈ 3 జిల్లాల్లో, ఏమి చేయాలనేది చాలా ఘోరంగా కన్పిస్తున్నది. మొత్తం ఆ పొగాకు ఎకరానికి వెయ్యి రూపాయలు పెట్టుబడిపెట్టాలి. ఆ పెట్టిన పెట్టుబడికి ఈ ప్రభుత్వం ఏమైనా పెట్టుబడి సౌకర్యము కలిగించిందా అంటే ఒక్క కాసీకూడా లేదు. కాని పొగాకు కొని వ్యాపారంచేసే వ్యాపారస్తులకు మటుకు Bank పెట్టుబడి సౌకర్యం కలుగచేస్తుంది. నిజంగా రైతులకు పెట్టుబడి సౌకర్యాలు కలిగించాలని మేము పదే పదే ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరిగింది. అదేమీ లేదు సరికదా, ఈ వ్యాపారస్థులు మొత్తంగా రైతాంగం ఒగ్గర పుట్టికి రు 2½/- లు కమీషన్ నూటికి మూడు రూపాయల దగ్గరనుంచి12 రూపాయలవరకు వడ్డీ. పెట్టుబడి పెట్టి మొత్తం పండించే పంట ఈవేళ వెయ్యి రూపాయలు ఖరీదుచేసే జత ఎద్దులు పెడితే గాని దాదాపు వంద అడుగుల లోతునుంచి నీరురాదు. అనేక శ్రమలకోర్చి పండించే పంట ఒక నెల రోజులు పందిరిమీద ఎండాలి. ఈరకంగా ఈ నెల రోజుల్లో ఏ వర్షంవచ్చినా కూడా ఈ లక్షలాది విలువగల పొగాకు అంతా నాశనం కావలసిందే. ఇన్ని గండాలు దాటిన తరువాత అపంట చేతికివస్తే ఈవేళ ఈ అప్పులు తీర్చే దానికి తహతులేదు. అమ్ముడుపోక మొత్తంగా ఈ పరిస్థితులను ఈ అవకాశాన్ని తీసికొని వ్యాపారస్థులు అంతా కూడా డబ్బు ఇస్తావా? చస్తావా అని అడుగుతున్నారు. రెండవ పంటకు మళ్ళా season వచ్చింది. ఈ భూములలో ఏపంట వేయాలని రైతులు చాలా బాధపడున్నారు. మన వరదాచారిగారు మాట్లాడుతూ వ్యంగ్యంగానో లేక తెలియకనో సత్యాగ్రహాలు list చదువుతూ రేపు పొగాకు సత్యాగ్రహం కూడా ఉంటుందన్నారు. కాని ఒక్క విషయం పెద్దలను గుర్తించమని కోరుతున్నాను. అనేక విధాలుగా వాళ్లు జీవితాలు ఆ భూమిమీద, ఆధారపడి వున్నవి. ఆ భూమిమీద వచ్చే పంటమీద, ఆ పంట ఫలించిన తరువాత

అది విడుదలకాక, కొనేవారు కూడ లేక, బాధపడుతుంటే పెట్టుబడి పెట్టిన డబ్బు ఇస్తావా, చస్తావా అని బజారులో పెట్టినప్పుడు మరి ఆ రైతు ఏమి కావాలో వరదాచారిగారు గాని, కనీసం ప్రభుత్వం గాని ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ఆలోచించకపోవడం మా దురదృష్టం. మొత్తం ఆంధ్ర రైతాంగంయొక్క దృష్ట్యా అయినా వరదాచారిగారు కూడా గుర్తించాలని కోరుతున్నాను. అయితే ఇది Central Government దృష్టికి ఎందుకని పోలేదంటే ఇతర దేశాలలో ఈ నాడు పొగాకు వ్యాపారం నిలిచిపోయినట్లు ఈ వేళ రిపోర్టులు వస్తున్నాయి. ఈజిప్టుదేశానికి, జపాన్ దేశానికి, ఇరాన్ ఇరాక్ దేశాలకు కూడా వ్యాపారం జరుగుతుండేది. ఈ వర్జినియా పొగాకుతో బాటు నాటు పుగాకు కూడా ఈనాడు మొత్తంగా నూటికి అయిదుపాళ్ళు ఎగుమతి అయినా పూర్తిగా నిలిచిపోడం జరిగింది. కేంద్ర ప్రభుత్వానికి ఈ పొగాకుమీద వచ్చే పన్ను 37 కోట్లలో సుమారు 17 కోట్ల రూపాయలు ఈ ఆంధ్ర దేశంనుంచే వెడుతోంది. అటువంటప్పుడు మన ఆంధ్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని ఎందుకు అడగటం లేదు, ఎందుకు నిగ్గతీయడంలేదని నేను అడుగుతున్నాను. కోటానకోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టి పండించిన లక్షలాది రైతాంగం బైటపడే మార్గం ఏమిటని కూడా చెప్పకపోవడం చాలా దురదృష్ట కరమైన విషయం. అయితే తిమ్మారెడ్డిగారు నేనూ రైతునే, నాకూ అనుభవం ఉంది అన్ని పరిస్థితులు చూస్తున్నాను. ఈనాడు పొగాకు పరిస్థితి ఎలా గుందో చెఱకు పరిస్థితి అలాగే ఉంది. వేరుశెనగ పరిస్థి అలాగే ఉంది. జనుము పరిస్థితి అలాగే ఉంది. ఈ అన్నిటినీ గురించి మేము మొత్తంగా పిటీషను తీసుకొని వీలైన సానుభూతిని తెలుపుతాము అని చెప్పి వీళ్లకు ఏమీ సహాయం జరుగకుండా అధ్వాన్నంగా ఉండడం చూస్తే ఇప్పటికి కూడా ఈ ప్రభుత్వం కదలకుండా అధికారంలో కూర్చోడంచూస్తే ఇది ఏమి ప్రజాస్వామికమో అని చెప్పి ప్రజానీకం అని అంటూ, పండించిన పుగాకు లక్షలాది, కోట్లాది ఖరీదుచేసినాకూడా దానిమీద, పంట మీద పడనీళ్ళు కొట్టుకొనడానికి అవకాశం యిచ్చిన పరిపాలన, యెటువంటి పరిపాలన అనేది ముఖ్యంగా అందరూ కూడ గుర్తించారని అనుకొంటున్నాను.

తరువాత, యివ్వాళ దీనిని కైతాంగం మొత్తం అంతా కూడా జిల్లాలలో యిగి ఒక పెద్ద చావు బ్రతుకు సమస్యగా తీసుకొని, యేమి చేయాలి, రాష్ట్రం మొత్తంగా రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి గాని, కేంద్ర ప్రభుత్వ దృష్టికి గాని, దీనిని యేరకంగా తీసుకురావాలి? ఒక ప్రక్క వర్జీనియా పుగాకు గురించి యెంత మొత్తంగానో యేమో, అక్కడ గుంటూరు జిల్లాలో కైతాంగం వాళ్ళ ఒత్తిడిద్వారా ఒక మార్గం చూచుకొంటున్నారు. మనం కూడా ఒక మార్గం చూచుకోవాలి అని దానికి నిర్ణయాలు తీసుకోకుండా వుంటే మా జిల్లాలో వుండే కాంగ్రెసు నాయకత్వం వహించిన శ్రీ అల్లూరి బాపిసీడుగారు, శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజుగారు, ఇది ఒక stunt, ప్రతిపక్షులకు యిది ఒక అవకాశం, కాబట్టి కైతాంగం యెవరూ మోసపోవద్దు అని చెప్పారు. నేను ఒక్కటే అడుగుతున్నాను. వీరిలో ఒక ఆయన యివ్వాళ జిల్లా కాంగ్రెసు నాయకులు, ఒక ఆయన రాష్ట్ర కాంగ్రెసు నాయకులు, వీరు యిద్దరూ యీరోజున చెప్పేది ఎట్లా వుండంటే, యీ వ్యవహారం లెంపకాయ కొట్టేవాళ్ళు వాళే తిరిగి దానికి మందు వేస్తామని చేప్పేవాళ్ళు వాళే, అలాగున వుంటుంది యీ పరిపాలన. ఎందుకంటె ఈనాడు యిట్టి దుర్గతి పట్టింది, యీ కాంగ్రెసు ప్రభుత్వముయొక్క హయాములోనే. మొత్తంగా వాళ్ళ చేతనైతే వాళ్ళకు యేమైనా దమ్ములు వుంటే, యీ ప్రభుత్వము లొంగదీసుకొని, యీ కైతాంగాన్ని యీ పరిస్థితినుంచి బయట పడే దానికి మార్గం చూడాలి. అదీ కాకుండా మొత్తంగా యీ కైతాంగం యొక్క దుస్థితికి, కైతాంగం యొక్క అధోగతిపాలుకి, మొత్తంగా కాంగ్రెసు ప్రభుత్వము అనేది కూడా వాళ్లను చూడకుండా, పేపరు ప్రకటనలలో మాత్రము "యిది అంతా మేము చూచుకుంటాము, చేస్తాము మీరెవ్వరు ప్రతిపక్షుల మాట వినవద్దు" అని ప్రకటనలు చేస్తున్నారు. ఈమధ్య, శ్రీ సంజీవయ్యగారు రనుకుంటాను, మా జిల్లాకు వచ్చినప్పుడు, యీ పుగాకు కైతులంతా పేలాదిమంది మొత్తంగా యెవరైతే నేమి అని, ప్రభుత్వ దృష్టికి తీసుకువెడితే మంచిదని కొవ్వూరు తాలూకాకువచ్చి ఆపెద్దలే, ఆకైతులే వచ్చారట. "జడారకులు నాయుడుగారు వున్నారట, మిమ్మల్ని యెదో మాట మాట్లాడ మంటున్నారంటే, ఒక మాట చెబుతున్నారట. కాబట్టి నేను ఒక మాట మాట్లాడుతాను" అన్నట్లుగా "ఏదో మొత్తంగా చూస్తున్నాంలే, అది అంతా తిమ్మారెడ్డిగారి

వ్యవహారం " (తరువాత తిమ్మారెడ్డిగారు వెళ్ళారనుకుంటాను) "అన్నీ మేము చూస్తున్నాం " అని చెప్పటం జరిగింది. ప్రతిపక్షం యేదో ప్రచారం చేస్తున్నదని, ప్రతిపక్షం సత్యాగ్రహాలు సాగిస్తున్నదని, ప్రతిపక్షం ప్రభుత్వమును నెట్ట జూస్తున్నదని, యెన్నో రకాలుగా ప్రచారం చేసినా, యీ రోజున ఆంధ్ర ప్రజానీకం సమ్మె పరిస్థితులలో లేరు. ఎందుకంటే, యివ్వాళ బంజర్ల పంపకంలో కానీ యండి, రైతాంగం యొక్క పరిస్థితిలో కానీయండి, కూలీల పరిస్థితిలో కానీయండి మొత్తం అన్ని తరగతుల ప్రజానీకానికి నేటివరకు యీ మూడు సంవత్సరాల పరిపాలనలో యేవిషయంలోనూ కూడా యీ ప్రభుత్వం solve చేయలేక పోయింది. ఉదాహరణకు, బంజరు భూములు యిస్తామని చెప్పారు, మొత్తంగా అందరూ సంతోషించ తగ్గ విషయమే. ఉదాహరణకు మా కొల్లేరు విషయమే. ఇవ్వాళ మొత్తంగా మా జిల్లాలో యిచ్చే బంజర్ల మాట యేమిటయ్యా అంటే అవి un-surveyed భూములు కాబట్టి మేము un-surveyed భూములు యివ్వము అని అన్నారు. Reserved forests కాబట్టి, అడవిభూములు గనుక యివ్వము. చెరువు గర్భాలు కాబట్టి చెరువు భూములు యివ్వము అని అన్నారు. మరి యెక్కడైనా వున్నవా అంటే, మా జిల్లాలో కొన్నివందల యెకరాల పోరంబోకులు వున్నాి, ఆ భూములుగూడా యివ్వమన్నారు. అవైనా వరద వస్తే మునిగిపోతాయి, నీళ్లు లేకపోతే యెండిపోతాయి. అయితే ఆ కొల్లేరు సరిహద్దులలో వున్న కొన్ని వందల యెకరాలు యిస్తామనడం అయినది. అదేరకంగా ఒక మిత్రుడు చెబుతున్నాడు. విశాఖపట్నం జిల్లా మొత్తంగా బంజర్లు పంపకం జరుగుతుందని చెప్పి తరువాత యిది Estates Abolition Act వచ్చిన తరువాత, మిగిలిన బంజర్లు యివి మొత్తంగా తగాదాలలో వుంటాయి, తగాదాలు చెలరేగబోతాయి, కాబట్టి ఎనిమిది తాలూకాలలో అదివరకు వచ్చేటట్లైతే Abolition Act క్రిందకు వస్తే, యీ యెనిమిది తాలూకాలలోని భూములు యివ్వమన్నారు. మిగతా పది తాలూకాలలో కూడా, అక్కడ భూములు యివ్వము, ఇది రామపాదసాగర్ ప్రాజెక్టు క్రిందికి వస్తే, దానికి యిబ్బంది కనుక యిది యివ్వమన్నారు. ఇక పోతే రైతువారీ తాలూకాలలో అయినా యిస్తారేమో అనుకుంటే ఒక్కటీ కూడా యివ్వము అని అన్నారు. కనుక మా తాలూకాలో యిబ్బందులు ఒకటే అనుకుంటే, యిక్కడ వున్న యిబ్బందులు

ఏమి వున్నాయో అనుకుంటే, యిది అగ్ర పంచాయితీబోర్డు ప్రెసిడెంట్ల సమితిగా తయారవుతోంది.

తరువాత forests విషయం చూద్దాము. (ముఖ్యంగా శ్రీ తిమ్మా రెడ్డిగారు యిప్పుడు యిక్కడ లేరు.) పెదవేగి, మొండేరు ప్రాంతాలలో కొన్ని వందల యెకరాల forests వున్నవి. అవి Zamindari forests. యింతవరకు వాటిని reserved forests గా ప్రకటించారు. అవి సాగుకు పూర్తిగా వీలుగావుండే ఫారెస్టులు. వాని చుట్టూ దాదాపు 10, 14 గ్రామాలలో పెదలైన వ్యవసాయ కూలీలు వున్నారు. కాని ఆ పేదలకు వాటిని సాగుకు యివ్వరు. అడవులుగానే వుంచుతామన్నారు. కాని, మాగంటి బాపినీడుగారు మొండేరు ఫారెస్టు (అది రాణీగారి ఫారెస్టు) ని, బినామీ పట్టాలు సంపాదించి, రైతులు forests గా వుంచమంటే, వారు కంపలు నరకడం మొదలు పెట్టారు. ఒక ప్రక్కన కంపలు నరుకుతూ, కమ్యూనిస్టుల సత్యాగ్రహాలంటారు మాగంటి బాపినీడుగారి లాంటి ఆయన. ఆయన సామర్లకోటలో నెలకు రు 900/- లు వచ్చే పెద్ద వుద్యోగంలో వున్నారు. పెద్ద కాంగ్రెసు నాయకులు. ఆయనకు ఆ మొండేరు అడవి కావలసివచ్చింది. వారు చాలా త్యాగంచేశారు. ఆయన మొత్తంగా పోలీసులను పంపి, దగ్గరవుండి, అడవులను నరికిస్తున్నారు. ఇది యేమిటయ్యా అంటే, అది రాణీగారి దగ్గర కొన్నామన్నారు. అక్కడ రైతులు, పంచాయితీ బోర్డు వాళ్లుకూడా, నరికించవద్దని చెపుతున్నారు. వారిని కూడా రేపు కమ్యూనిస్టులని అంటారు. కరువులు వచ్చిన తరువాత దాదాపు 5, 6 రోజులు శ్రీ తిమ్మారెడ్డి గారి దగ్గరకు వచ్చి, యింకా మిగతా పరిచయం వున్న మంత్రుల దగ్గర కూడా చెప్పుకున్నారేమో. ఇప్పుడు 144 సెక్షను కేసులు తయారుగా వున్నాయి. ఇప్పటికి కూడా తేలలేదు. పెదవేగి forest ను అక్కడి రైతులు, కూలీలు అందరూ కలసి, అలాగే వుంచాలంటున్నారు. అయితే, దానిని వారు పేదలకు యివ్వమంటున్నారు. కాని చుట్టు ప్రక్కల వున్న 20 గ్రామాలలో వున్న వందలాది రైతులకు స్వంత పట్టాలు వున్నాయి. ఆ భూమిని పట్టాలుగల ఆసాములకు బినామి పట్టాల క్రింద యీ అడవిలోని 17 వందల యెకరాల భూమిని వాళ్ళు కౌలుట్టులు పెట్టాలని చూస్తుంటే, అక్కడ వాళ్ళు దానికి కంపలు వేస్తూ

వుంటే, వ్యాఢతీయటం, ఆరకంగా జరుగుతూవుంటే, యెన్నో petitions యిచ్చినా, వాటికి అధోగతి తప్ప వేరేమీలేదు. ఆ రైతులు మనకు యెందుకు వచ్చింది; అక్కడ మొండేరులో వ్యవహారం చూస్తున్నాంకదా. అని అనుకొని వూరుకొన్నారు. యీ నిరుపయోగమైన అడవు లను మాకు సాగుకు యివ్వమని అడుగుతూంటే, వారు సాగుకు యివ్వటంలేదు.

ఇక మూడవ విషయం యేమిటంటే, మన గంజి రామారావుగారు చెప్పారు, యీ యింజనుదార్లు వ్యవసాయం, యివ్వాళ యెవరయితే యింజనులు పెట్టుకుంటారో, వారికే సాగుకు యిస్తామనిరి. కాని శ్రీ కోటిరెడ్డిగారితో మొన్నను interview చేసినప్పుడు కూడా చెప్పారు. "మీరు పెద్ద పెద్ద ఖబుర్లు చెపుతారు. ఎక్కడనుంచి తీసుకువస్తారు. యిన్ని వేల రూపాయలు" అని అంటే వాళ్లు వాయిదాల ప్రకారం యెక్కడైనా అప్పు తెచ్చుకునే మార్గములేనప్పుడు, ఆ పంటలను మీరే స్వాధీనం చేసుకోవచ్చుకదా. అప్పుగూడా రాబట్టుకోవచ్చుగదా" అంటే "డబ్బు లేదు" అన్నారు. అక్కడ పెద్దరైతులు tractors ను కొనటానికి రు 25,000, రు 15,000, రు 17,000 అప్పులు పెడుతున్నారు. "రైతులు అందరికీ, కొనే శక్తిగల వాళ్ళకే కాక, అక్కడవున్న వ్యవసాయ కూలీలకుకూడా కొల్లేరులోని ఆ అప్పులు భూములకే పెట్టమన్నాము. పాకి వాళ్లకు మీరు ఎందుకు అప్పులు పెట్టకూడదని అంటే", ఏ ఒక్క విషయం గూడా అసలు వినుపించుకోకుండానే "మీరు యెప్పుడూ యిట్లాగే మాట్లాడుతారు" అని బయటకు పని వుందని వెళ్లిపోయినారు. కాని దరిమిలా మళ్లీ యేమి చెప్పారంటే, (Interruption) సరే, సంతోషము, చాలా సంతోషము వున్నమాట యిప్పుడైనా చేప్తున్నారు. ఆరకంగా, యీ పరిస్థితులలో మీరు యెందుకని దానిని అభినందిస్తున్నారో తెలియటం లేదు. కాబట్టి, యీ చర్యను నేను నిరసిస్తున్నాను.

Sri T. Lakshminarayana Reddi :—I will speak tomorrow, Sir.

Sri G. Nageswara Rao :—అధ్యక్షా! ఇప్పుడు గవర్నరుగారు, ఉపన్యాసంలో, అసలు వ్యవసాయ కూలీలయొక్క సమస్యల గురించిగాని, పేదరైతులయొక్క కష్టాలను గురించిగాని ఏమీ పేర్కొనలేదు. అసలు

